జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | బుధవారం 14 జనవరి 2026 | సంపుటి: 18 | సంచిక: 310 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

విశ్వావసు నామ సంవత్సరం , పుష్య మాసము , దక్షిణాయణము , హేమంత రుతువు , సూర్యోదయం : 06:44 AM , సూర్యాస్తమయం : 06:12 PM. దిన ఆనందాది యోగము : సౌమ్య యోగము , ఫలితము: సర్వ సౌభాగ్యం, కార్య లాభము

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL    http://www.prajajyothinews.com    Mail: prajajyothidaily@gmail.com

## పది నిముషాల ఛాలెంజ్‌కు చెక్

**గిగ్ వర్కర్లపై ఒత్తిడి తగ్గించే విధంగా కీలక నిర్ణయం**

**న్యూఢిల్లీ,జనవరి13(ప్రజాజ్యోతి):** టెన్ మినట్స్ ఛాలెంజ్‌పై కేంద్రం తీవ్రంగా స్పందించింది. దీనిని తొలగిస్తూ ఆదేశాలు జారీ చేసింది. ఇటీవల బ్లింకిట్, జెప్టో-టో ఇతర క్విక్ కామర్స్,

మిగతా12లో..

## విజయవాడ రహదారిలో కొనసాగుతున్న రద్దీ

**భారీగా వాహనాల రాకతో ట్రాఫిక్ జామ్**

హైదరాబాద్,జనవరి 13(ప్రజాజ్యోతి): సంక్రాంతి సెలవులు రావడంతో పట్నం పల్లె బాట పట్టింది. శనివారం నుంచే స్కూళ్లకు సెలవులు ప్రకటించడంతో ఆదివారం వరకు

మిగతా 2లో..

# ఇరాన్‌తో వ్యాపార దేశాలపై ట్రంప్ అక్కసు

- 25శాతం సుంకాల విధిస్తామని తాజాగా హెచ్చరిక
- ట్రంప్ బెదిరింపులకు లొంగబోమన్న ఖొమేనీ
- ఇరాన్ ఆందోళనల్లో భారీగా మరణాలు
- వేలల్లో ఉంటుందన్న వార్తలతో ఆందోళన



వాషింగ్టన్,జనవరి13(ప్రజాజ్యోతి): ఆర్థిక సంక్షోభం, అంతర్గత తిరుగుబాటు సమస్యలతో సతమతమవుతున్న ఇరాన్‌పై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరో పిడుగు వేశారు. ఇరాన్‌తో వాణిజ్యం చేసే దేశాలపై 25 శాతం సుంకాలను విధిస్తామని హెచ్చరించారు. అమెరికా జోక్యం, ట్రంప్ హెచ్చరికలపై ఇరాన్ సుప్రీం లీడర్ ఆయుతొల్లా ఖమేనీ తాజాగా స్పందించారు. ఆమెరికాకు వార్నింగ్ ఇస్తూ సోషల్ మీడియాలో ఓ పోస్ట్ చేశారు. శత్రువుల ముందు తలొగ్గేది లేదని గతంలో పలుసార్లు చాటి చెప్పాం. ఇప్పటికైనా అమెరికా మోసపూరిత చర్యలకు

మిగతా 2లో..




# కుంభమేళాకు మించి సమ్మక్క-సారలమ్మ జాతర

- రూ.250 కోట్లకుపైగా నిధులతో పనులు
- జాతరపై సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక పర్యవేక్షణ
- మేడారం జాతర ఏర్పాట్లపై మంత్రులు అడ్లూరి, సీతక్క
- సమ్మక్క జాతరకు రానున్న సీఎం రేవంత్ రెడ్డి
- మేడారం జాతర రూట్‌లో మరమ్మత్తులు

హైదరాబాద్,జనవరి 13(ప్రజాజ్యోతి): ఈనెల 28వ తేదీ నుండి 31 వ తేదీ వరకు జరిగే మేడారం సమ్మక్క, సారలమ్మ జాతరకు ఈసారి గతంకన్నా రెట్టింపు సంఖ్యలో భక్తులు హాజరయ్యే అవకాశం ఉన్నందున ప్రభుత్వంలోని వివిధ శాఖలు సమన్వయంతో పనిచేసి భక్తులకు ఏవిధమైన ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలని రాష్ట్ర మంత్రులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్, దనసరి అనసూయలు అన్నారు. మేడారం జాతరపై డా. బీ.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో జరిగిన ఉన్నత స్థాయి సమీక్ష సమావేశంలో మంత్రులు,అధికారులు పాల్గొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణ రావు, ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు అరవింద్ కుమార్, సబ్యసాచి ఘోష్, అడిషనల్ డీజీలు విజయ్ కుమార్,

మిగతా 2లో..



## 18న మేడారంలో కేబినేట్ భేటీ ?

- 19న మేడారం పనులకు సీఎం ప్రారంభోత్సవాలు
- 19న రాత్రికి దావోస్ వెళ్లనున్న రేవంత్

హైదరాబాద్,జనవరి 13(ప్రజాజ్యోతి): ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన రాష్ట్ర మంత్రివర్గ సమావేశం ఈ నెల 18న ములుగు జిల్లా మేడారంలో నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలిసింది. రాజదాని వెలుపల కేబినేట్ భేటీ జరపాలని నిర్ణయించడం ఇటీవల ఇదే ప్రథమం. అయితే సిఎం షెడ్యూల్ కారణంగా అక్కడ నిర్వహించేందుకు నిర్ణయించినట్లు సమాచారం. దీనిపై అధికారికంగా సమాచారం తెలియాల్సి ఉంది. 'సమ్మక్క సారలమ్మ మేడారం మహాజాతర' ఈ నెల 28న ప్రారంభం కానుండడంతో.. సంప్రదాయానికి భిన్నంగా ఈసారి మేడారంలో క్యాబినెట్ భేటీ నిర్వహించనున్నట్లు సమాచారం. 18న ఉదయం ఉమ్మడి ఖమ్మం జిల్లాలో

మిగతా 2లో..

# వీధి కుక్కల బాధ్యత రాష్ట్రాలదే

- ఒక్క కరిచినా అందుకు బాధ్యత వహించాల్సిందే
- అందుకు విధించే జరిమానాలకు సిద్ధంగా ఉండండి
- వీధి కుక్కలకు ఆహారం పెట్టేవారు కూడా దోషులే
- మరోసారి ఘాటు హెచ్చరిక చేసిన సుప్రీం కోర్టు



న్యూఢిల్లీ,జనవరి13(ప్రజాజ్యోతి): వీధి కుక్కల అంశంపై సుప్రీంకోర్టు మరోసారి కీలక వ్యాఖ్యలు చేసింది. ఈ వ్యవహారంపై మంగళవారం విచారణ జరిపిన అత్యున్నత న్యాయస్థానం.. కుక్కల బెడదను అరికట్టేందుకు చర్యలు తీసుకోకపోతే ఆయా రాష్ట్రాలపై

మిగతా 12లో..

## ఉగ్రవాదానికి తెగిస్తే గట్టిగా బుద్ధిచెబుతాం

- ఆపరేషన్ సిందూర్‌లో భూతల దాడులకు కూడా సిద్ధపడ్డాం
- భద్రతా సవాళ్లను ఎదుర్కోవడంలో భారత్ సైనిక సంసిద్ధత
- షక్సాగామ్ వ్యాలీ ఎప్పటికీ భారత్‌లో భాగమే
- మీడియా సమావేశంలో ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది



**న్యూఢిల్లీ,జనవరి13(ప్రజాజ్యోతి):** ఉగ్రవాదులు తెగిస్తే గట్టిగా బుద్ధి చెబుతామని, ఆపరేషన్ సిందూర్ కొనసాగుతోందని, త్రివిధ దళాల సమన్వయానికి ఇది నిదర్శనమని ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది అన్నారు. దిల్లీలో జరిగిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఆయన ..భద్రతా సవాళ్లను ఎదుర్కోవ డంలో భారత్ సైనిక సంసిద్ధత దీనిద్వారా స్పష్టమైందని పేర్కొన్నారు. ఆపరేషన్ సిందూర్‌ను చాలా కచ్చితత్వంతో అమలుచేశాం. 88 గంటల పాటు సాగిన ఆ ఆపరేషన్‌లో

మిగతా 12లో..

# గాంధీపేరుతో కాంగ్రెస్ నీచ రాజకీయం

- పథకాలతో సహా అన్నిటికి ఇంది, రాజీవ్ పేర్లేనా?
- వాల్మీకి-అంబేడ్కర్ పేరున్న పథకం పేరు ఎందుకు మార్చారు
- కాంగ్రెస్ రాజకీయాలపై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి
- కరీంనగర్ మున్సిపాలిటీలో బీజేపీ జెండా ఎగరేస్తాం
- కేంద్రమంత్రి బండి సంజయ్ వ్యాఖ్యలు



కరీంనగర్,జనవరి 13(ప్రజాజ్యోతి): ఉపాధి హామీ పథకం పేరు మార్చడంపై కాంగ్రెస్ చేస్తున్న రాజకీయాన్ని నీచ రాజకీయంగా కేంద్రమంత్రి బండి సంజయ్ అభివర్ణించారు. వాల్మీకీ-అంబేద్కర్ ఆవాస్ యోజన (వాంబే) పేరుతో వాజ్‌పేయి తీసుకొచ్చిన ఇండ్ల పథకాన్ని కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఎందుకు తీసేశారని ప్రశ్నించారు. వాల్మీకీ, అంబేద్కర్ పేర్లు తొలగించి

మిగతా 2లో..

## మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఓటర్ల తుదిజాబితా ప్రకటన

- మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో 52,43,023 మంది ఓటర్లు
- 26,80,014 మంది మహిళా ఓటర్లతో ఆధిక్యం
- నిజామాబాద్ కార్పొరేషన్లో అత్యధికంగా 3,48,051 మంది ఓటర్లు

హైదరాబాద్, జనవరి 13(ప్రజాజ్యోతి): తెలంగాణలో త్వరలో మున్సిపల్ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో రాష్ట్ర ఎన్నికల సంఘం

మిగతా 12లో..

## గాదె ఇన్నయ్య ఆశ్రమం, ఇంట్లో సోదాలు

**బృందాలుగా ఎన్ఐఏ అధికారులు తనిఖీలు**

**జనగామ,జనవరి13(ప్రజాజ్యోతి):** సామాజిక ఉద్యమకారుడు గాదె ఇన్నయ్యకు చెందిన జాఫర్‌ఘడ్ ప్రాంతంలోని మాఇల్లు అనే పేరుతో ఉన్న అనాథశ్రమంలో మంగళవారం ఉదయం నుంచి నేషనల్ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీ అధికారులు సోదాలు

మిగతా 12లో..

## సీఎం ఫోటోల మార్ఫింగ్ వ్యవహారం

- ఐఎఎస్ మహిళా అధికారిని కించపరచేలా వార్తలు
- రెండు ఘటనలపై సిట్ ఏర్పాటు చేస్తూ డీజీపీ ఉత్తర్వులు
- నగర పోలీస్ కమిషనర్ సజ్జన్నార్‌కు సిట్ బాధ్యతలు



హైదరాబాద్,జనవరి13(ప్రజాజ్యోతి): హైదరాబాద్ సీసీఎస్‌తో పాటు నారాయణపేట జిల్లా మద్దూర్‌లో నమోదైన సంచలన కేసుల్లో తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డి ప్రత్యేక దర్యాప్తు బృందంను ఏర్పాటు చేశారు. ఈ సిట్‌కు హైదరాబాద్ సీపీ సజ్జనార్ నాయకత్వం వహించనున్నారు. మొత్తం ఎనిమిది మంది సభ్యులతో ఈ ప్రత్యేక బృందాన్ని డీజీపీ ఏర్పాటు చేశారు. రాష్ట్ర

మిగతా 12లో..

## వైద్యారోగ్య శాఖలో త్వరలో ఖాళీల భర్తీ

- జాబ్ నోటిఫికేషన్స్ ఇవ్వనున్నట్లు మంత్రి వెల్లడి
- ఉగాది నాటికి టిమ్స్ ప్రారంభిస్తామన్న దామోదర



హైదరాబాద్,జనవరి 13(ప్రజాజ్యోతి): నిరుద్యోగులకు రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ గుడ్ న్యూస్ చెప్పారు. వైద్యారోగ్య శాఖలో త్వరలోనే మరిన్నీ జాబ్ నోటిఫికేషన్స్ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఆరోగ్య శాఖలో గత రెండేళ్లలోనే సుమారు 10 వేల ఉద్యోగాలు

మిగతా 12లో..

# సంపాదకీయం

## తెలుగు లోగిళ్లలో భోగి.. భాగ్యం!

భారతీయయ సంస్కృతిలో పండగలది విశేష స్థానం. ప్రత ఇపండగకూ పరమార్థం ఉంది. ఇందులో కాలనుగుణంగా పండగలను జరుపుకోవడం ఆనవాయితీగా వస్తోంది. భోగి,సంక్రాంతి, కనుమ అన్నవి దక్షిణాయం నుంచి ఉత్తరాయణ ప్రయణానికి సూచికగా గుర్తించాలి. సూర్య గమనం ముందు ఇదో విశేషం.దక్షిణాయనంలో సూర్యుడు రోజు రోజుకి భూమికి దక్షిణం వైపుగా కొద్ది కొద్దిగా దూరమవుతూ దక్షిణ అర్ధగోళంలో భూమికి దూరం అవుట వలన భూమిపై బాగా చలి పెరుగుతుంది. ఈ చలి వాతావరణాన్ని తట్టుకునేందుకు ప్రజలు సెగ కోసం భగ భగ మండే చలి మంటలు వేసుకునేవారు, ఉత్తరాయణం ముందురోజుకి చలి విపరీతంగా పెరగడం ఈ చలిని తట్టుకునేందుకు భగ భగ మండే మంటలు అందరు వేయటం వలన ఈ రోజుకు భోగి అనే పేరు వచ్చిందనే ప్రచారం ఉంది. శాస్త్రీయ కారణాల ప్రకారం, సూర్యుడు దక్షిణయానం కాలంలో భూమికి దూరంగా ఉండటంతో ఉష్ణోగ్రతలు తగ్గి చలి తీవ్రత పెరుగు తుంది. ఈ చల్లని వాతావరణాన్ని తట్టుకునేందుకు, చలి బాధలను తప్పించుకునేందుకు, దక్షిణా యానంలో తాము పడిన కష్టాలు, బాధలను తట్టుకున్నందుకు.. ఉత్తరాయణ కాలంలో సుఖ సంతోషాలను కోరుకుంటూ భోగి మంటలను వేస్తారు. భుగ్ అనే సంస్కృత పదం నుంచి భోగి అనే పదం వచ్చిందని చరిత్ర ద్వారా తెలుస్తోంది. భోగం అంటే సుఖం. పురాణాల ప్రకారం, శ్రీ రంగనాథ స్వామిలో గోదాదేవి లీనమై భోగాన్ని పొందిందని.. దానికి సంకేతంగానే భోగి పండుగ ఆచరణలో వచ్చినట్లు పెద్దలు చెబుతారు. మరో కథనం మేరకు.. శ్రీ మహా విష్ణువు వామనుడి అవతారంలో వచ్చి బలి చక్రవర్తిని పాతాళంలోకి తొక్కింది కూడా భోగి రోజునే. ఇంకోవైపు ఇంద్రుడి పొగరును అణచివేస్తూ గోవర్ధన పర్వతం ఎత్తిన పవిత్రమైన రోజు కూడా భోగి రోజే అని పెద్దలు చెబుతారు. అంతేకాదు రైతుల కోసం ఈశ్వరుడు నందిని భూమికి పంపిన పవిత్రమైన రోజునే భోగి రోజు అని.. అందుకే ఈరోజు భోగి పండుగను జరుపుకుంటారు. జనవరి నెలలో చలి తీవ్రత ఎక్కువగా ఉంటుంది కాబట్టి సాధారణంగా చలి మంటలను వేసుకుంటారు. కానీ భోగి మంటలనేవి కేవలం చలి తీవ్రత నుంచి తప్పించుకునేందుకు మాత్రమే కాదు.. ఆరోగ్య ప్రయోజనాల కోసం కూడా వేస్తారు. సంక్రాంతి పండక్కి సరిగ్గా నెలరోజుల ముందు ధనుర్మాసం ప్రారంభమవుతుంది. ఈ సమయంలో ఇంటి ముందు పెట్టిన గొబ్బెమ్మలను పిడకలుగా చేస్తారు. వాటినే భోగి మంటల్లో వేస్తారు. వీటిని కాల్చడం వల్ల గాలి శుద్ధి అవుతుంది. సూక్ష్మ క్రిములు నశిస్తాయి. మనకు శ్వాసకోశకు సంబంధించిన అనేక రోగాల నుంచి ఉపశమనం లభిస్తుంది. భోగి మంటల్లో పిడకలతో పాటు రావి, మామిడి, మేడి, ఔషధ చెట్ల కలప, ఆవు నెయ్యి వేస్తారు. ఆవు నెయ్యి, ఆవు పిడకలను మంటల్లో వేయడం వల్ల శక్తివంతమైన గాలి విడుదలవుతుంది. అందుకే భోగి మంటలను ప్రతి పలెటూళ్లో విధిగా వేస్తారు. అంతేకాదు ఊళ్లో ఉండే వారందరినీ కులాలకు అతీతంగా అందరినీ ఒకేచోట చేర్చి, ఐక్యమత్యం పెంచడంలో కూడా భోగి ఎంతగానో ఉపయోగపడుతుంది. అంతేకాదు అగ్నిదేవుడిని ఆరాధిస్తూ.. వాయుదేవునికి గౌరవం ఇచ్చినట్టు భోగి పండుగ రోజున సాయంత్రం వేళలో బొమ్మల కొలువు నిర్వహిస్తారు. ఇదే రోజున చిన్నారుల తలపై భోగి పళ్లను పోస్తారు. ఇదే రోజున బదరీ వనంలో శ్రీహరిని పిల్లాడిగా మార్చి దేవతలంతా బదరీ పళ్ల(రేగు పళ్లు)తో అభిషేకం చేశారు. అవే కాలానుగుణంగా వచ్చిన మార్పులో భోగి పళ్లుగా మారాయి. వీటితో పాటు పూలు, శనగలు కూడా కలిపి చిన్నారులపై వేయడం వల్ల వారు ఆయురారోగ్యాలతో వర్ధిల్లుతారని చాలా మంది నమ్ముతారు. సంక్రమణ మహాపర్వానికి ముందు రోజుకి ఒక ప్రాధాన్యం ఉంది. దీనికి భోగిపర్వం అని పేరు. అయితే భోగము అనే మాటకు అర్థం ఏమిటంటే అనుభవము అని. ఆనందంగా దేనిని అనుభవిస్తామో లేదా దేనిని అనుభవించడం వల్ల ఆనందం పొందుతామో దానిని భోగము అనాలి. అలాంటి భోగములు అనుభవించవలసిన రోజుని భోగి అంటారు. నిజమైన ఆనందాన్ని అనుభవించడమే నిజమైన భోగం. ఒక్కొక్కరికి ఒక్కొక్కటి ఆనందం. సామాన్యుల ఆనందాలు వేరు. వాళ్ళకి లౌకిక విషయాలు దొరికితే అది భోగం. ఆ విషయంతో విసుగు కలిగితే మరో విషయం లభించాలని. కానీ ఏది లభిస్తే మరి ఇంకేదీ కావాలని అనిపించదో, ఏది పరిపూర్ణమైన ఆనందమో అదే నిజమైన భోగం. అలాంటి భోగం యోగం వల్లనే లభ్యం అవుతుంది. అందుకే యోగులే భోగులు కాగలరు. అలాంటి దివ్య భోగం ఈరోజున అమ్మ గోదాదేవి ఆండాళ్ళమ్మ పొందినది. అదేమిటంటే పరమాత్మ ప్రాప్తి. రంగనాథుని చేపట్టినది. రంగనాథుని అనుగ్రహాన్ని పొందినది. రంగనాథుని సాంగత్యం అనబడేటటువంటి ఆ కైవల్యానందం అనే భోగాన్ని అమ్మ పొందినది కనుక ఈరోజు భోగి అనే పేరు భక్తి సాంప్రదాయం పరంగా నిర్వచించేవారు చెబుతారు. సరిగ్గా ఈ రోజుతో ధనుర్మాసం పూర్తి అవుతున్నది. తర్వాతు రీఫ్యా నుంచి మకర మాసం వస్తున్నది సౌరమానం ప్రకారంగా. ఈ ధనుర్మాస వ్రతమంతా ఈరోజు పూర్తీ జరిగి దాని ఫలితంగా అమ్మవారు స్వామియొక్క అనుగ్రహాన్ని పొందినది.భోగి లేదా భోగి పండుగ అనునది ఆంధ్రులు జరుపుకునే ఒక ముఖ్యమైన పండుగ. ఆంధ్రులు పెద్ద పండుగగా జరుపుకునే మూడు రోజుల సంక్రాంతి పండుగలో మొదటిరోజును భోగి అంటారు. చలికాలంలో అత్యంత చలిగా ఉండే రోజు భోగి. ఈ రోజున ఆంధ్రులు మంటలు వేసి చలికాచుకుంటారు, ఈ మంటలనే భోగి మంటలు అంటారు. భోగిమంటలకు ఎక్కువగా తాటిఆకులను ఉపయోగిస్తారు. ఈ ఆకులను భోగికి కొన్ని రోజుల ముందే కొట్టుకొని తెచ్చి భోగిమంటల కొరకు సిద్ధం చేసుకుంటారు. అనేక ప్రాంతాలలో ప్రత్యేకంగా భోగిమంటల కొరకు తాటాకు మోపులను ఇళ్ళవద్దకే తెచ్చి విక్రయిస్తున్నారు. వీటితో పాటు మంటలలో మండగల పనికిరాని పాత వస్తువులను ముందురోజు రాత్రికి సిద్ధం చేసుకుంటారు. తెల్లవారుజామున సాధారణంగా 3 గంటల నుంచి 5 గంటల మధ్యన ఎవరి ఇంటి ముందువారు ఈ మంటలు వేయడం ప్రారంభిస్తారు. పండుగ నెలలో ముగ్గులు ప్రతిరోజు వేస్తారు, కాని భోగి రోజు ముగ్గు ఒక ప్రత్యేకత. రోజు వేసే ముగ్గుల కన్నా ఈ రోజు మరింత అందంగా రంగు రంగుల రంగవల్లికలేస్తారు. భోగి పండుగ రోజు పిల్లలపై భోగి పలు పండ్లు పోసి ఆశీర్వదిస్తారు, అందుచేత ఈ పళ్ళను భోగి పళ్ళు అంటారు, భోగి పళ్ళ ఆశీర్వాదాన్నీ శ్రీమన్నారాయణుడి ఆశీస్సులుగా భావిస్తారు. కొన్ని ప్రాంతాలలో భోగి రోజున రైతులు తమ సాగుభూమికి ఆనవాయితీగా కొంతమేర సాగునీరు పారించి తడి చేస్తారు, ఒక పంట పూర్తయిన తదుపరి మళ్ళీ పంట కొరకు సాగుభూమిలో నీరు పారించడాన్ని పులకేయడం అంటారు, ఆనవాయితీగా భోగి రోజున పులకేయడాన్ని భోగి పులక అంటారు.

## జనగామ జిల్లాలను రద్దు చేస్తే అగ్నిగుండమే

జనగామ,జనవరి13(ప్రజాజ్యోతి): జిల్లాల పునర్వ్యవస్థీకరణ పేరుతో జనగామ జిల్లాను రద్దు చేయాలని చూస్తే జిల్లా అగ్నిగుండం అవుతుందని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి హెచ్చరించారు. జనగామలో సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఉమ్మడి జిల్లాలోని ఆరు జిల్లాలను కలిపి తిరిగి వరంగల్ జిల్లాగా ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్‌రెడ్డి, కడియం శ్రీహరి మాట్లాడు తున్నారని మండిపడ్డారు. పోరాడి సాధించుకున్న జనగామ జిల్లాను రద్దు చేయాలని చూస్తే ఇక్కడి ప్రజలు ఊరుకోరన్నారు. జిల్లాకు సర్వాయి పాపన్న పేరును పెడతామని కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టి, ఇప్పుడు ఏకంగా జిల్లానే లేకుండా చేయాలని చూస్తున్నారని మండిపడ్డారు.

# గాంధీపేరుతో కాంగ్రెస్ నీచ రాజకీయం




మొదటిపేజీ తరువాయి..

ఇందిరా ఆవాస్ యోజనగా ఎందుకు మార్చారని, ఇది ఆ మహానుభావులను అవమానించడం కాదా అని విమర్శించారు. అలాగే గతంలో ఎన్టీఆర్ టెర్మినల్‌గా ఉన్న హైదరాబాద్ విమానాశ్రయ టెర్మినల్ పేరును తీసేసి రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టుగా ఎందుకు మార్చారని బండి సంజయ్ ప్రశ్నించారు. కాంగ్రెస్ నేతలపై తీవ్ర విమర్శలు గుప్పించిన ఆయన.. గాంధీ పేరును వాడుకున్నారే తప్ప మహాత్మా గాంధీ కలలు కన్న గ్రామ స్వరాజ్యాన్ని కాంగ్రెస్ నేతలు పాతరేసి ఆయన ఆత్మను క్షోభకు గురిచేశారని ఆరోపించారు. వారసత్వ రాజకీయాలను గాంధీ వ్యతిరేకించారని గుర్తుచేశారు. అలాగే ఆయన పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ వ్యాఖ్యలపై స్పందించారు. రాముడి బాటలో నడుస్తామని, రాముడి ఆలయాలను నిర్మిస్తామని తాము చెప్పినప్పుడు కాంగ్రెస్‌కు నొప్పి ఎందుకు వస్తోందని ప్రశ్నించారు. దేశంలో అనేక పథకాలు కేంద్ర,రాష్ట్ర భాగస్వామ్యంతోనే నడుస్తున్నాయని, ఈ పథకానికి రాష్ట్ర భాగస్వామ్యం కల్పిస్తే తప్పేముందని నిలదీశారు. ఉపాధి కూలీల వేతనాలను కూడా సకాలంలో ఇవ్వలేని కాంగ్రెస్ నేతలు మాట్లాడటం విడ్డూరమని విమర్శించారు.
కరీంనగర్ ప్రజలకు కేంద్ర ప్రభుత్వం శుభవార్త అందించిందని కేంద్రమంత్రి బండి సంజయ్ అన్నారు. కరీంనగర్‌లో జరిగిన కార్యక్రమానికి హాజరైన ఆయన మాట్లాడుతూ.. అర్బన్ ఇన్‌ఫ్రాస్టక్చర్ డెవలప్‌మెంట్ ఫండ్ కింద కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్‌కు మొత్తం రూ.50 కోట్లు విడుదల చేసినట్లు ఆయన వెల్లడించారు. ఇందులో కేంద్ర వాటా రూ.40 కోట్లు ఉన్నట్లు పేర్కొన్నారు. ఈ నిధులతో కరీంనగర్ రూపురేఖలు పూర్తిగా మారబోతున్నాయని అన్నారు. స్మార్ట్ సిటీ, స్వచ్ఛ భారత్, అమృత్ తదితర వివిధ కేంద్ర పథకాల ద్వారానే కరీంనగర్ అభివృద్ధి జరుగుతోందని బండి సంజయ్ స్పష్టం చేశారు. ఈ విషయాన్ని కరీంనగర్ ప్రజలు గమనిస్తున్నారని అందుకే ఈసారి కార్పొరేషన్‌పై కాషాయ జెండా ఎగరేయడం తథ్యమని ధీమా వ్యక్తం చేశారు. అన్ని పార్టీల నేతలు బీజేపీలోకి రావడానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు. టిక్కెట్ల కేటాయింపులో కాషాయ కార్యకర్తలకే మొదటి ప్రాధాన్యత ఉ ంటుందని స్పష్టం చేశారు ఆయన. అవినీతి ఆరోపణలు లేదా రౌడీషీట్లు ఉన్నవారిని పార్టీలోకి తీసుకోమని తేల్చిచెప్పారు. గతంలో కేసీఆర్ తన ఇష్టానుసారంగా కొడుకు, కూతురు, అల్లుడి కోసం కుటుంబ ఆస్తులు పంచినట్లే జిల్లాల ఏర్పాటు చేశారని ఆరోపించారు. అదే తరహాలో కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తే ఇబ్బందులు తప్పవని హెచ్చరించారు. తక్షణమే అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసి, ప్రజాభిప్రాయ సేకరణ జరపాలని డిమాండ్ చేశారు. ప్రజలకు మంచి జరుగుతుంటే కాంగ్రెస్‌కు ఎందుకు అక్కసు అని ప్రశ్నించిన బండి సంజయ్, గ్రామాల్లో ఆస్తులు నిర్మించడం తప్పా..? రైతులకు మేలు చేసే పథకం కాదా..? తెలంగాణకు అదనంగా రూ.340 కోట్లు వస్తుంటే వద్దంటారా..? అంటూ నిలదీశారు. వీబీజీ రామ్ జీ పథకం కావాలా..? వద్దా..? కాంగ్రెస్ స్పష్టంగా చెప్పాలని డిమాండ్ చేశారు. 'వీబీ జీరామ్ జీ' పథకంతో ఉపాధి కూలీల ఆదాయం రెట్టింపు అవుతుందని కేంద్రమంత్రి బండి సంజయ్ అన్నారు. 'ఈ పథకం ద్వారా ఏడాదికి 200 రోజుల ఉపాధి దొరుకుతుంది. పనుల విషయంలో కేంద్రం జోక్యం ఉండదు. ఈ పథకం కోసం గతంలో కంటే అదనంగా రూ.17 వేల కోట్లు వెచ్చిస్తున్నాం. తెలంగాణలో ఈ పథకం అమలుకు అదనంగా రూ.340 కోట్లు ఇవ్వబోతున్నాం. రైతులకు న్యాయం చేసేలా దీన్ని తీసుకొచ్చాం. వ్యవసాయ సీజన్‌లో ఈ పథకం పనులు జరగవు. దీంతో కూలీలు అందుబాటులో ఉంటారని తెలిపారు.

# ఇరాన్‌తో వ్యాపార దేశాలపై ట్రంప్ అక్కసు



మొదటిపేజీ తరువాయి..

దూరంగా ఉండాలి. మా దేశానికి ద్రోహం చేస్తున్న కిరాయి మూకలపై ఆధారపడడం మానెయ్యాలి. ఇరాన్ చాలా బలమైన, శక్తివంతమైన దేశం. శత్రువు గురించి మాకు తెలుసు. వారిని ఎలా ఎదుర్కోవాలో మాకు తెలుసు. వారిని ఎదుర్కోవడానికి మేం ఎల్లప్పుడూ సిద్ధంగానే ఉంటాం' అని ఖమేనీ పోస్ట్ చేశారు. ప్రజలు చేస్తున్న నిరసనలు హింసాత్మకంగా మారడంతో ఇరాన్‌పై సైనిక చర్యను చేపట్టడం గురించి అమెరికా ఆలోచిస్తోంది. ఇరాన్‌పై వైమానిక దాడులు చేయడం ఒక ఆప్షన్‌గా ఉందని ట్రంప్ యంత్రాంగం ఇటీవల ప్రకటించింది. అలాగే ఇరాన్‌తో వాణిజ్యం చేసే దేశాలపై 25 శాతం సుంకాలు విధిస్తున్నట్టు తాజాగా ట్రంప్ ప్రకటించారు. ఇరాన్‌తో వాణిజ్యం చేసే దేశాల్లో చైనా, తుర్కియే, యూఏఈ, భారత్ ముందు వరుసలో ఉన్నాయి. ఇరాన్‌లో అక్కడి ప్రభుత్వానికి వ్యతిరేకంగా కొనసాగుతున్న ఆందోళనల్లో భారీ సంఖ్యలో మరణాలు చోటుచేసుకున్నట్లు ఆందోళన కలుగుతోంది. ఇప్పటివరకు ఆరు వందల మందికి పైగా చనిపోయినట్లు అధికారిక సమాచారం రాగా.. ఈ సంఖ్య రెండు వేల వరకు ఉండొచ్చని ఇరాన్ అధికారులు సంకేతాలిచ్చారు. దేశవ్యాప్తంగా జరుగుతున్న ఆందోళనల్లో పౌరులతో పాటు భద్రతా సిబ్బంది ప్రాణాలు కోల్పోయినట్లు ఓ అంతర్జాతీయ మీడియా సంస్థతో ఇరాన్ అధికారులు వెల్లడించారు. అక్కడ పెరుగుతోన్న హింస చాలా భయపెడుతోందని ఐరాస మానవ హక్కుల సంఘం కూడా ఆందోళన వ్యక్తం చేసింది. ఇదే సమయంలో ఇరాన్‌కు చెందిన వెబ్‌సైట్ మాత్రం ఇటీవల ఆందోళనల్లో పది వేల మందికిపైగా ప్రాణాలు కోల్పోయినట్లు సంచలన కథనంలో పేర్కొంది. ఈ మరణాల వెనక ఉగ్రవాదులు ఉన్నారని ఆరోపించారు.
మరోవైపు ఇటీవల ఘర్షణల్లో 12 వేల మంది చనిపోయినట్లు 'ఇరాన్ ఇంటర్నేషనల్' కథనం పేర్కొంది. భద్రతా సంస్థలు, అధ్యక్ష కార్యాలయం, ప్రత్యక్ష సాక్షులు, వైద్యాధికారులు.. తదితర వర్గాల నుంచి సేకరించిన సమాచారం ఆధారంగా ఈ అంచనా వేసినట్లు తెలిపింది. జనవరి 8, 9 తేదీల్లోనే ఈ మరణాలు చోటుచేసుకున్నాయని, ఓ ప్రణాళిక ప్రకారమే ఈ హింసాత్మక ఘటనలు జరిగాయని వెల్లడించింది. ఆధునిక ఇరాన్ చరిత్రలో ఈ తరహా హింస ఎన్నడూ చోటుచేసుకోలేదని పేర్కొంది

## 18న మేడారంలో కేబినేట్ భేటీ ?

మొదటిపేజీ తరువాయి..

పలు అభివృద్ధి పనులకు సీఎం రేవంత్‌రెడ్డి శంకుస్థాపనలు చేస్తారు. అక్కడే కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశంలో పాల్గొంటారు. అనంతరం సీపీఐ వంద సంవత్సరాల వేడుకకు హాజరవుతారు. అదే రోజు సాయంత్రానికి ముఖ్యమంత్రి సహా మంత్రివర్గం మేడారం చేరుకుంటుంది. 5 గంటల తర్వాత క్యాబినెట్ సమావేశమయ్యే అవకాశాలున్నాయి. 19న ఉదయం అమ్మవార్ల నూతన ప్రాంగణ ప్రారంభోత్సవం, దర్శనం అనంతరం ముఖ్యమంత్రి హైదరాబాద్‌కు తిరుగు పయనమవుతారు. అదే రోజు రాత్రి దావోస్‌కు వెళ్తారు. 18న మేడారంలో నిర్వహించాలని యోచిస్తున్న మంత్రివర్గ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించనున్నారు. ముఖ్యంగా త్వరలో పురపాలక ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదల కానున్న నేపథ్యంలో పట్టణాభివృద్ధి పథకాలపై చర్చించే అవకాశముంది. జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలపైనా క్యాబినెట్ భేటీలో నిర్ణయం తీసుకునే అవకాశాలున్నాయి. ఫిబ్రవరి 1న కేంద్ర బ్జడెట్ ప్రవేశపెట్టనుండడంతో.. అందుకు అనుగుణంగా శాఖల వారీగా రాష్ట్ర బడ్జెట్ రూపకల్పనపై ముఖ్యమంత్రి దిశానిర్దేశం చేయనున్నట్లు తెలిసింది. రైతుభరోసా నిధుల విడుదల, హ్యామ్ రోడ్లు, తదితర అంశాలపైనా నిర్ణయాలు తీసుకునే అవకాశముంది.

# పది నిముషాల ఛాలెంజ్‌కు చెక్

మొదటిపేజీ తరువాయి..

ఫుడ్ డెలివరీ సంస్థలు కేవలం పది నిమిషాల్లో డెలివరీ సదుపాయాన్ని అందిస్తున్నామని ప్రకటనలు చేస్తున్న విషయం తెలిసిందే. ఈ నిర్ణయంపై గిగ్ వర్కర్స్(డెలివరీ ఏజెంట్స్) తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వాహనాల రిపేర్, ట్రాఫిక్ వల్ల తమకు ఇబ్బందులు కలుగుతున్నాయని వాపోతున్నారు. ఈ అంశంపై కేంద్రం ప్రభుత్వం తాజాగా కీలక ఆదేశాలు జారీ చేసింది. క్విక్ కామర్స్ ప్లాట్ ఫామ్‌లైన బ్లింకిట్, జెప్టో, స్విగ్గీ ఇన్‌స్టామార్ట్ సంస్థలకు '10 నిమిషాల డెలివరీ' విధానం తొలగించాలని కేంద్ర ప్రభుత్వం కీలక ఆదేశాలు జారీ చేసింది.కేంద్ర కార్మిక మంత్రి మన్సుఖ్ మాండవీయ.. బ్లింకిట్, జెప్టో, స్విగ్గీ సహా ఇతర క్విక్ కామర్స్ ప్రతినిధులతో సమావేశమై డెలివరీ భాగస్వాముల భద్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని చర్చించారు. కేంద్రం ఆదేశాల మేరకు బ్లింకిట్ వంటి ఈ-కామర్స్ ఫాట్ ఫామ్‌లు 10 నిమిషాల డెలవిరీ క్లెయిమ్‌లను తొలగించినట్లు సమాచారం. ఇతర కంపెనీలు తమ బ్రాండ్ ప్రకటనలు, సోషల్ మీడియా ఎ÷-లాట్ ఫామ్‌ల నుంచి ఈ డెలివరీ ప్రకటన తొలగిస్తామని ప్రభుత్వానికి హామీ ఇచ్చినట్లు తెలుస్తోంది. డెలివరీ ఏజెంట్లు ఇటీవల చేస్తున్న ఆందోళన దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకోవడం గిగ్ వర్కర్లకు ఊరట కలుగినట్టు పలువురు వ్యాఖ్యానిస్తున్నారు.

# విజయవాడ రహదారిలో కొనసాగుతున్న రద్దీ

మొదటిపేజీ తరువాయి..

బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు కిటకిటలాడాయి. ఎల్బీ నగర్, ఎంజీబీఎస్, జేబీఎస్, శివారులోని ఉప్పల్ రింగ్ రోడ్, కూకట్?పల్లి, ఆరంఘర్ చౌరస్తా, గచ్చిబౌలి, హైటెక్ సిటీ, లింగంపల్లి, ఎల్బీ నగర్, దిల్ సుఖ్ నగర్ ,హయత్ నగర్ లోని బస్టాండ్లలో ప్రయాణికులు కిక్కిరిసిపోయారు.ఇక సెలవులు ప్రకటించిన నాలుగు రోజుల తర్వాత కూడా నేషనల్ హైవేలపై రద్దీ తగ్గలేదు. కేతేపల్లి మండలం కొర్లపహాడ్ టోల్ ప్లాజా దగ్గర నాలుగోరోజు కూడా వాహనాల రద్దీ ఉండటంతో భారీగా ట్రాఫిక్ జామ్ అయ్యింది.ఇప్పటికే దాదాపు 30 లక్షల మందికి పైగా ప్రయాణికులు సిటీని వదిలి ఊళ్లకు వెళ్లారని సమాచారం. టోల్ గేట్ల దగ్గర ట్రాఫిక్ జామ్ ఏర్పడకుండా నివారణ చర్యలు చేపట్టారు పోలీసులు. ప్రతి 3 సెకండ్లకు ఒక్కొక్క వాహనం కదిలేలా ఏర్పాట్లు చేపట్టారు టోల్ సిబ్బంది. టిజిఎస్‌ఆర్టీసీ ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేసినా జనం భారీగా తరలివస్తుండటంతో ఆదివారం బస్సుల కోసం ప్రయాణికులు ఎదురుచూడాల్సి వచ్చింది. ఇదే అదనుగా ప్రైవేటు వెహికల్స్ భారీగా చార్జీలు పెంచి అందినకాడికి దోచుకుంటున్నారు. ప్రయాణికులు భారీగా తరలిరావడంతో ఆయా రూట్లలో ట్రాఫిక్ స్తంభించింది. ప్రయాణికులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అర్టీసీ ఏర్పాట్లు చేసిందని అధికారులు తెలిపారు. మహాలక్ష్మి పథకం ద్వారా వెళ్లే ప్రయాణికుల కోసం బస్సుల సంఖ్య పెంచినట్లు తెలిపారు అధికారులు.

# కుంభమేళాకు మించి సమ్మక్క-సారలమ్మ జాతర



మొదటిపేజీ తరువాయి..

స్వాతి లక్రా, వివిధ శాఖ కార్యదర్శులు, ములుగు జిల్లా కలెక్టర్ దివాకర తదితర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్షణ్ కుమార్ మాట్లాడుతూ, గత 2024 మేడారం జాతరకు కోటిన్నర మంది హాజరుకాగా, ఈసారి 2026 లో జాతరకు దాదాపు గతంలో ఎన్నడూ లేనివిధంగా రూ. 150 కోట్ల నిధులను మంజూరు చేసి విస్తృత ఏర్పాట్లు చేస్తున్నందున ఈసారి దాదాపు మూడు కోట్ల మంది భక్తులు హాజరవుతారని అంచనా వేస్తున్నామని వివరించారు. సమ్మక్క?సారలమ్మ జాతరను కుంభమేళాకు మించి అద్భుతంగా నిర్వహించి, రాష్ట్ర ప్రభుత్వానికి జాతీయ స్థాయిలో మంచి పేరు తీసుకురావాలని గిరిజన సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అధికారులకు పిలుపునిచ్చారు. ఈ మహాజాతరను విజయవంతంగా నిర్వహించడం ప్రతి అధికారికి ఒక బాధ్యతగా తీసుకుని, ఏ చిన్న లోపం కూడా లేకుండా పకడ్బందీగా ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆయన సూచించారు. దేశంలో ఏ రాష్ట్రంలోనూ లేని విధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఈ జాతరకు రూ.150 కోట్లకుపైగా నిధులు కేటాయించి అత్యంత ప్రాధాన్యతనిస్తోందని తెలిపారు. ఈ నిధులతో మౌలిక వసతులు, భద్రత, రవాణా, పారిశుద్ధ్యం, వైద్య సేవలు వంటి అన్ని విభాగాల్లో సమగ్ర ఏర్పాట్లు చేయనున్నట్లు చెప్పారు. ఏ ఒక్క భక్తుడికి కూడా ఇబ్బంది కలగకూడదన్నదే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేసిన మంత్రి, జాతరకు వచ్చే భక్తులు సులభంగా గమ్యానికి చేరుకునేలా అన్ని ప్రధాన రహదారులు, అంతర్గత మార్గాల్లో స్పష్టమైన దిశా సూచిక బోర్డులు, బ్యానర్లు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. భక్తులు ఎలాంటి అయోమయానికి గురికాకుండా ట్రాఫిక్ నియంత్రణ పటిష్టంగా ఉండాలని, ప్రత్యేక రూట్ మ్యాప్‌లతో పాటు అవసరమైన చోట వన్‌వే వ్యవస్థ అమలు చేయాలని సూచించారు. ఈ జాతరపై క్యాబినెట్ మొత్తం ప్రత్యేక దృష్టి సారించిందని, మంత్రులందరూ సమన్వయంతో పనిచేస్తూ ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తున్నారని మంత్రి అడ్లూరి తెలిపారు. ఇలాంటి స్థాయి సమిష్టి పర్యవేక్షణ గతంలో ఎప్పుడూ జరగలేదని ఆయన పేర్కొన్నారు. తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, కర్ణాటక, ఛత్తీస్‌గఢ్ సహా పలు రాష్ట్రాల నుంచి లక్షలాదిగా భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున, అందుకు అనుగుణంగా వసతి, పార్కింగ్, రవాణా సౌకర్యాలను విస్తృతంగా ఏర్పాటు చేయాలని తెలిపారు. పార్కింగ్ విషయంలో వీఐపీలు,సామాన్య భక్తులు అనే తేడా లేకుండా, అందరికీ సమాన సౌకర్యాలు కల్పించాలని స్పష్టం చేశారు.

రాష్ట్ర పంచాయితీ రాజ్, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ (సీతక్క) మాట్లాడుతూ, ఈసారి జాతర ఏర్పాట్లకు రూ. 150 కోట్లతో పాటు గద్దెల పునరుద్ధరణ పనులకు రూ. 101 కోట్లు మొత్తం 251 కోట్లను రాష్ట్ర ముఖ్యమంత్రి మంజూరు చేశారని వివరించారు. జాతరకు వచ్చే ప్రతీ భక్తులకు సాఫీగా దర్శనం లభించేలా ప్రాధాన్యత నిస్తున్నట్టు అన్నారు. ఇందుకు గాను ప్రతీ శాఖ అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. రాష్ట్ర స్థాయిలో వివిధ శాఖ కార్యదర్సులు, హెచ్.ఓ.డీ లతో ప్రత్యేకంగా వాట్స్-అప్ గ్రూప్ ను ఏర్పాటు చేసి జాతర నిర్వహణపై ప్రత్యేకంగా పర్యవేక్షించాలని సీతక్క సూచించారు. శానిటేషన్, తాగునీరు, రవాణా, భద్రతాలపై ప్రత్యేకంగా ద్రుష్టి సారించాలని, ప్రధానంగా టాయిలెట్ లను మరింత పెంచాలని కోరారు. జాతర సందర్భంగా గురు, శుక్ర వారాల్లోనే ప్రతి రోజు కనీసం 40 లక్షల మంది భక్తులు ఉంటారని, ఇందుకు అనుగుణంగా ఏర్పాట్లు చేపట్టాలన్నారు. మేడారం జాతరకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 2010 నుండి ప్రతీ సంవత్సరం వస్తున్నారని, వచ్చే వందేళ్లకు సరిపడా అభివృద్ధి కార్యక్రమాలకు మొట్టమొదటిసారిగా పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేశారని సీతక్క గుర్తు చేశారు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామ కృష్ణ రావు మాట్లాడుతూ, జాతర నిర్వహణ ఏర్పాట్లపై రాష్ట్ర ముఖ్యమంత్రి నిరంతరం పర్యవేక్షిస్తున్నందున అన్ని శాఖల ఉన్నతాధికారులు జాతర పనులకు సకాలంలో పూర్తయ్యేలా ప్రత్యేక దృష్టి సాధించాలని పేర్కొన్నారు. జాతర సందర్భంగా భక్తులకు చేసిన ఏర్పాట్లు, రవాణా, ఇతర సౌకర్యాలు, భక్తులు పాటించాల్సిన సూచనలపై విస్తృత స్థాయిలో సమాచారాన్ని అందించాలని తెలిపారు. మేడారానికి వచ్చే ప్రధాన రహదారుల్లో ట్రాఫిక్ నియంత్రణకుగాను డ్రోన్ లను ఉపయోగించుకోవాలన్నారు. అదేవిధంగా, జాతర సమాచారాన్ని, నియమ నిబంధనలను తెలియచేసే ప్రత్యేక యాప్ ను/ క్యూ.ఆర్ కోడ్ రూపొందించి విస్తృతంగా ప్రచారం చేయాలని అన్నారు. పార్కింగ్ ఏరియాలలో కూడా ప్రత్యేకంగా వాటర్, ఇతర మౌలిక సదుపాయాలు కల్పించాలని ఆదేశించారు. శానిటేషన్, పరిశుభ్రతపై ప్రత్యేక ద్రుష్టి సాధించాలన్నారు. ప్రస్తుతం మేడారంలో జరుగుతున్న జాతర ఏర్పాట్లు, పురోగతి తదితర విషయాలను తెలియచేసే నివేదికను ప్రతీ రోజూ తమకు సమర్పించాలని సంబంధిత శాఖల కార్యదర్శులను కోరారు. ఈ సందర్భంగా, మేడారం జాతరకు వివిధ శాఖలు చేస్తున్న ఏర్పాట్లు, చేపట్టిన పనులు, వాటి పురోగతి పై ములుగు జిల్లా కలెక్టర్ దివాకర పవర్ పాయింట్ ప్రసెంటేషన్ ద్వారా వివరించారు. ఈసారి జాతరకు దాదాపు మూడు కోట్ల మంది హాజరవుతారని అంచనా వేసినట్లు తెలిపారు.

# గ్రామీణ రోడ్డు భద్రత దినం

- అరైవ్ అలైవ్ 2026 ఉద్యమం ప్రారంభం
- రాష్ట్ర వ్యాప్తంగా 10 రోజుల రోడ్డు భద్రతా ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు
- రత్నాపూర్ కాండ్లి, నిర్మల్ పట్టణంలో రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం
- హెల్మెట్, సీటుబెల్ట్ తప్పనిసరి ధరించాలి
- డ్రంక్ అండ్ డ్రైవ్, కేర్‌లెస్ డ్రైవింగ్, సెల్‌ఫోన్ డ్రైవింగ్ అస్సలు చేయొద్దు
- గ్రామస్థులతో రోడ్డు భద్రత ప్రతిజ్ఞ చేయించిన జిల్లా ఎస్పీ








**నిర్మల్, జనవరి 13 (ప్రజాజ్యోతి) :** తెలంగాణ రాష్ట్రంలో రోడ్డు ప్రమాదాలను గణనీయంగా తగ్గించి ప్రజల ప్రాణ భద్రతను కాపాడాలనే లక్ష్యంతో తెలంగాణ పోలీస్, రవాణా, ఆరోగ్య శాఖలు సంయుక్తంగా అరైవ్ అలైవ్ – 2026 పేరిట రాష్ట్ర స్థాయి 10 రోజుల రోడ్డు భద్రతా అవగాహన కార్యక్రమాలు ప్రారంభం అయ్యాయి. ఈ కార్యక్రమం తెలంగాణ డీజీపీ శ్రీ శివధర్ రెడ్డి పర్యవేక్షణలో నిర్వహించబడుతుంది. ఈ కార్యక్రమంలో భాగంగా నిర్మల్ గ్రామీణ పోలీస్ స్టేషన్ పరిధిలోని రత్నాపూర్ కాండ్లి గ్రామంలో జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల హాజరై గ్రామీణ రోడ్డు భద్రత దినం సందర్భంగా గ్రామస్థులతో సమావేశం నిర్వహించారు. అంతే కాకుండా నిర్మల్ పట్టణంలోని గెలాక్సీ ఫంక్షన్ హాల్‌లో ఆటో డ్రైవర్లకు, ఇంకా మిగతా వాహన దారులకు, ఈ రెండు ప్రదేశాల్లో ప్రజలకు ఈ రోడ్డు భద్రత నియమాల గురించి క్లుప్తంగా వివరించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ హెల్మెట్ వినియోగం, సీటుబెల్ట్ ప్రాధాన్యత, ఫస్ట్ ఎయిడ్ వినియోగం, డిఫెన్సివ్ డ్రైవింగ్ నియమాల గురించి కూలంకుషంగా వివరించారు. అంతే కాకుండా ప్రమాద బాధిత కుటుంబాలతో పరస్పర చర్చలు,అవగాహన కల్పించి, రోడ్డు భద్రత ప్రతిజ్ఞ చేయించారు. జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరు రోడ్డు భద్రతా నియమాలను తప్పనిసరిగా పాటించాలని, ట్రాఫిక్ నిబంధనలు గౌరవించి తమ ప్రాణ భద్రతతో పాటు ఇతరుల భద్రతకు కూడా సహకరించాలని జిల్లా ఎస్పీ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ అవగాహన కార్యక్రమంలో జిల్లా ఎస్పీ డా. జి.జానకి షర్మిలతో పాటు నిర్మల్ ఏఎస్పీ సాయి కిరణ్ , టౌన్ ఇన్స్పెక్టర్ నైలు, రూరల్ ఇన్స్పెక్టర్ కృష్ణ, ఎస్.బి. ఇన్స్పెక్టర్ సమ్మయ్య, రవాణా ఇన్స్పెక్టర్, ఎస్ఐలు, పోలీసు సిబ్బంది, వైద్యాధికారులు, గ్రామాధికారులు, గ్రామస్థులు, ఆటో డ్రైవర్లు, మిగతా వాహన దారులు, ప్రజలు పాల్గొన్నారు.

## వేద పండితులకు, సిబ్బందికి వస్త్ర పంపిణీ చేసిన మాజీ మార్కెట్ కమిటీ మాజీ సర్పంచ్ దంపతులు కల్వకుంట్ల రత్నాకుమారి నారాయణ







**ఖానాపూర్ జనవరి 13 (ప్రజా జ్యోతి) :** నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణంలోని శ్రీశ్రీశ్రీ లక్ష్మీ వెంకటేశ్వర దేవాలయంలో అత్యంత వైభవంగా గోదా రంగనాథుల వేద పండితులతో కళ్యాణం అత్యంత వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా మాజీ మార్కెట్ చైర్మన్ మాజీ సర్పంచ్ దంపతులు కల్వకుంట్ల రతకుమారి నారాయణలు వేద పండితులకు అర్చక సిబ్బంది బృందానికి నూతన వస్త్రాల బహుకరించారు ఇందులో వేద పండితులు అనువంశిక పూజారులు చక్రపాణి వాసుదేవా చార్యులు చక్రపాణి నరసింహమూర్తి నిమ్మగడ్డ సందీప్ శర్మ, వద్దిపర్తి వెంకటరమణాచార్యులు నాగరాజు శర్మ సహ అర్చకులు అమిత్, అజిత్ శర్మ లు నరసింహ స్వామి తో పాటు ఇతర ఆలయ సిబ్బందికి నూతన వస్త్రాలు బహుకరించారు అనంతరం వేద పండితులు కల్వకుంట్ల రత్నకుమారి నారాయణ దంపతులను ఆలయ కమిటీతో కలిసి సత్కరించి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్ష కార్యదర్శులుఅడ్డగట్ల రాజన్న నిమ్మల రమేష్ ఆత్మ కమిటీ చైర్మన్ తోట సత్యం మాజీ మున్సిపల్ చైర్మన్ అంకం రాజేందర్ హిందు ఉత్సవ సమితి అధ్యక్షులు మంత్రారాజ్యం సురేష్ మాజీ అధ్యక్షులు రాచమల్ల రాజశేఖర్ వ్యవస్థాపకులు అల్లాడి వెంకటేశ్వర్లు కాదార్ల గంగ నరసయ్య మాజీ దేవాదాయ శాఖ మంత్రి వ్యక్తిగత సహాయకులు వద్దేపల్లి కృష్ణం రాజు తుమ్మలపల్లి లక్ష్మణ్ వెన్నం అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# బెదిరిస్తే నిప్పైతే... కానీ అవినీతి పై గళాన్ని విప్పుతా

- నిత్యం సూర్యోదయం నుంచి అలుపెరుగని అవినీతితో యుద్ధం చేస్తా
- సామాన్యుల సమస్యలే నా సమస్యలుగా - కాలంలోని ఒడిదుడుకులు కాలాన్ని తట్టుకునే జర్నలిజమే నిజమైన జర్నలిజం
- అవినీతి అంతానికి కలంతోకొట్లాడే జర్నలిస్టులే సమాజానికి నిజమైన రక్షకులు







**ఆసిఫాబాద్, జనవరి 13 (ప్రజాజ్యోతి) :** అవినీతి పై,భూ కబ్జాలపై, నిజాలు వెలిక్కి తీసే పాత్రికేయులను బెదిరింపులు, అక్రమ కేసులేమి కొత్తేమి కాదన్నది గమనార్హం. నిజాన్ని నిర్భ యంగా రాయడమే పాత్రికేయుడు అవుతాడు. ఉన్నది లేనిది ఒకరికి బానిసలుగా... ఉండేవారంతా జర్నలిజంలో ఇప్పటికి పుట్ట లేదు.. జర్నలిస్ట్ అనే ప్రజల కష్టనష్టాల నుంచి పుట్టే ఆయుధం... ఆ ఆయుధాన్నీ సత్యానికి, ధర్మానికి, న్యాయానికి ఇతర సామాన్య లకు అండగా బరోసాన్ని ఇచ్చేది జర్నలిస్ట్ న్యాయం కోసం తిరిగితిరిగి అలసిపోయి ఉన్న హృదయానికి చివరికి గుర్తుకు వచ్చేది పాత్రికేయులే...అలాంటి న్యాయ బద్ధమైన వృత్తి ప్రజా సేవ జర్నలిజాన్ని భ్రష్టు పట్టించే వారున్నదన్నది.... బాధాకరం... లేరన్నది ఉన్నదానిలోనే వెతుకు లాటగా తెలియని రహస్యమే నిజాయితీగా తరతరాలుగా ఇదే వృత్తిని నమ్ముకుని కనీసం పూటకు తిండి, ఇల్లు లేని పాత్రికేయుల ఉన్నారు. వారిని ఎవరు పట్టించు కుంటారు. అర్హులైన వారికి ఇప్పటికి అక్రిడేషన్‌లు గడువులతోనే వారి ఆశలన్నీ,ఆవిరై నీరు గారుతుతున్నాయని, వర్కింగ్ జర్నలి స్టులు ఆవేదన చెందుతున్నారు. నిజం కోసం పోరాడే జర్నలిస్టులు, తక్షణ లాభాల కోసం కాకుండా చరిత్ర కోసం రాసే కథనాలే కాలా నికి నిలిచిపోతాయని మీడియా మేధావుల వ్యాఖ్యలు. జర్నలిజం అంటే కేవలం మైక్ పట్టుకుని ప్రశ్నలు వేయడం కాదు. అది ఒక యుద్ధం ఆయుధం కలరౌ లక్ష్యం నిజం అవ్వాలి.నిజం రాసే జర్నలి స్టులు ఎప్పుడూ సౌకర్యవంతమైన మార్గాన్ని ఎంచుకోరు వాళ్లు విమర్శలు, బెదిరింపులు, ఒత్తిళ్ల మధ్య నిలబడి నిజాన్ని బయటకు లాగుతారు.వారే పాత్రికేయులు తక్షణ లైక్స్, వ్యూస్, రేటింగ్స్ కోసం వాస్తవాలను అమ్ముకునే కాలంలో నిజం కోసం నిలబడే జర్నలిస్టులు ఒంటరిగా మారుతున్నారు. నలిగిపోతున్నారు. నిజాన్ని రాసిన వెంటనే ఫలితం కనిపించకపోవచ్చు కానీ అదే నిజం కాలక్రమేణా అగ్నిపర్వతంలా పేలుతుందని చరిత్ర చెబుతోందని గమనార్హం. కాలాన్ని తట్టుకునే జర్నలిజమే నిజమైన జర్నలిజం అన్న భావన నేడు మరింత బలపడుతోంద. భావన కలుగుతుంది. తాత్కాలిక సంచలనాలు మాయ మవుతాయౌనిజం మాత్రం శాశ్వతంగా నిలుస్తుందన్నది నిజమే ఈ జర్నలిజం...సమాజ హితం కోసం రాసే జర్నలిస్టులు మొదట శత్రువులను సంపాదిస్తారు. ప్రాణాలను సైతం అర్థమయ్యే రీతిలో కాకుండా అర్ధ మధ్య జీవి తంలో బతుకు తున్నారు. ఎవరెప్పుడు ఎటాక్ చేస్తారోనని... అనే బెదురు లేకుండా కానీ చివరికి ప్రజల విశ్వాసాన్ని గెలుచుకుం టారు. చరిత్రలోకి తొంగిచూస్తే ఎన్నో ఘనమైన కథనాలు మొదట వివాదాలుగా మారినా, తరువాత సత్యంగా నిలిచాయి. నిజం రాసిన జర్నలిస్టులను అప్పట్లో ద్రోహులుగా చిత్రీకరించినట్లు సమాచారం. కానీ కాలమే వారిని నిజాయితీ గల యోధులుగా నిలబెట్టిందనేది సత్యం..నేడు తక్షణ లాభాల కోసం వాస్తవాలను వక్రీకరించే జర్నలిజం మీడియా విశ్వసనీయతను సమాధి చేస్తోందని నిపుణుల ఘాటు హెచ్చరిక...జర్నలిస్టు పని ఎవరికో నచ్చేలా రాయడం కాదు సమాజానికి అవసరమైన నిజాన్ని నిర్భయంగా చెప్పడమే నిజాన్ని దాచడం జర్నలిజం కాదు. భయపడి మౌనం వహిం చడం జర్నలిస్టు ధర్మానికి ద్రోహం కాలమే ప్రతి కథనానికి న్యాయస్థానం నిజాన్ని రాసిన వారి పక్షానే చివరి తీర్పు వెలువడుతుందని విశ్లేషకుల అభిప్రాయం సోషల్ మీడియా యుగంలో తక్షణ వార్తల మోత పెరిగినప్పటికీ లోతైన పరిశోధనాత్మక జర్నలిజం అవసరం మరింత పెరిగింది.నిజాయితీతో రాసే ఒక్క కథనం వెయ్యి తప్పుడు వార్తలకన్నా శక్తి వంతమని మీడియా మేధావుల వ్యాఖ్య ప్రజాస్వామ్యం లో జర్నలిజం ఒక కాపలాదారుడు.ఆ కాపలాదారి నిద్రపోతే వ్యవస్థ కూలిపోతుందనే హెచ్చరిక .కాలాన్ని తట్టుకుని నిలిచే కథనాలే జర్నలిస్టుకు నిజమైన గుర్తింపు, చరిత్రలో స్థానం కల్పిస్తాయి.తాత్కాలికంగా మౌనంగా ఉన్న నిజం కాలక్రమేణా ఉరుముల్లా గర్జించి అబద్ధాలను తుడిచివేస్తుంది. కలంతో కొట్లాడే జర్నలిస్టులు, రిపోర్టర్లు ఎప్పటికీ వెనక్కి తగ్గరౌ ఎందుకంటే వారి పోరాటం వ్యక్తుల కోసం కాదు, సమాజం కోసం ముగింపు...నిజాన్ని రాసినప్పుడు వెంటనే ఫలితం రాకపోవచ్చు. అపహాస్యం, ఒత్తిడి, ఒంటరితనం ఎదురవవచ్చు.కానీ కాలమే జర్నలిస్టు పనికి మీడియా సాక్షి...కాలాన్ని తట్టుకుని నిలిచే జర్నలిజమే నిజమైన జర్నలిజం.నిజం చివరకు గెలుస్తుంది -- ఇది చరిత్ర రాసిన తీర్పు అని పాత్రికేయులు ధైర్యంగా ముందుకు వెల్లండి దేశాన్ని మార్చేద్దం... జర్నలిజం విలువలను కాపాడుకుందాం!.

# గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి కేంద్ర ప్రభుత్వ లక్ష్యం

## బిజెపి జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్



**మంచిర్యాల, 13,జనవరి (ప్రజా జ్యోతి) :** గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి కేంద్ర ప్రభుత్వ లక్ష్యమని అందుకు అనుగుణంగానే విబి వీరాంజీ బిల్లు పెట్టారని బిజెపి మంచిర్యాల జిల్లా అధ్యక్షులు వెంకటేశ్వర గౌడ్ తెలిపారు. పట్టణ బిజెపి కార్యాలయంలో పట్టణ అధ్యక్షులు అధ్యక్షతన ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ప్రతి పేదవాడికి ఉపాధి కల్పించాలి, వారి గౌరవం దక్కాలి, గేదలు గిరిజనులు వెనుకబడిన తరగతులకు ఉపాధి లభించేలా ఈ చట్టాన్ని తీసుకువచ్చారన్నారు. వికసిద్భారత్ 2047 జాతీయ దర్శనికతకు అనుగుణంగా గ్రామీణ అభివృద్ధికి కొత్త ప్రేమ వర్క్ సిద్ధం చేయడానికి సిద్ధం చేయడమైందని, ఈ చట్టం మహాత్మా గాంధీ ఆదర్శాలకు అనుగుణంగా ఉందన్నారు. ఇంకా రామరాజ్య స్థాపనకు మార్గం చేస్తుందని ఆయన అన్నారు. కాబట్టి ప్రజలకు వందరోజుల ఉపాధి నుంచి 125 రోజులకు పెంచి పేద ప్రజలకు మేలు చేస్తుందని, ఎస్సీ, ఎస్టీలకు అడవి ప్రాంతంలో మరో మరిన్ని రోజులు ఈ చట్టం ద్వారా ఉపాధి హామీ లభిస్తుందని, వ్యవసాయదారులకు ఈ చట్టాన్ని అనుసంధానం చేయడం ద్వారా వ్యవసాయం సుగుమం కాబోతుందన్నారు. కాబట్టి ప్రజలు కాంగ్రెస్ పార్టీ చేస్తున్న ప్రచారాన్ని నమ్మకుండా దేశ అభివృద్ధికి సహకరించాలని ఆయన కోరారు. ఈ సమావేశం పట్టణ బీజేపీ అధ్యక్షులు తుమ్మ శ్రీపాల్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు రాపర్తి వెంకటేశ్వర్ ,కొండపాక చారి , తలారి రాజయ్య , మాణిక్ రౌత్ శంకర్ ,తగరం మధు రాజు గారు, అడప శ్రీనివాస్ , దుర్గ ప్రసాద్ , ముత్యాల శ్రావణి , ఎడ్ల స్వరూప , నటరాజ్ , చెన్న శ్రీకాంత్ ,సాయి కృష్ణ, వెంకన్న, ప్రశాంత్, తదితర బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజల గొంతుక.. ప్రజా జ్యోతి

- ప్రజల కన్నీరుని తుడిచే కర్చీఫ్ ప్రజా జ్యోతి
- ఈ ప్రాంత సమస్యలపై అలుపు లేని పోరాటం చేస్తున్న పత్రిక
- అవినీతి అంతం ప్రజా జ్యోతి పంతం
- సమాజ సమస్యల పరిష్కారంలో ముందుండే పత్రిక
- భవిష్యత్తులో మరింత ఉన్నత శిఖరాలను అందుకోవాలి
- ప్రజా జ్యోతికి ఎప్పుడు ప్రజల ప్రశంసలే
- బోథ్ శాసనసభ్యులు అనిల్ జాదవ్



**బోథ్, జనవరి 13 (ప్రజాజ్యోతి) :** బోథ్ మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మంగళవారం శాసనసభ్యులు అనిల్ జాదవ్ ప్రజా జ్యోతి జాతీయ దినపత్రిక కాల సూచిని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ ప్రాంత సమస్యలపై నిరంతరం నిజాయితీ నికార్సుగా పోరాటం చేస్తున్న పత్రిక ప్రజా జ్యోతి అని కొనియాడారు. అలాగే సమాజ సమస్యలకు పలు పరిష్కారాలు సమాధానపరచడంలో ముందుంటుందని తెలిపారు. ప్రజల ఆశాజ్యోతి గొంతుకగా ప్రజా జ్యోతి ఎప్పుడు నిలిచే ఉంటుందని చెప్పారు. భవిష్యత్తులో ప్రజల పరిష్కారంలో మరింతగా ముందుకు సాగి ఉన్నత శిఖరాలను అందుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అదిలాబాద్ బ్యూరో, ధ్యాగల శంకర్, పత్రికా నియోజకవర్గ ప్రతినిధి షేక్ అలీ, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## శ్యామనాయక్ తండా

- తాండ్ర నూతన గ్రామ పంచాయతీ కార్యాలయ ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఖానాపూర్ ఎమ్మెల్యే బొజ్జు పటేల్
- 40 లక్షల రూపాయలతో గ్రామపంచాయతీ భావనల ప్రారంభం
- ముఖ్యఅతిథులుగా హాజరైన నిర్మల్, ఆదిలాబాద్ జిల్లా డీసీసీ అధ్యక్షులు





**ఖానాపూర్ జనవరి 13( ప్రజా జ్యోతి) :** ఖానాపూర్ నియోజకవర్గంలోని ఉట్నూర్ మండలంలోని శ్యామనాయక్ తండా ఖానాపూర్ నియోజకవర్గంలోని తాండ్ర గ్రామాల నూతన గ్రామ పంచాయతీ భవనాల ప్రారంభోత్సవంలో పాల్గొన్నా నిర్మల్ జిల్లా డీసీసీ అధ్యక్షులు ఖానాపూర్ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ ఆదిలాబాద్ జిల్లా డీసీసీ అధ్యక్షులు నరేష్ జాదవ్ రూ 40 లక్షల వ్యయంతో నిర్మించిన ఈ కార్యాలయాలను టెంకాయ కొట్టి ప్రారంభించిన ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వంలో గ్రామాలు అబివృద్ధి దిశగా ముందుకు సాగుతున్నాయ్ అని, ప్రజలు ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పతకాలు, అభివృద్ధిని గుర్తించి సహకరించాలని, గ్రామాల్లోని సమస్యలు తెలుసుకున్న ఎమ్మెల్యే త్వరతిగతిన పూర్తి చేస్తామని, వేసవి కాలంలో అవసరం ఉన్న ప్రతి చోట బోర్ వెల్స్ వేస్తాం అని, అర్హులైన లబ్ధిదారులకు ప్రతి ఒక్కరికి రెండవ విడతలో ఇందిరమ్మ ఇండ్ల మంజూరు చేస్తామని, సీసీ రోడ్స్, డ్రైనేజీ పనులు తీసుకొస్తామని, అన్ని విధాలుగా గ్రామాల అబివృద్ధి మా లక్ష్యమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, గ్రామస్తులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పరందోలి జంగుబాయి దేవతకు కుటుంబ సమేతంగా ప్రత్యేక పూజలు నిర్వహించిన వెడ్మ ద్రుపద బొజ్జు పటేల్





**ఖానాపూర్ జనవరి 13 (ప్రజా జ్యోతి) :** ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు నిర్మల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆదివాసి పోరు బిడ్డ బొజ్జు పటేల్ తమ కుటుంబ సభ్యుల తోటి కలిసి ఆసిఫాబాద్ కెరమెరి మండలం పరందోలిలో జంగుబాయి దేవతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రతి ఎట ఆదివాసీలు పుష్య మాసంలో ఆదివాసీల ఆరాధ్య దైవం జంగుబాయి దేవతను కొలుస్తూ కోరికలు కోరుకుంటూ, మొక్కలు చెల్లించుకుంటారు . ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ మాట్లాడుతూ కలాం ఆధునికత రంగంలో ఎంత ఎదిగిన మన పూర్వ సంప్రదాయాలను మర్చిపోకుండా వాటిని పాటిస్తూ ప్రకృతి దేవతలను కొలవడం ఆదివాసీల సంప్రదాయం అని, రాబోయే తరాలు వాటిని పాటిస్తూ ఆదివాసీ యువత వాటిని గౌరవచినాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు , పలువురు నాయకులు, సన్నిహితులు, తదితరులు పాల్గొన్నారు.


## సప్తం మహోత్సవలు ప్రారంభం



**సారంగాపూర్, జనవరి 13, ప్రజా జ్యోతి :** మండల కేంద్రంలో సప్త మహోత్సవాలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా రెడ్డి సంఘం ఆధ్వర్యంలో నాగరాణి హరికథ బృందం భక్తి గీతాలు, ప్రవచనాలు నిర్వహిస్తున్నారు. వారం రోజులపాటు ఈ కార్యక్రమం ఉంటుందని భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి విజయవంతం చేయాలని సుధా పండితులు, అన్వేష చారి, శ్రీనివాస్ శర్మ అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కూనేరు భూమన్న, ఉప సర్పంచ్ అయిర కృష్ణ రెడ్డి, లక్ష్మారెడ్డి, లింగారెడ్డి, గోవర్ధన్, రమణ తదితర గ్రామస్తులు పాల్గొన్నారు.

## గడలపల్లి పహండి కుప్పర్ లింగో జాతర పోస్టర్ ఆవిష్కరణ

ఈనెల 16 నుండి జాతర సంబరాలు 18 వరకు



**ఆసిఫాబాద్, జనవరి 13 (ప్రజాజ్యోతి):** తిర్యాని మండలం గడలపల్లి గ్రామపంచాయతీలో గల పవన్ మడుగు పుణ్యక్షేత్రంలో గిరిజనులు నిర్వహించే పహండి కుప్పర్ లింగో జాతర జాతరకు సంబంధించిన పోస్టర్లను కన్నేపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ తుంరం మానుకు, రాజ్ గోండ్ సేవా సమితి మండల అధ్యక్షుడు కుడ్మేత అర్జున్ పివిటి ప్రధాన కార్యదర్శి చాహకటి వెంకటేష్,గ్రామ పటేల్ వెడ్మ శంకర్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈనెల 16 నుండి జాతర సంబరాలు 18 వరకు జరగనున్నట్లు తెలిపారు.జాతర సందర్భంగా క్రీడా పోటీలను నిర్వహిస్తున్నట్ల నిర్వాహకులు తెలిపారు. అధిక సంఖ్యలో అధిక సంఖ్యలో భక్తజనం హాజరై జాతరను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. తదితరులు పాల్గొన్నారు.

## భూనిర్వాసితులకు ఇండ్ల స్థలాల పట్టాల పంపిణీ

### - ఎంపీ డా. మల్లు రవి, ఎమ్మెల్యే మేఘారెడ్డి, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

వనపర్తి ప్రతినిధి, జనవరి 13 (ప్రజా జ్యోతి): పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు నిర్మాణంలో ముంపునకు గురైన కొంకలపల్లి గ్రామ నిర్వాసితులకు నాగర్కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లురవి, వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి ఇండ్ల స్థలాల పట్టాలను పంపిణీ చేశారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని చాంబర్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కొంకలపల్లి గ్రామానికి చెందిన 35 మంది భూ నిర్వాసితులకు 250 గజాల వైశాల్యం గల ఇంటి స్థలం పట్టాలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు



ద్వారా వనపర్తి నియోజకవర్గంలోని పలు గ్రామాల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారే తప్ప ప్రాజెక్టు నిర్మాణం ద్వారా వనపర్తి నియోజకవర్గం అందక పోవడం దురదృష్టకరమన్నారు. కేవలం కమిషన్ల కోసం ప్రాజెక్టు నిర్మాణం చేపట్టి అందినంత దోచుకున్నారే తప్ప భూములు కోల్పోయిన ఆయా గ్రామాల ప్రజల గోడును పట్టించుకోలేదని వారు విమర్శించారు. ఉన్న ఇంటిని కోల్పోయి బ్రతుకుతెరువు చేస్తున్న వ్యవసాయ పొలాలను కోల్పోయి బతుకు దీనంగా ఉన్న ఆయా గ్రామాల ప్రజలు 10 సంవత్సరాలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారని, అందులో కొందరు మృత్యువాత పడ్డారని అలాంటి వారిని కూడా పట్టించుకోని గత పాలకులు నేడు ప్రగల్బాలు పలకడం విడ్డూరమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన వెంటనే, ప్రాజెక్టు నిర్మాణంలో భూములు కోల్పోయిన రైతన్నలకు నష్టపరిహారం, ఇండ్లు కోల్పోయిన వారికి సైతం ఇంటి స్థానం పట్టాలు అందజేసి ఆదుకుంటుందని వారు పేర్కొన్నారు. ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు ఆ గ్రామాల ప్రజలకు అండగా ఉంటామని వారు భరోసా కల్పించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రేణుకా బాల్ నాగయ్య నాయకులు మాండ్ల కురుమయ్య చరణ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అన్ని వర్గాల అభ్యున్నతికి కట్టుబడి ఉన్నాం : ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

మహబూబ్‌నగర్, జనవరి 13 ( ప్రజా జ్యోతి బ్యూరో ) అన్ని వర్గాల ప్రజల సంక్షేమం, అభ్యున్నతే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. అభివృద్ధి కార్యక్రమాల అమలులో ఎలాంటి వివక్షకు తావు లేకుండా సమాన న్యాయం చేకూర్చేలా ప్రభుత్వం కృషి చేస్తోందని ఆయన పేర్కొన్నారు. ముడా నిధులు రూ.35 లక్షల వ్యయంతో మహబూబ్‌నగర్ నగరంలోని





తెలంగాణ చౌరస్తా వద్ద గల గణేష్ భవన్‌లో ఏర్పాటు చేసిన గ్రిల్స్‌ను ఎమ్మెల్యే ప్రారంభించగా, ఎర్రగుంట సాయి బాబా దేవాలయం సమీపంలో మల్టీ పర్పస్ షెడ్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అలాగే కోయిల్‌కొండ ఎక్స్ రోడ్ సమీపంలో రూ.10 లక్షల ముడా నిధులతో ముదిరాజ్ సంఘం భవన నిర్మాణానికి కూడా శంకుస్థాపన చేశారు. ఈ పనుల ద్వారా ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలు మరింత మెరుగుపడతాయని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమాల్లో ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, సత్తూర్ చంద్రకుమార్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎన్ పి వెంకటేష్, శాంతన్న యాదవ్, శ్రీనివాస్ యాదవ్, ప్రవీణ్ కుమార్, చందు యాదవ్, విశ్వ హిందూ పరిషత్ జిల్లా అధ్యక్షులు యాది రెడ్డి, గణేష్ ఉత్సవ సమితి కార్యదర్శి బాలయ్య, లక్ష్మణ్, విగ్నేష్ కాంత్, హనుమంతు, శ్రీశైలం, దయానంద్, శంకర్, లక్ష్మణ్ రావు, అర్షద్, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఖాజీపూర్ గ్రామంలో వాహనదారులకు రోడ్డు భద్రతపై అవగాహన సదస్సు:ఏఎస్ఐ బాలయ్య

### రోడ్డు భద్రత నియమాలు పాటిస్తేనే ప్రాణ రక్షణ సాధ్యమవుతుంది:ఖాజీపూర్ సర్పంచ్ యం.సాయప్ప

నారాయణపేట జిల్లా మద్దూర్ మండల పరిధిలోని ఖాజీపూర్ గ్రామంలో ఏఎస్ఐ బాలయ్య ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది వాహనదారులకు రోడ్డు భద్రత నియమాలపై విస్తృత అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఏఎస్ఐ బాలయ్య మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి వాహనదారుడు బాధ్యతగా వ్యవహ



రించాలని సూచించారు.ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి,నాలుగు చక్రాల వాహనదారులు సీట్‌బెల్ట్ తప్పనిసరిగా వినియోగించాలన్నారు.అధిక వేగంతో వాహనాలు నడపరాదు,మద్యం సేవించి వాహనం నడపడం,మొబైల్ ఫోన్ వినియోగం వంటి నిర్లక్ష్య చర్యల వల్లే ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు.ట్రాఫిక్ నియమాలను ఉల్లంఘిస్తే చట్టప్రకారం కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.రోడ్డు భద్రత నియమాలు పాటించడం వల్లే ప్రాణ రక్షణ సాధ్యమవుతుందని, ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా సహకరించి రోడ్డు ప్రమాదాల సంఖ్యను తగ్గించేందుకు తోడ్పడాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఖాజీపూర్ సర్పంచ్ యం.సాయప్ప,ఉప సర్పంచ్ బీమమ్మ,సి.చంద్రప్ప,గోవిందు,లాలప్ప, బీములు,బి.కాశప్ప, పి. కృష్ణ, శివకుమార్, గ్రామ యువకులు, పెద్దలు, పోలీస్ సిబ్బంది, వాహనదారులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించిన జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి

మహబూబ్‌నగర్, జనవరి 13 ( ప్రజా జ్యోతి బ్యూరో ) ఈ నెల 17న రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి మహబూబ్‌నగర్ జిల్లాకు రానున్న నేపథ్యంలో, జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి మంగళవారం ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. జడ్చర్ల మండలం చిట్టబోయినపల్లి గ్రామ పరిధిలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ రెసిడెన్షియల్ బాలికల పాఠశాల సమీపంలో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్‌ను కలెక్టర్ సందర్శించి, అక్కడ జరుగుతున్న ఏర్పాట్లను పరిశీలించారు. ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా ఎలాంటి లోటుపాట్లు లేకుండా అన్ని ఏర్పాట్లు పక్కాగా చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అనంతరం తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల పరిధిలో ప్రతిపాదిత ఐఐటి నిర్మాణానికి ముఖ్యమంత్రి భూమి పూజ చేయనున్న స్థలాన్ని కలెక్టర్ పరిశీలించారు. పనులు సమయానుకూలంగా, సక్రమంగా



పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

తదుపరి మహబూబ్‌నగర్ పట్టణంలోని ఎంవీఎస్ డిగ్రీ కళాశాలను కలెక్టర్ సందర్శించి, అక్కడ నిర్వహించనున్న ముఖ్యమంత్రి పబ్లిక్ మీటింగ్‌కు సంబంధించిన సభా ఏర్పాట్లను సంబంధిత అధికారులతో కలిసి సమీక్షించారు. సభ నిర్వహణ, భద్రతా ఏర్పాట్లు, ట్రాఫిక్ నియంత్రణ, ప్రజలకు అవసరమైన మౌలిక సౌకర్యాలు వంటి అంశాలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుని సమన్వయంతో పనిచేయాలని అధికారులను ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, అదనపు ఎస్పీ ఎన్.బి. రత్నం, డీఎస్పీ వెంకటేశ్వర్లు, జిల్లా విద్యాశాఖ అధికారి ప్రవీణ్ కుమార్, మున్సిపల్ కమిషనర్ టి. ప్రవీణ్ కుమార్, టిడబ్ల్యూఐడీసీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ రామచందర్, అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ నరసింహ రెడ్డి, మహబూబ్‌నగర్ అర్బన్, రూరల్ తహసిల్దార్లు తదితర శాఖల అధికారులు జిల్లా కలెక్టర్ వెంట పాల్గొన్నారు.

# పాలమూరును మోసం చేసిన ద్రోహులు కల్వకుంట్ల కుటుంబం

### - కేటీఆర్ సభ అభివృద్ధి కోసం కాదు... ప్రజల జ్ఞాపకశక్తిని అవమానించేందుకే : ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

మహబూబ్‌నగర్, జనవరి 13 ( ప్రజా జ్యోతి బ్యూరో ) మహబూబ్‌నగర్‌లో సోమ వారం జరిగిన కేటీఆర్ మీటింగ్ అభివృద్ధిపై చర్చించేందుకు కాదు, పాలమూరు ప్రజల సహనాన్ని పరీక్షించి, వారి జ్ఞాపకశక్తిని తక్కువ చేసి మాట్లాడేందుకు నిర్వహించిన సభగా మారిందని పెరగడం పాలకుల నిర్లక్ష్యానికి నిదర్శనమని అన్నారు. ఇది అనుకోని తప్పు కాదు, పూర్తిగా తెలిసే చేసిన తీరని ద్రోహమని పేర్కొన్నారు. 2009లో టీఆర్ఎస్‌కు 10 శాతం కూడా ఓటింగ్ లేని పరిస్థితిలో తెలంగాణ ఉద్యమం నిలబడాలనే ఉద్దేశంతో కేసీఆర్‌ను పట్టుకునే చిత్తశుద్ధి అప్పుడే ఉంటే వర్షాకాలంలో వృథా నీటితో ఉమ్మడి మహబూబ్‌నగర్ సస్యశ్యామలమయ్యేదని అన్నారు. కనీసం 70 టీఎంసీల నీరు రైతులకు దక్కేదని చెప్పారు. ఐదేళ్లు ఎంపీగా ఉండి మహబూబ్‌నగర్‌కు ఐదు సార్లు కూడా రాని వారిని చేస్తున్నామని తెలిపారు. పార్లమెంటు ఎన్నికల్లో మహబూబ్‌నగర్ పట్టణంలో బీఆర్ఎస్‌కు కేవలం 5571 ఓట్లు వచ్చాయని, గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు అద్భుత ఫలితాలు వచ్చాయని పేర్కొన్నారు. రాబోయే కార్పొరేషన్






మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. మహబూబ్‌నగర్ నగరంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన ఘాటుగా వ్యాఖ్యానించారు.
తెలిసి కొన్ని, తెలియక కొన్ని, రాసిచ్చినవి కొన్ని మాట్లాడి వెళ్లడమే కాకుండా, ప్రజలను మళ్లీ మభ్యపెట్టే ప్రయత్నం బహిరంగంగానే జరిగిందని ఆరోపించారు. కేసీఆర్, కేటీఆర్‌లను మాత్రమే కాదు, మొత్తం కల్వకుంట్ల కుటుంబాన్నే పాలమూరు ప్రజలు ద్రోహులుగా చూస్తున్నారని స్పష్టం చేశారు. పదేళ్ల పాలనపై విసుగుచెంది ప్రజలు ప్రజా ప్రభుత్వానికి పట్టం కట్టారని గుర్తు చేశారు.
మహబూబ్‌నగర్‌ను ఓటు బ్యాంక్‌గా మాత్రమే చూసి, అవసరం తీరిన తర్వాత విస్మరించే ధోరణితోనే బీఆర్ఎస్ పాలన సాగిందని విమర్శించారు. పాలమూరు వలసలకు చిరునామాగా మారడం, పేదరికం, నిరుద్యోగం, విద్యలో వెనుకబాటుతనం మహబూబ్‌నగర్ నుంచే ఎంపీగా గెలిపించామని గుర్తుచేశారు. కానీ ముఖ్యమంత్రి అయ్యాక మహబూబ్‌నగర్‌ను పక్కన పెట్టి, నిధులు ఇవ్వకుండా రాజకీయంగా శిక్షించారని ఆరోపించారు. అభివృద్ధికి దూరంగా ఉంచి, ఇప్పుడు మళ్లీ ఉపన్యాసాలు ఇవ్వడం సిగ్గుచేటని వ్యాఖ్యానించారు. జూరాల నీటిపై మాయమాటలు చెప్పి, వాస్తవంగా పాలమూరు, రంగారెడ్డి ప్రాజెక్టును శ్రీశైలానికి తరలించింది ఎవరో చెప్పాలని ప్రశ్నించారు. కృష్ణా జలాలను జగన్ మోహన్ రెడ్డికి కట్టబెట్టిన అంశంపై అసెంబ్లీలో ప్రశ్నిస్తే సమాధానం చెప్పేందుకు ఒక్కరూ ముందుకు రాకపోవడమే వారి పాలనకు తుది సర్టిఫికెట్ అని అన్నారు.
ఉమ్మడి జిల్లాకు చెందిన బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యేలు, మంత్రులు ఒక్కరూ కేసీఆర్‌ను ప్రశ్నించలేదని, పదవుల కోసం మౌనంగా ఉన్నారని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. తాను బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడిగా ఉన్నప్పుడు కేటీఆర్‌ను మహబూబ్‌నగర్‌కు తీసుకొచ్చి ప్రజల సమస్యలు వివరించినప్పటికీ, జూరాల నీటిని ఒడిసి ప్రజలు లెక్కల్లో పెట్టడం లేదని ఎద్దేవా చేశారు. సిరిసిల్ల, మెదక్, గజ్వేల్‌లను సొంత జిల్లాల్లా చూసి, పాలమూరును కావాలని మోసం చేశారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే నారాయణపేట, మక్తల్, కొడంగల్ ఎత్తిపోతల పథకాలకు అనుమతులు మంజూరు చేసి రైతుల పట్ల నిజమైన మమకారాన్ని చేతల ద్వారా చూపించామని తెలిపారు. మాటలు కాదు, పనులే మా సమాధానమని స్పష్టం చేశారు. కేసీఆర్ ప్రతిపక్షంలోకి వెళ్లిన తర్వాత రెండు సంవత్సరాల్లో అసెంబ్లీకి రెండుసార్లే వచ్చారని, అప్పుడు కూడా 20 నిమిషాలు కూర్చోలేకపోయారని విమర్శించారు. మహబూబ్‌నగర్ జిల్లా రూపురేఖలు తప్పకుండా మారబోతున్నాయని చెబుతూ, పాలమూరు యూనివర్సిటీలో లా, ఇంజినీరింగ్ కళాశాలలతో పాటు ట్రిపుల్ ఐటీ వంటి కీలక విద్యాసంస్థలను తీసుకువచ్చామని, ఇంకా మరిన్ని రాబోతున్నాయని వెల్లడించారు. నగర నడిబొడ్డున స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్లు, విజ్ఞాన కేంద్రాలు ఏర్పాటు ఎన్నికల్లో 50 స్థానాలకు పైగా కాంగ్రెస్ అఖండ విజయం సాధిస్తుందని, బీఆర్ఎస్ ఐదు స్థానాలకే పరిమితం అవుతుందని ధీమా వ్యక్తం చేశారు. రెండు సంవత్సరాల్లో రూ.2000 కోట్లతో మహబూబ్‌నగర్ అభివృద్ధికి చేయూత ఇచ్చిన ప్రభుత్వం, హైదరాబాద్, వరంగల్ తర్వాత గొప్ప మహానగరంగా మహబూబ్‌నగర్‌ను తీర్చిదిద్దడమే లక్ష్యమని అన్నారు. ప్రజలు ఇక మాటలు కాదు, అభివృద్ధినే నమ్ముతారని స్పష్టం చేశారు.
ఈ సమావేశంలో రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఓబేదుల్లా కొత్వాల్, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ బెక్కెరి అనిత మధుసూదన్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మారేపల్లి సురేందర్ రెడ్డి, సిజే బెనహర్, డీసీసీ ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

## మక్తల్ మున్సిపాలిటీ కార్యాలయంలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

### -రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో అధికారులు సమన్వయంతో పని చేయాలి: కలెక్టర్ సిక్తా పట్నాయక్

మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి, జనవరి 13 (ప్రజా జ్యోతి): రాబోయే మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో మక్తల్ మున్సిపాలిటీని మంగళవారం ఉదయం జిల్లా



కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆకస్మిక తనిఖీ చేశారు. త్వరలో జరుగనున్న మున్సిపల్ ఎన్నికల ప్రక్రియకు ఇప్పటివరకు కొనసాగుతున్నటువంటి వివిధ రకాల ఏర్పాట్లపై మున్సిపల్ కమిషనర్ ను అడిగి తెలుసుకున్నారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల నిర్వహణలో ఎలాంటి అవకతవకలు జరగకుండా పగడ్బందీగా నిర్వహించేందుకు మక్తల్ తాసిల్దార్ సతీష్ కుమార్, ఎంపీడీవో రమేష్,మున్సిపల్ కమిషనర్ శ్రీరాములు ముగ్గురు అధికారులు ఎన్నికల పనులను సమర్థవంతంగా సమన్వయంతో కలిసి పని చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులతో అన్నారు. బ్యాలెట్ పేపర్ తో మున్సిపల్ ఎన్నికలు జరుగుతున్నందున బ్యాలెట్ బాక్స్ లను సిద్ధంగా ఉంచుకోవాలని ఇటీవల సర్పంచ్ ఎన్నికలు నిర్వహించిన పంచాయతీరాజ్ డిపార్ట్మెంట్ ఎంపీడీవో దగ్గర పోలింగ్ బాక్సులు ఉన్నాయని వాటిని మున్సిపల్ కమిషనర్ సేకరించి పెట్టుకోవాలని మక్తల్ మున్సిపాలిటీలో ఉన్న 16 వార్డులకు సంబంధించిన ఓటర్ లిస్ట్ ను మున్సిపాలిటీలో ఉన్న ఓటర్లు పోలింగ్ స్టేషన్ ల పరిస్థితి 38 పోలింగ్ స్టేషన్స్ 4 రూట్స్ ,వార్డ్స్ 16 ,మొత్తం ఓటర్స్ 23,345 పోలింగ్ అధికారులు అవసరం ఉంటుంది ఒక్క పోలింగ్ లో ఎంత మంది ఓటర్స్ ఉన్నారు. బ్యాలెట్ బాక్స్ ల అవసరం పై మున్సిపల్ కమిషనర్ ద్వారా తెలుసుకున్నారు. బ్యాలెట్ బాక్స్ ల భద్ర పరిచే విషయంలో జాగ్రత్తలు పాటించాలని జూనియర్ కళాశాల ప్రాంగణంలోనే ఓ ప్రత్యేక గదిలో భద్రపరచడం జరుగుతుందని కమిషనర్ కలెక్టర్ కు తెలిపారు. కౌంటింగ్ కేంద్రం కూడా కళాశాలలో ఉంటుందని కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చారు. పోలింగ్ సామాగ్రిని కళాశాల మైదానం లోనే పోలింగ్ అధికారులకు పంపిణి చేయడం జరుగుతోందన్నారు. నోటిఫికేషన్ పేపర్లను పోటీ చేసే అభ్యర్థులకు ఇవ్వడానికి సిద్ధంగా ఉంచుకోవాలని అధికారులతో కలెక్టర్ సిక్తాపట్నాయక్ చర్చించారు. ఈ సమావేశంలో మక్తల్ మున్సిపల్ కమిషనర్, మక్తల్ తహసీల్దార్, మక్తల్ ఎంపీడీఓ సిబ్బంది పాల్గొన్నారు.

## కోట్ల నిధులతో మక్తల్ నియోజకవర్గ అభివృద్ధి

మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి, జనవరి 13 (ప్రజా జ్యోతి): రాష్ట్రంలో అన్ని విధాలుగా అభివృద్ధి చెందిన ఐదు నియోజకవర్గాల సరసన మక్తల్ నియోజకవర్గాన్ని నిధులు తీసుకొచ్చానని వాటితో మూడు మున్సిపాలిటీలు 136 గ్రామ పంచాయతీలో ప్రజల మౌలిక వసతులు తాగునీరు,వైద్యం,విద్య,సాగునీరు,కార్పొరేట్ స్థాయిలో చదువు తన రెండేళ్ల కాళ్ల పరిమితిలో అభివృద్ధి పరిచే పనులతో తీర్చిదిద్దడమే తన లక్ష్యమని రాష్ట్ర పశుసంవర్ధక మత్స్య క్రీడల యువజన శాఖ మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. అంతకుముందు క్యాంప్ కార్యాలయంలో మండలంలోని 51 మందికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు చేశారు. నియోజకవర్గంలో దాదాపు రెండున్నర కోట్లతో డ్రైనేజీ కాల్వకు భూమి పూజ చేసి దాదాపు 7 వార్డులలో మిషన్ భగీరథ తాగునీటి పైప్లైన్ కు భూమి పూజలు చేశారు. పట్టణంలో తను పుట్టిన వార్డులో ఏర్పాటుచేసిన కార్నర్ సమావేశానికి ఆ ఏరియాలోని నివసించిన మహిళలు యువతి యువకులతో వావి వరసలతో పిలుస్తూ ఆనందం వ్యక్తపుచ్చారు. ఒకప్పుడు సర్పంచ్ టికెట్,జెడ్పిటిసి, ఎమ్మెల్యే టికెట్ కోసం ఎదిరి చూసే స్థాయి నుండి కాంగ్రెస్ పార్టీలో ఎమ్మెల్యేలకు,అన్ని విభాగాల పోటి చేసే అభ్యర్థులకు టికెట్లు,బి ఫామ్స్ ఇచ్చే స్థాయి నాయకునిగా ఎదిగిన ఈ ప్రాంతానికి నేను మీ అందరి బిడ్డ శ్రీహరి నేనని భావోద్వేగంతో అన్నారు. రాష్ట్ర బార్డర్లో కర్ణాటకకు చివరిగా ఉన్న మక్తల్ నియోజకవర్గ అభివృద్ధి నోచుకోక పోవడానికి ఇక్కడ ప్రాతినిధ్యం వహిస్తున్న నాయకుల నిర్లక్ష్యం వల్లనే మక్తల్ వెనుకబడి వెనకబడిపోయిందని నియోజకవర్గం నాయకునిగా





అభివృద్ధిపై తనకు క్షుణ్ణంగా తెలుసని ఆ విధంగానే కాంగ్రెస్ పార్టీలో తను క్రమశిక్షణ పార్టీకి కట్టుబడి ఉన్న నాయకునిగా రాష్ట్రంలో ఏ ఎమ్మెల్యే కూడా తీసుకురాని నిధులు ముఖ్యమంత్రితో కొట్లాడి తీసుకొచ్చేంత సాయికి ఎదిగానని మంత్రి అన్నారు.రాష్ట్రంలో ఏ పథకం ప్రారంభించిన కూడా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వాల నిదులతో సమన్వయంతో పనులు కొనసాగుతుందని ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన అమృత్ జల్ 2 పథకంలో కోటిన్నర నిధులు ఇచ్చిందని మిగత మూడు కోట్ల రూపాయలను రాష్ట్ర ప్రభుత్వం భరిస్తూ నియోజకవర్గంలోని మూడు మున్సిపాలిటీలో వేసవికాలంలో సైతం ప్రజలకు తాగునీటికి కష్టపడకుండా పథకాన్ని అమలు చేస్తున్నామన్నారు. దీనితోపాటు గత ప్రభుత్వం మిషన్ భగీరథ పథకాన్ని అర కోరా పనులు చేసి పథకం పూర్తయిందని నిధులను దుర్వినియోగం చేశారని కానీ తమ ప్రభుత్వం హయాంలో నియోజకవర్గంలో 136 గ్రామ పంచాయతీలలో నీళ్లు అందించేలా పథకాన్ని అమలు చేస్తున్నామన్నారు. మండలంలోని మారుమూల గ్రామాల నుండి నియోజకవర్గ కేంద్రానికి ప్రయాణాలు కొనసాగించేందుకు కోట్ల రూపాయలతో తారు రోడ్లను వేయడానికి ప్రణాళికను సిద్ధం చేసినట్లు ఆయన పేర్కొన్నారు. నియోజకవర్గ కేంద్రం నుండి జిల్లా కేంద్రానికి రెండు వరుసల తారు రోడ్డు 200 కోట్లతో త్వరలో పనులు ప్రారంభిస్తామని మంత్రి అన్నారు. మక్తల్ నియోజకవర్గ అభివృద్ధికి ముఖ్యమంత్రిని ఒప్పించి ఎన్ని కోట్ల నిధులైన తీసుకురావడానికి తన శాయశక్తుల కృషి చేస్తున్నానని మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. అభివృద్ధి అంటే ఇలా ఉంటుందని మక్తల్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసి రాష్ట్రంలో అభివృద్ధి చెందిన నియోజకవర్గాలలో మక్తల్ ను ఐకాన్ గా చూపించే విధంగా అభివృద్ధి పరచడమే తన ముందున్న లక్ష్యం అని మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. ఈ కార్యక్రమంలో నారాయణపేట ఆర్డీవో రామచంద్రనాయక్,తాసిల్దార్ సతీష్ కుమార్ ఇంజనీర్ నాగ శివ,వాకిటి హనుమంతు, వాకిటి శ్యామ్, కల్లూరి గోవర్ధన్,కోళ్ల వెంకటేష్,కట్ట సురేష్,కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ముగ్గుల పోటీలను తిలకిస్తున్న మంత్రి జూపల్లి

కొల్లాపూర్ జనవరి 13 ప్రజా జ్యోతి రత్నగిరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన మహిళలల ముగ్గుల పోటీలను తిలకించిన మంత్రి జూపల్లి సంక్రాంతి పండుగ పురస్కరించుకొని కొల్లాపూర్ పట్టణంలో రాజా గారి బంగ్లా ముందు మంగళవారం రోజు నిర్వహించిన ముగ్గుల పోటీలను స్వయంగా మహిళలు అందరూ వేసిన ముగ్గులను చూసి ఎంతో చక్కగా అందంగా ముగ్గులు వేసిన మహిళల ప్రతిభను చూసి అభినందించారు. ఇలాంటి కార్యక్రమం ప్రతి సంవత్సరం నిర్వహించాలని రత్నగిరి ఫౌండేషన్ వారికి మంత్రిగారు సూచన చేశారు. కార్యక్రమంలో సర్పంచులు మాజీ కౌన్సిలర్లు మాజీ ప్రజాప్రతినిధులు జూపల్లి యువసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## మైనర్లు వాహనాలు నడిపితే కఠినమైన చర్యలు తప్పవు.

### ఏ ఎస్ ఐ వెంకట్ రెడ్డి గ్రామ సర్పంచ్ మీసాల పార్వతమ్మ

వీపనగండ్ల ప్రజా జ్యోతి రిపోర్టర్. మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ ఆవరణంలో నిర్వహించిన రోడ్డు భద్రత వారోత్సవాలు వీపనగండ్ల ప్రజలకు గట్టి హెచ్చరికగా నిలిచాయి గ్రామ సర్పంచ్ మీసాల పర్వతమ్మ ఏఎస్ఐ వెంకట్ రెడ్డి సంయుక్తంగా ట్రాఫిక్ నియమాలపై ప్రజలకు స్పష్టమైన సందేశం ఇచ్చారు. రోడ్డుపై ప్రతి ప్రాణం విలువైనది హెల్మెట్ సీట్ బెల్ట్ లేకుండా వాహనం నడపడం మద్యం సేవించి డ్రైవింగ్ చేయడం అధిక వేగంతో దూసుకుపోవడం మొబైల్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడం నేరమే కాదు- ప్రాణాలకు ముప్పు అని వారు హెచ్చరించారు 18 సంవత్సరాల లోపు యువతి యువకులు వాహనాలు ఇవ్వడం చట్ట విరుద్ధం మైనర్లు స్టీరింగ్ పడితే కఠినమైన చట్టపరమైన చర్యలు తప్పవు అని స్పష్టంగా తెలిపారు ట్రాఫిక్ నియమాలు పాటించి పాదచారులకు దారి ఇచ్చి ప్రమాదాలను నివారించి వీపనగండ్ల ను సురక్షిత గ్రామంగా మార్చుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి రమేష్ రెడ్డి పోలీస్ సిబ్బంది జంపన్న గౌడ్,ఖజా, వార్డు సభ్యులు సుబ్రహ్మణ్యం చారి పెబ్బేటి




మహేష్ సుద్దుల తిరుపతయ్య గడ్డమీది ఎల్లయ్య మీసాల రాముడు మీసాల నారాయణ తదితరులు పాల్గొన్నారు

# మున్సిపల్ ఎన్నికల్లో.. రగడ

- పరకాల 22 వార్డులకు రెబల్స్
- ప్రచారంలో ఆశావాహులు.. • ఎవరికి వారే పోటీ





**పరకాల, జనవరి 13, (ప్రజా జ్యోతి) :** రాష్ట్ర ప్రభుత్వం మున్సిపల్ ఎన్నికలకు గ్రీన్‌సిగ్నల్ ఇవ్వడంతో పరకాల మున్సిపాలిటీలో రాజకీయ వాతావరణం ఒక్కసారిగా వేడెక్కింది. ఎన్నికల షెడ్యూల్ ప్రకటించక ముందే ఆశావాహులు ప్రచారాన్ని మొదలుపెట్టడంతో మున్సిపల్ ఎన్నికలు హాట్‌టాపిక్‌గా మారాయి. గత ఎన్నికల్లో ఎస్సీ మహిళ రిజర్వేషన్ కారణంగా ఎనిమిది మంది ఏకగ్రీవంగా ఎన్నికై అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం మున్సిపాలిటీని కైవసం చేసుకుంది. అయితే ఈసారి పరిస్థితి పూర్తిగా భిన్నంగా కనిపిస్తోంది. ఏ పార్టీ కూడా తగ్గేదే లేదన్నట్టుగా చైర్మన్ పదవిపై ఆశలు పెట్టుకుని రిజర్వేషన్ కోసం ఎదురుచూస్తున్నారు.

**22 వార్డుల్లో రెబల్స్ హడావుడి :** పరకాల మున్సిపాలిటీలో మొత్తం 22 వార్డులు ఉండగా.. కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ పార్టీలకు చెందిన రెబల్ అభ్యర్థులు దాదాపు అన్ని వార్డుల్లో కనిపిస్తున్నారు. అధికార పార్టీలో అయితే ఒక్కో వార్డు నుంచి ముగ్గురు నలుగురు ఆశావాహులు పోటీకి సిద్ధమయ్యారన్న ప్రచారం సాగుతోంది. పార్టీ క్రమశిక్షణకు విరుద్ధంగా వ్యవహరిస్తే సస్పెన్షన్ తప్పదని స్థానిక ఎమ్మెల్యే హెచ్చరించిన సందర్భాలు కూడా లేకపోలేదు. దీంతో రిజ ర్వేషన్ ఖరారైన తర్వాతే అధికార పార్టీ అభ్యర్థులెవరో తేలనుంది.

**బీజేపీలో అంతర్గత కలహాలు :** ఇటీవల బీజేపీలో బయటపడిన అంతర్గత కలహాలు ఆ పార్టీ ఆశావాహుల్లో కొంత ఆందోళన కలిగిస్తున్నాయి. రిజర్వేషన్ వచ్చిన తర్వాత పార్టీ నుంచి పూర్తి సహకారం అందుతుందా? లేదా? అన్న సందిగ్ధత నెలకొంది. పరకాలలో బీజేపీ మంచి ఫామ్‌లో ఉన్న సమయంలో నాయ కుల మధ్య విమర్శలు పార్టీకే నష్టం చేస్తాయన్న అభిప్రాయం వినిపిస్తోంది. అయితే నియోజకవర్గ స్థాయి నాయకత్వం పక్కా ప్రణాళికతో ముందుకెళ్తే కొన్ని వార్డుల్లో బీజేపీ విజయాలు సాధించే అవకాశముందని పట్టణంలో చర్చ జరుగుతోంది.



**బీఆర్ఎస్‌లో పాత నమ్మకస్తులకే అవకాశం? :** బీఆర్ఎస్ పార్టీలో మాత్రం మాజీ ఎమ్మెల్యే కనుసన్నల్లోనే అభ్యర్థుల ఎంపిక ఉంటుందని ప్రచారం సాగుతోంది. గతంలో పార్టీకి విధేయంగా ఉన్న వారికే కౌన్సిలర్ టికెట్లు దక్కుతాయన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. దీనికి అనుగుణంగా మాజీ ఎమ్మెల్యే ఇప్పటికే ప్రచార వ్యూహాలు సిద్ధం చేసి, ప్రచార రథన్ని కూడా రెడీ చేసినట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. రిజర్వేషన్ ఖరారైన వెంటనే పరకాల పట్టణ కేంద్రంగా 22 వార్డుల్లో విస్తృత ప్రచారం చేసి గెలుపు సాధిస్తామన్న ధీమా వ్యక్తమవుతోంది.

**ఏకగ్రీవాలకు ఇక తావులేదు :**

గతంలో ఏకగ్రీవాలు జరిగినా.. ప్రస్తుత రాజకీయ పరిస్థితుల్లో అలాంటి అవకాశం లేదన్న అభిప్రాయం బలంగా వినిపిస్తోంది. అన్ని పార్టీలు పూర్తి స్థాయిలో బరిలోకి దిగడంతో పోటీ తప్పదని రాజకీయ వర్గాలు అంచనా వేస్తున్నాయి. చైర్మన్ పదవిని తమ పార్టీయే దక్కించుకుంటుందన్న ఆశాభావంతో ఆశావాహులు ఇప్పటికే ప్రచారానికి దిగడమే కాకుండా ఆర్థిక వనరుల సమీకరణలోనూ నిమగ్నమయ్యారన్న ప్రచారం జోరుగా సాగుతోంది. మున్సిపల్ రిజర్వేషన్లు విడుదలైన వెంటనే పరకాల రాజకీయాలు మరింత వేడెక్కడం ఖాయంగా కనిపిస్తోంది.

# వీరన్న సన్నిధిలో కేంద్ర మంత్రి బండి ప్రత్యేక పూజలు

**భీమదేవరపల్లి, జనవరి 13 (ప్రజా జ్యోతి) :** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం కొత్తకొండ శ్రీ వీరభద్ర స్వామి వారిని కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ దర్శించుకున్నారు. స్వామివారికి ప్రీతి పాత్రమైన గుమ్మడికాయ మొక్కు చెల్లించుకొని మీడియాతో మాట్లాడారు. కోరిన కోరికలు తీర్చే కొంగు బంగారంగా కొలువైన దేవుడు వీరభద్రస్వామి అని, ఏ కష్టాలు, కోరికలు ఉన్న స్వామి వారిని మొక్కుకుంటే తీరుతాయన్నారు. సమాజానికి, దేశానికి, ప్రజలకు ద్రోహం చేసే వారిని సంహరం చేసే గుణపాఠం చెప్పి, అలాంటి వారిని మార్చే దేవుడు వీరభద్రస్వామి అన్నారు. రాష్ట్రంలో, దేశంలో ప్రజలందరూ సుభిక్షంగా సంతోషంగా ఉండాలని నిండు మనసుతో స్వామి వారిని మొక్కుతున్నన్నారు. ఎలాంటి చెడు లేకుండా, ఎలాంటి శత్రుత్వం లేకుండా దేశం, సమాజం మంచిగా ఉండాలని ఆకాంక్షించారు. 2047 వికసిత్ భారత్ లక్ష్యంగా దృఢ సంకల్పంతో పనిచేస్తున్న ప్రధాని మోదీకి స్వామి వారి ఆశీర్వాదం ఉండాలని కోరారు. అగ్ర రాజ్యాల్లో భారత దేశాన్ని చేర్చాలని ప్రయత్నం చేస్తున్న ప్రధానికి స్వామి వారు శక్తిని, సామర్థ్యాన్ని ఇవ్వాలన్నారు. స్వామివారి ఆశీస్సులతో భారతదేశం అభివృద్ధి చెందిన దేశంగా ఎదగాలన్నారు. వీరభద్ర స్వామి ఈ ప్రాంతానికే దేవుడు కాదని తెలంగాణ, ఆంధ్రా, ఇతర రాష్ట్రాల నుంచి వేలాది మంది భక్తులు వస్తారన్నారు. దేవాలయంలో ఉన్న చిన్న చిన్న సమస్యలు పరిష్కరించి, దేవాలయ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. ప్రజలందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. సంక్రాంతి అంటే పంటల పండుగే కాదు సనాతన ధర్మంతో ముడిపడిన పండుగ అన్నారు. సంక్రాంతి పండుగ సందర్భంగా ముగ్గుల పోటీలు పెట్టిన వారికి, గెలిచిన వారికి, పాల్గొన్న వారికి అభినందలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొత్తకొండ గ్రామ సర్పంచ్ రమా రమేష్, బీజెపి మండల అధ్యక్షులు శ్రీ రామోజీ శ్రీనివాస్, రాష్ట్ర బీజెపి నాయకుడు దొంగల కొమురయ్య, సిద్దిపేట కౌన్సిలింగ్ మెంబర్ పృథ్వీరాజ్ గౌడ్, భీమదేవరపల్లి సర్పంచ్ మాచర్ల కుమార్ స్వామి గౌడ్ బీజెపి కార్యకర్తలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# అట్టహాసంగా తెలంగాణ రైతు రక్షణ సమితి ఉమ్మడి వరంగల్ జిల్లా క్యాలెండర్ ఆవిష్కరణ



- టీఆర్ఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు హింగే భాస్కర్ ఆధ్వర్యంలో
- హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్
- తెలంగాణ రాష్ట్ర రుణ విమోచన కమిషన్ మాజీ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు

**ఎల్కతుర్తి జనవరి 13 (ప్రజాజ్యోతి) :** తెలంగాణ రైతు రక్షణ సమితి ఉమ్మడి వరంగల్ జిల్లా క్యాలెండర్‌ను హనుమకొండ జిల్లా కలెక్టర్, తెలంగాణ రాష్ట్ర రుణ విమోచన కమిషన్ మాజీ చైర్మన్ నాగూర్ల వెంకటేశ్వర్లు ఘనంగా ఆవిష్కరించడం జరిగింది. హనుమ కొండ జిల్లా ఎల్కతుర్తి మండలం సూరారం గ్రామానికి చెందిన తెలంగాణ రైతు రక్షణ సమితి హనుమకొండ కరీంనగర్ జిల్లాల అధ్య క్షుడు హింగే భాస్కర్ ఆధ్వర్యంలో క్యాలెండర్ కార్యక్రమం నిర్వహిం చారు. జిల్లా అధ్యక్షుడు భాస్కర్ మాట్లాడుతూ, ఈ కార్యక్రమానికి తెలంగాణ రైతు రక్షణ సమితి ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు వరికెల కిషన్ రావు ముఖ్య అతిథిగా




పాల్గొన్నారు. అదేవిధంగా తెలం గాణ రైతు రక్షణ సమితి జిల్లా ఉపాధ్యక్షుడు చాలా రామారావు, రమేం దరితో పాటు జిల్లా నాయకులు సూరావు బాబురావు, లోనే సతీష్, వంకే రాజు తదితరులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, రైతుల సమస్యల పరిష్కా నికి తెలంగాణ రైతు రక్షణ సమితి నిరంతరం కృషి చేస్తుందని, రైతుల హక్కుల పరిరక్షణే లక్ష్యంగా ముందుకు సాగుతుందని తెలిపారు. రైతు లకు ఉపయో గపడే విధంగా కార్యక్రమాలు చేపడుతూ, ప్రభుత్వా నికి రైతుల సమస్యలను ఎప్పటికప్పుడు తెలియజేస్తామని వారు పేర్కొన్నారు.

# కబేలాలకు అక్రమంగా పశువులను తరలిస్తే చర్యలు తప్పవు

- మూగ జీవాలను తరలిస్తున్న అక్రమార్కుల పాపం పండింది • పశువుల అక్రమ రవాణా చేస్తున్న వ్యక్తుల అరెస్టు
- 23 పశువులు (ఎద్దులు) స్వాధీనం • పశువుల గోశాలకు తరలింపు

**ఏటూర్ నాగారం జనవరి 13 ప్రజా జ్యోతి :** మూగ జీవాలను తరలిస్తున్న అక్రమార్కుల పాపం పండింది ఏజెన్సీ గ్రామీణ ప్రాంతాల్లో చర్ల కేంద్రంగా చేసుకొని.ఏటూర్ నాగారం మండలం రామన్న గూడెం. ప్రాంతానికి చెందిన పళ్ల రాంబాబు పశువుల అక్రమ రవాణాదారుడు గో మాఫియా దారుడు. మొదట గా ఒక్క చిన్న వాహనంలో వచ్చి మిరప కాయలు మార్కెట్ కి తరలించి వచ్చి జీవనం సాగించే వారు. సర్వాయిపేట మండలం కొమ్ముల ప్రాంతానికి చెందిన పశువుల అక్రమ రవాణాదారులతో జత కలసి ప్రతి రోజూ 12 బొలోరా వాహనాల్లో అక్రమంగా మూగ జీవాలను తరలిస్తు ప్రతి ఒక్క వాహనం నుంచి పెద్ద మొత్తంలో ముడుపులు తీసుకుని చెక్ పోస్టుల్లో అధికారులతో కుమ్మక్కై సరిహద్దులు దాటించడం. క్రింద స్థాయి నుంచి ఉన్నత స్థాయి వరకు పోలీస్ అధికారులకు ముడుపులు ముట్ట చెప్పి నేరుగా పశువులను తరలిస్తూ సొమ్ము చేసుకునేవారు. అనే ఆరోపణలు ఉన్నాయి. ప్రశ్నించిన పలువురిపై అక్రమంగా కేసులు బనాయిస్తున్నట్లు జోరుగా ప్రచారం సాగుతుంది. కంటైనర్, డీసీఎంల ద్వారా కబేలాలకు హైదరాబాద్ ప్రాంతాలకు తరలించి సొమ్ము చేసుకుంటున్నట్లు విమర్శలు వెలువెత్తుతున్నాయి. పళ్ల రాంబాబు పశువుల అక్రమ రవాణా కోసం పెద్ద సంఖ్యలో బోలోరా వాహనాలు కొనుగోలు చేసినట్లు ఇట్టి వాహనాలలో మూగ జీవాలను తరలిస్తూ తన ప్రత్యేక వాహనం కారు లో పైలెట్ గా గస్తీ ముందు ఉండి పశువులను తరలిస్తూ ప్రతి వాహనం నుండి డబ్బులు వసూలు చేసి అధికారులకు ముడుపులు ముట్ట చెప్పి తనకు అధికారులను అనుకూలంగా మార్చుకుంటూ గో మాఫియా తన ఇష్టానుసారంగా దందా ముందు వరుసలో నిలబడి మాఫియా నడుపుతూ అమాయకులను భయభ్రాంతులకు గురిచేస్తున్నట్లు తెలుస్తుంది.? గతంలో పశువులను అక్రమంగా తరలిస్తూ కారు లో ముందు ఉండి చెక్ పోస్టు దాటిస్తున్న క్రమంలో వాజేడు పోలీస్‌స్టేషన్లో పట్టుబడి కేసు నమోదు చేసిన సందర్భాలు నెలకొన్నాయి. అయినా కూడా పశువులక్రమాదారుడు గో మాఫియా. మూగజీవాలను కబేలాలకు తరలిస్తున్న పల్ల రాంబాబు పై అనేక ఆరోపణలు ఉన్నాయి. పశువులను అక్రమంగా తరలిస్తూ అక్రమాలకు పాల్పడుతూ సంపాదన ధ్యేయంగా పనిచేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకొని మూగ జీవాలను రక్షించాలని గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలు ప్రజాసంఘాల నాయకులు కోరుతున్నారు. పాపం పండింది నేడు. అంటూ పలువురు చర్చించుకుంటున్నారు.



ములుగు బస్ స్టాండ్ పరిసర ప్రాంతాలలో వాహన తనిఖీలు నిర్వహించగా, పశువుల అక్రమ రవాణాకు సంబంధించిన మూడు వేర్వేరు ఘటనల్లో మొత్తం 23 పశువులు (ఎద్దులు) స్వాధీనం చేసుకొని, సంబంధిత వ్యక్తులపై కేసులు నమోదు చేయడం జరిగింది. ఉదయం సమయంలో ములుగు బస్ స్టాండ్ వద్ద వాహన తనిఖీలు చేయుచుండగా, TS-04-UB-7686 నంబరు గల మహీంద్ర బుల్లోరా వాహనంలో మొత్తం 08 ఎద్దులు అక్రమంగా బంధించి తరలిస్తున్నట్లు గుర్తించడం జరిగింది. ఈ వాహనంలో డ్రైవర్ కనకం నరేష్, తండ్రి మొగిలి, వయస్సు 35 సంవత్సరాలు, కులం మాదిగ, నివాసం బంజారుపల్లి గ్రామం, ములుగు మండలం జిల్లా పశువుల రవాణాదారుడు తప్పట్ల నవదీప్ వాహన యజమాని తప్పట్ల రఘుపతి, తండ్రి బిక్షపతి, నివాసం బంజారుపల్లి గ్రామం మొత్తం ఇద్దరు వ్యక్తులు ఉండగా, వారిపై కేసు నమోదు చేసి, పశువులను గోశాలకు తరలించడం జరిగింది. ఉదయం సమయంలో ములుగు బస్ స్టాండ్ వద్ద వాహన తనిఖీలో భాగంగా, టీఎస్-25-యు-4364 నంబరు గల అశోక్ లేలాండ్ దోస్త్ వాహనం లో మొత్తం 05 ఎద్దులు అక్రమంగా బంధించి తరలిస్తున్నట్లు గుర్తించడం జరిగింది. ఈ వాహనంలో డ్రైవర్ లోడే జగదీష్, తండ్రి వెంకటేష్, వయస్సు 20 సంవత్సరాలు, కులంగౌడ్, నివాసం కోటబిపల్లి గ్రామం, మంగపేట మండలం, ములుగు జిల్లా వాహన యజమాని పళ్ల రాంబాబు, నివాసం రామన్నగూడెం గ్రామం, ఏటూరునాగారం మండలం, ములుగు జిల్లా మొత్తం ఇద్దరు వ్యక్తులు ఉండగా, వారిపై కేసు నమోదు చేసి, పశువులను గోశాలకు తరలించడం జరిగింది. ఉదయం సమయంలో ములుగు బస్ స్టాండ్ వద్ద వాహన తనిఖీలు చేయుచుండగా, TS-15-UE-1717 నంబరు గల బుల్లోరా వాహనంలో మొత్తం 10 ఎద్దులు అక్రమంగా బంధించి తరలిస్తున్నట్లు గుర్తించడం జరిగింది. ఈ వాహనంలో డ్రైవర్ భూక్యా శంకర్, తండ్రి రాములు, వయస్సు: 19 సంవత్సరాలు, కులం: లంబాడ, నివాసం: కొమ్ముల గ్రామం, గీసుకొండ మండలం, వరంగల్ జిల్లా వాహన యజమాని మేడిపల్లి శరత్, తండ్రి కొమురయ్య, వయస్సు 28 సంవత్సరాలు, కులం: మున్నూరు కాపు, నివాసం: కొమ్ముల గ్రామం, గీసుకొండ మండలం, వరంగల్ జిల్లా పశువుల రవాణాదారుడు సాయిలి క్రాంతి, తండ్రి: సదానందం, వయస్సు: 32 సంవత్సరాలు, కులం: మున్నూరు కాపు, నివాసం కొమ్ముల గ్రామం, గీసుకొండ మండలం, వరంగల్ జిల్లా వీరిపై కేసు నమోదు చేసి, పశువులను గోశాలకు తరలించడం జరిగింది. ఈ వాహన తనిఖీలలో ములుగు ఎస్.హెచ్.ఓ.సి.హెచ్. వెంకటేశ్వర్లురావు ఎస్.ఐ. చంద్రశేఖర్. పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రైతు రక్షణ సమితి నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ



**పరకాల, జనవరి 13, (ప్రజా జ్యోతి) :** తెలంగాణ రైతు రక్షణ సమితి ఉమ్మడి వరంగల్ జిల్లా, హనుమకొండ జిల్లా అధ్యక్షుల ఆధ్వర్యంలో సమితి నూతన సంవత్సర క్యాలెండర్‌ను వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద, హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్‌లు ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి రైతు రక్షణ సమితి నిరంతరం పోరాటం చేస్తోందని అన్నారు. రైతుల హక్కుల సాధన కోసం చేపడుతున్న కార్యక్రమాలు అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు వరికెల కిషన్‌రావు, హనుమకొండ జిల్లా అధ్యక్షుడు హింగే భాస్కర్, సలహాదారు సుధాకర్, ఉపాధ్యక్షుడు చవ్వల రామారావు, కార్యదర్శి సురావు బాబురావు, జిల్లా నాయకులు అంబీరి శ్రీనివాస్, ఎల్కతుర్తి, పరకాల మండల అధ్యక్షులు వాంకే రాజు, కొక్కు తిరుపతి, లక్కర్స్ మధుకర్, కమలాపూర్ ప్రధాన కార్యదర్శి తిప్పారపు సుధాకర్, ఎల్కతుర్తి ప్రధాన కార్యదర్శి కొడదీ మాధవరావు, రైతు నాయకుడు లోనే సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## ముందస్తు సంక్రాంతి సంబరాలు





**హనుమకొండ జిల్లా ప్రతినిధి, జనవరి 13,(ప్రజా జ్యోతి) :** బన్ను న్యూరో హెల్త్ రిహాబిలిటేషన్ సెంటర్‌లో ముందస్తు సంక్రాంతి సంబరాలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఇ.వి. శ్రీనివాస్ రావు, కార్పొరేటర్ విజయగుల మానస రాంప్రసాద్ హాజరై వేడుకలను ప్రారంభించారు. సంక్రాంతి పండుగ శోభను ప్రతిబింబించేలా భోగి మంటలు, బొమ్మల కొలువు, భోగి పళ్ళు వంటి సంప్రదాయ కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. చిన్నారులు ఉత్సాహంగా పాల్గొని పండుగ ఆనందాన్ని ఆస్వాదించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ పల్లె సంస్కృతి, భారతీయ సంప్రదాయాలను భావి తరాలకు అందించాల్సిన బాధ్యత అందరిదని పేర్కొన్నారు. పిల్లలకు భోగి పళ్ళు పోసి, వారితో కలిసి సంక్రాంతి సంబరాల్లో పాల్గొన్నారు. ఇ.వి. శ్రీనివాస్ రావు మాట్లాడుతూ చిన్నారులతో కలిసి పండుగ జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందని, ఇలాంటి కార్యక్రమాలు పిల్లల్లో ఆత్మవిశ్వాసాన్ని, సంస్కృతి పట్ల గౌరవాన్ని పెంపొందిస్తాయని అన్నారు. కార్పొరేటర్ మానస రాంప్రసాద్ మాట్లాడుతూ సంప్రదాయ పండుగలను ఈ విధంగా పిల్లలతో కలిసి జరుపుకోవడం అభినందనీయమని, బన్ను న్యూరో హెల్త్ రిహాబిలిటేషన్ సెంటర్ సేవలు సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్నాయని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో సెంటర్ ప్రిన్సిపాల్ వీరమల్ల కిరణ్ కుమారి, చంద్రశేఖర్ రెడ్డి, టీచింగ్, నాన్-టీచింగ్ సిబ్బంది, పిల్లలు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

## శ్రీ భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్న కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అంజి రెడ్డి



**హనుమకొండ జనవరి 13 (ప్రజాజ్యోతి) :** వరంగల్ నగరంలోని ప్రసిద్ధ శ్రీ భద్రకాళి అమ్మవారిని కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అంజి రెడ్డి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజానంతరం ఆలయ అర్చకులు నరసింహ మూర్తి శర్మ అమ్మవారి శేష వస్త్రాన్ని, ప్రసాదాలను ఎమ్మెల్సీకి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త తొనుపునూరి వీరన్న, రమేష్ శర్మ, సిద్దేశ్వర శర్మ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.

## ఆదర్శ గ్రామంగా ఏటూర్ నాగారం

- నేడు దుర్వాసనతో జంపన్న వాగు • నాడు పరిశుభ్రంగా జంపన్న వాగు పరిసరాలు
- సర్పంచ్ కాకులమర్రి శ్రీలత





**ఏటూరు నాగారం జనవరి 13 ప్రజా జ్యోతి :** ప్రజా సమస్యల పరిష్కారంలో ఏటూరు నాగారం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ కాకులమర్రి శ్రీలత - లక్ష్మణ్ బాబు మరోసారి తన ప్రత్యేకతను చాటుకున్నారు. నాడు"ఆరోజు చెప్పారు.. నేడు ఈ రోజు మంగళ వారం పనులు చేసి చూపించారు" పరిశుభ్రంగా జంపన్న వాగు పరిసరాల రూపురేఖలను మార్చేశారు. వాగు పరిసరాల్లో పేరుకుపోయిన అశుభ్రతను తొలగిస్తానని గతంలో ఇచ్చిన హామీని నెరవేరుస్తూ, నేడు గ్రామపంచాయతీ జేసిబి సహాయంతో జంపన్న వాగు పరిసర ప్రాంతాల్లో క్లీనింగ్ డ్రైవ్ చేపట్టారు. వాగు ఒడ్డున పేరుకుపోయిన వ్యర్థాలు, దుర్వాసన వెదజల్లుతున్న కోడి పేగులను. ప్లాస్టిక్ వ్యర్థాలను పూర్తిగా తొలగించి, ఆ ప్రాంతమంతా, పరి శుభ్రం ప్రశాంతంగా ఉండేలా తీర్చిదిద్దారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ శ్రీలత మాట్లాడుతూ.. "గ్రామ శుభ్రత అనేది కేవలం పంచాయతీ బాధ్యత మాత్రమే కాదు, ప్రతి ఒక్కరి బాధ్యత. వాగు పరిసరాల్లో ఎవరు కూడా వ్యర్థాలు, కోడి పేగులను పారవేయకూడదు. ఇంత నీటుగా చేసిన ప్రాంతాన్ని మళ్ళీ అశుభ్రం చేస్తే సహించేది లేదు. ప్రతి ఒక్కరూ సహకరించి ఏటూరు నాగారాన్ని ఆదర్శవంతంగా ఉంచుదాం" అని పిలుపునిచ్చారు.

## వరంగల్‌ను రెండో రాజధానిగా అభివృద్ధి చేయాలి

- కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాయపురం సాంబయ్య





**వర్ధన్నపేట జనవరి 13, (ప్రజాజ్యోతి) :** రాష్ట్రానికి చారిత్రక, భౌగోళిక పరంగా వరంగల్ కీలక ప్రాంతమైనది, దాని అభివృద్ధిని నిర్లక్ష్యం చేసిన గత ప్రభుత్వాలు పెద్ద పాపం చేశాయని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు రాయపురం సాంబయ్య ఆరోపించారు. వరంగల్‌కు వేల ఏళ్ల చరిత్ర ఉందని, నిజాముల జొరంగజేబ్ పరిపాలనకు ముందే హిందూ రాజులు, కాకతీయులు పాలించిన కేంద్రంగా వర్ధిల్లిందని ఆయన గుర్తుచేశారు. హైదరాబాద్‌కు 400 ఏళ్ల, ఢిల్లీకి 600 ఏళ్ల చరిత్ర ఉంటే, వరంగల్‌కు 2000 సంవత్సరాల చరిత్ర ఉంది. ఇది చిన్న విషయం కాదు అన్నారు. కాకతీయుల పాలనలో మహా నగరంగా వృద్ధి చెందిన వరంగల్‌ను ఇటీవల రాజకీయ నిర్లయాలతో ఆరు జిల్లాలుగా విభజించి, నగర ఉనికినే దెబ్బతీశారని ఆయన విమర్శించారు. వరంగల్‌ను ముక్కలు చేసి అభివృద్ధి అవకాశాలను తగ్గించిన వారు నేడు నీతి మాటలు చెబుతున్నారు అని సూటిగా ఎత్తి చూపారు. వరంగల్‌లో రైల్వే, విద్యా సంస్థలు, మానవ వనరులు, పరిశ్రమలు, భారీ మార్కెట్లు, వైద్య వసతులు, భవిష్యత్తులో విమానాశ్రయ అభివృద్ధికి అనుకూలత వంటి అనేక అవకాశాలు ఉన్నప్పటికీ వాటిని సరిగా వినియోగించలేదన్నారు. వరంగల్ ప్రభుత్వ గుర్తింపుతో ఎదగాలని సాంబయ్య ముందు. ఇది రెండో రాజధాని కావాలి. ఎక్కువ జనాభా ఉన్నప్పుడు అభివృద్ధి వేగంగా జరుగుతుంది. కానీ గత ప్రభుత్వాలు వారిని అదికిట్టాయి అని మండిపడ్డారు. తాజా ప్రభుత్వంపై ఆశావాహ వ్యక్తం చేసిన సాంబయ్య, ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం, మంత్రులు, ఎమ్మెల్యేలు వరంగల్‌ను పరిశీలించి, అభివృద్ధి దిశగా ముందుచూపు చూపిస్తున్నారు. ఇది స్వాగతించదగిన విషయం అన్నారు. అభివృద్ధి కార్యక్రమాలకు కులాలకు, పార్టీలకు అతీతంగా ప్రజల మద్దతు అవసరమని ఆహ్వానించారు.

## యువత క్రీడా ప్రతిభకు సీఎం కప్ పోటీలు - ఎంపీఓ సందీప్ కుమార్



**తుంగతుర్తి, జనవరి 13,(ప్రజా జ్యోతి) :** యువత ఉత్తమ క్రీడా ప్రతిభను కనబరచడానికి సీఎం కప్ పోటీలు సువర్ణ అవకాశమని ఎంపీఓ సందీప్ కుమార్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో సీఎం కప్ ర్యాలీ నిర్వహించి మాట్లాడారు. ఈనెల 17 నుంచి 22 వరకు గ్రామీణ స్థాయిలో క్రీడలు నిర్వహించి మండల స్థాయికి క్రీడాకారుల ఎంపిక చేసి మండల స్థాయిలో 28 నుంచి 31 వరకు, నియోజకవర్గ స్థాయిలో ఫిబ్రవరి 3 నుంచి 7 వరకు, జిల్లాస్థాయిలో ఫిబ్రవరి 10 నుంచి 14 వరకు పోటీలు నిర్వహించి ప్రతిభ చాటిన క్రీడాకారులను రాష్ట్రస్థాయికి ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. క్రీడాకారులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఫిజికల్ డైరెక్టర్ కొండగడుపుల యాకయ్య, వెలుగుపల్లి పంచాయతీ సెక్రెటరీ రఘునాథరెడ్డి, ఉపసర్పంచ్ ఎనగందుల శ్రీనివాస్, టీచర్ గుజ్జ భాస్కర్, రిటైర్డ్ టీచర్ పాలవరపు సంతోష్, ఎనగందుల సంజీవ, ఓరుగంటి శ్రీనివాస్, క్రీడాకారులు పాల్గొన్నారు.

## అతీ కొద్దికాలంలోనే ప్రజాధరణ పొందిన పత్రిక ప్రజాజ్యోతి

### - క్యాలండర్ ఆవిష్కరణలో పాల్గొన ఎమ్మెల్యే బాలు నాయక్, ఆర్డీవో రమణారెడ్డి.



**దేవరకొండ, జనవరి 13, (ప్రజా జ్యోతి) :** దేవరకొండ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో దేవర కొండ ఎమ్మెల్యే బాలు నాయక్ మరియు దేవరకొండ ఆర్డిఓ రమణారెడ్డి కలిసి ప్రజా జ్యోతి క్యాలెండర్ని ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వారధిగా పత్రికలు పనిచేయాలని ఎమ్మెల్యే సూచించారు. నిర్భయంగా నిజాలను నిగ్గు తేలుస్తూ అక్రమాలను వెలుగులోకి తీసుకువచ్చే పత్రికలకు ఎప్పుడు ప్రజాదరణ ఉంటుందని అన్నారు. కొద్దికాలంలోనే 'ప్రజాజ్యోతి' పత్రిక నియోజకవర్గంలో మంచి గుర్తింపు సాధించిందని అన్నారు. అనంతరం దేవరకొండ ఆర్డిఓ రమణారెడ్డి మాట్లాడుతూ ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకువస్తూ, అధికారులను, ప్రజాప్రతినిధులను అప్రమత్తం చేస్తూ ప్రజల ఆదరణ పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు మైనం పల్లి సర్పంచ్ కొర్ర రామ్ సింగ్ నాయక్ దేవరకొండ నియోజకవర్గం ప్రజా జ్యోతి ఇంచార్జ్ జెట్టి శంకర్ యాదవ్, పీఏ పల్లి రిపోర్టర్ ఏక సామి తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ధరావత్ బాలాజీ మృతి బాధాకరం



- మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్

**మునగాల జనవరి 13 (ప్రజా జ్యోతి) :** మునగాల మండలం బరాఖత్ గూడెం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ధరావత్ బాలాజీ అకాల మరణం చెందడం పట్ల కోదాడ మాజీ ఎమ్మెల్యే శ్రీ బొల్లం మల్లయ్య యాదవ్ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బాలాజీ మృతదేహానికి ఆయన నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ఈ దుఃఖ సమయంలో మనోధైర్యం చేకూరుస్తూ తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. బాలాజీ పార్టీ బలోపేతానికి, ప్రజాసేవకు చేసిన కృషిని ఈ సందర్భంగా బొల్లం మల్లయ్య యాదవ్ స్మరించుకున్నారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, కుటుంబ సభ్యులకు దేవుడు శక్తిని ప్రసాదించాలని ఆకాంక్షించారు.

## ప్రజా సమస్యలను వెలికి తీయడమే పత్రికల కీలక పాత్ర

### - ప్రజా జ్యోతి కేలండర్ ని ఆవిష్కరించిన దేవరకొండ సిఐ వెంకట్ రెడ్డి,ఎస్సై నారాయణరెడ్డి



**దేవరకొండ జనవరి 13 (ప్రజా జ్యోతి) :** దేవరకొండ పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటరెడ్డి మరియు ఎస్సై నారాయణరెడ్డి కలిసి ప్రజాజ్యోతి నూతన సంవత్సర క్యాలెండర్ ని తన కార్యాలయంలో ఆవిష్కరించారు అనంతరం వారు మాట్లాడుతూ.. ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చే నిబద్ధత గల జర్నలిజం సమాజానికి అవసరమని పేర్కొన్నారు. ప్రజల పక్షాన నిలబడి నిజాయితీగల వార్తలను అందించడంలో ప్రజా జ్యోతి దినపత్రిక కీలక పాత్ర పోషిస్తోందని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ప్రజా జ్యోతి దినపత్రిక దేవరకొండ నియోజకవర్గ ఇన్చార్జి జెట్టి శంకర్ యాదవ్, పీఏ పల్లి రిపోర్టర్ ఏక స్వామి, గోపాలకృష్ణ ట్రేడర్స్,డీలర్ నగేష్ మరియు తదితరులు పాల్గొన్నారు..

## ప్రజా జ్యోతి దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరణ

### - ఆవిష్కరించిన దేవరకొండ ఆగ్రో ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జావిద్, గౌరవ అధ్యక్షులు జాఫర్



**దేవరకొండ, జనవరి 13(ప్రజా జ్యోతి) :** దేవరకొండ ఆగ్రో ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ వారి కార్యాలయంలో ప్రజా జ్యోతి దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరణ చేయడం జరిగింది... కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు షేక్ జావిద్ మాట్లాడుతూ... ప్రజా జ్యోతి దినపత్రిక ప్రజా గొంతుకగా ప్రజల సమస్యలను పరిష్కరించే దిశగా ముందుకు వెళుతు అనతి కాలంలోనే ప్రజా ఆదరణ పొందిన దినపత్రికగా పేరు పొందిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు గులాం జాఫర్, దేవరకొండ నియోజకవర్గం ప్రజా జ్యోతి ఇన్చార్జి జెట్టి శంకర్ యాదవ్ ప్రధాన కార్యదర్శి, పీఏ పల్లి మండల రిపోర్టర్ గుండగాని యాకస్వామి, మునుకూరి బ్రహ్మారెడ్డి,బొడ్డు కొండల్ మరియు ఇతర సభ్యులు పాల్గొన్నారు.

## ప్రజా జ్యోతి దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరణ

### - ఆవిష్కరించిన సర్పంచ్ కొర్ర రామ్ సింగ్ నాయక్, యువ నాయకుడు అభిలాష్ నాయక్



**దేవరకొండ, జనవరి 13(ప్రజా జ్యోతి) :** దేవరకొండ మండలంలోని మైనంపల్లి గ్రామ సర్పంచ్ కొర్ర రామ్ సింగ్ నాయక్ మరియు బాలు నాయక్ తనయుడు అభిలాష్ నాయక్ చేతుల మీదుగా కార్యాలయంలో ప్రజా జ్యోతి దినపత్రిక క్యాలెండర్ ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో యువ నాయకుడు అభిలాష్ నాయక్, కొర్ర రామ్ సింగ్ మాట్లాడుతూ... ప్రజా జ్యోతి దినపత్రిక ప్రజా గొంతుకగా ప్రజల సమస్యలను పరిష్కరించే దిశగా ముందుకు వెళుతు అనతి కాలంలోనే ప్రజా ఆదరణ పొందిన దినపత్రికగా పేరు పొందిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు దేవరకొండ నియోజకవర్గం ప్రజా జ్యోతి ఇన్చార్జి జెట్టి శంకర్ యాదవ్, పీఏ పల్లి రిపోర్టర్ ఏక సామి మరియు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా జ్యోతి నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

### - కొద్ది కాలంలోనే ప్రజాధరణ పొందిన ప్రజా జ్యోతి
### - వెల్మజాల సర్పంచ్ ప్రజా జ్యోతి క్యాలెండర్ ఆవిష్కరణ



**గుండాల జనవరి 13(ప్రజా జ్యోతి) :** పత్రికలు ప్రజా సమస్యల పరిష్కారానికి వారధిగా నిలవాలని గుండాల మండలంలోని వెల్మజాల గ్రామ సర్పంచ్ కురిమిళ్ళ కవిత శ్రీను అన్నారు. మంగళవారం గుండాల మండల కేంద్రంలోని వెల్మజాల గ్రామంలో ప్రజా జ్యోతి దినపత్రిక రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్ను ఆమె ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ కురుమిళ్ళ కవిత శీను మాట్లాడుతూ.. నిర్భయంగా నిజాలను నిరూపిస్తూ అక్రమాలను వెలుగులోకి తీసుకువచ్చే పత్రికలకే ఎల్లప్పుడూ ప్రజాదరణ ఉంటుందన్నారు. కొద్ది కాలంలోనే ప్రజా జ్యోతి పత్రిక ప్రజల్లో మంచి గుర్తింపు సాధించిందని ప్రశంసించారు. ఇదే విధంగా ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చి,అధికారులను మరియు ప్రజాప్రతినిధులను అప్రమత్తం చేస్తూ ప్రజల ఆదరణను మరింతగా పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రజా జ్యోతి మండల రిపోర్టర్ సూదగాని హరికృష్ణ గౌడ్ ,ఉప సర్పంచ్ కచ్చిగళ్ళ మహేందర్, వార్డ్ మెంబర్లు ఊడుగుల మంజుల అశోక్ , సంగి వెంకటేష్, సంగి మధు,కురిమిళ్ళ నవీన్,గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# నందికొండలో తుది ఓటర్ల జాబితా విడుదల

- పురుషుల కంటే 638 అధికంగా మహిళా ఓటర్లు
- 12 వార్డుల్లో మొత్తం 13,521 ఓటర్లు
- పారదర్శకంగా ఓటర్ల జాబితాను రూపొందించాం కమిషనర్






**నాగార్జునసాగర్ జనవరి 13 ప్రజాజ్యోతి :** నాగార్జున సాగర్ నందికొండ మున్సిపాలిటీ పరిధిలోని 12 వార్డులకు సంబంధించిన తుది ఓటర్ల జాబితాను సోమవారం మున్సిపల్ కమిషనర్ వేణు అధికారికంగా విడుదల చేశారు,ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు పారదర్శకంగా ఓటర్ల జాబితాను రూపొందించినట్లు తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడమే లక్ష్యంగా ఈ జాబితాను సిద్ధం చేశామని, వెల్లడించారు. అలాగే త్వరలో జరగనున్న మున్సిపల్ ఎన్నికల ప్రక్రియలో ఈ గణాంకాలు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు,ఈ సందర్భంగా 2026 నందికొండ మున్సిపల్ కమిషనర్ విడుదల చేసిన ఓటర్ జాబితా వివరాలు ఇలా ఉన్నాయి మున్సిపాలిటీ లోని మొత్తం 12 వార్డుల్లో కలిపి 13,521 మంది ఓటర్లు ఉండగా,అందులో 7,079 మంది మహిళా ఓటర్లు,6,441 మంది పురుష ఓటర్లు ఉన్నారు.అంటే పురుషుల కంటే మహిళలు 638 మంది అధికంగా ఉన్నారు, 1వ వార్డులో 1222, ఓటర్లు ఉండగా, 2వ వార్డులో 1,376, ఓటర్లతో మున్సిపాలిటీలోనే అతిపెద్ద వార్డుగా నిలిచింది, ఇక్కడ పురుషులు 654 మంది ఉండగా, మహిళలు 722 మంది ఉన్నారు. 3వ వార్డులో 1069, ఓటర్లు, 4వ వార్డులో 1184 ఓటర్లు, 5వ వార్డులో 1194, ఓటర్లు 6వ వార్డులో 966, ఓటర్లు, 7వ వార్డులో 1155 ఓటర్లు, 8వ వార్డులో 1020 ఓటర్లు, 9 వ వార్డులో 1150 ఓటర్లు, 10వ వార్డులో 1230 ఓటర్లు, 11వ వార్డులో 819 ఓటర్లు, 12వ వార్డులో 1136 ఓటర్లు ఓటర్ జాబితాలు వెల్లడించారు, ఇందులో కేవలం 819 ఓటర్లతో 11వ వార్డు అతి తక్కువ ఓటర్లు ఉన్న వార్డుగా నమోదైంది,సవరించిన ఓటర్ల జాబితా ప్రకారం అన్ని వార్డుల్లో సమగ్రంగా గణన చేపట్టినట్లు కమిషనర్ తెలిపారు, రాబోయే ఎన్నికల దృష్ట్యా ఈ తుది జాబితా అత్యంత కీలకం కానుంది, మహిళా ఓటర్ల సంఖ్య అధికంగా ఉండటంతో, రాబోయే రోజుల్లో రాజకీయ పార్టీలు మహిళా ఓటర్లను ఆకట్టుకునేలా తమ వ్యూహాలను రచించాల్సి ఉంటుందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ కార్యక్రమంలో వార్డు అధికారులు శ్రీనివాస్, సైదారావు, ఇతర మున్సిపల్ సిబ్బంది బాలాజీ మహేష్, తదితరులు పాల్గొన్నారు.

# మునగాలలో సీఎం కప్-2026 టార్చ్ ర్యాలీ





**మునగాల జనవరి 13 (ప్రజాజ్యోతి) :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఈనెల 8వ తేదీ నుంచి 15వ తేదీ వరకు జిల్లాల వ్యాప్తంగా నిర్వహిస్తున్న చీఫ్ మినిస్టర్స్ కప్--2026 కార్యక్రమంలో భాగంగా క్రీడాజ్యోతి టార్చ్ ర్యాలీని మునగాల మండలంలో ఘనంగా నిర్వహించారు. మునగాల మండల క్రీడా శాఖ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం నుంచి ప్రభుత్వ వైద్యశాల వరకు టార్చ్ ర్యాలీ కొనసాగింది. ఈ కార్యక్రమాన్ని మునగాల గ్రామ సర్పంచ్ నల్లపాటి ప్రమీల శ్రీనివాస్, ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రజా ప్రతినిధులు మాట్లాడుతూ, క్రీడలను మరియు క్రీడాకారులను ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సీఎంస్ కప్--2026 ఒక చక్కటి కార్యక్రమమని తెలిపారు. ఈ పోటీల ద్వారా గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు క్రీడాకారుల ప్రతిభను వెలికితీసి మంచి అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తున్నదని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ ఈ మినిస్టర్స్ కప్--2026ను విజయవంతం చేయాలని కోరారు. అధికారులు మాట్లాడుతూ, మండల, నియోజకవర్గ, రాష్ట్ర స్థాయిలో ప్రజాప్రతినిధులు అందరూ స్పందించి క్రీడాకారులను ప్రోత్సహించి, వారు ఉన్నత స్థాయి క్రీడలకు వెళ్లేలా సహాయ సహకారాలు అందించాలని సూచించారు. ఈ సందర్భంగా ఎస్ఐ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాల సమయంలో ప్రజలు నిర్లక్ష్యంగా వ్యవహరించకుండా గాయపడిన వారికి తక్షణమే సహాయం చేయాలని కోరారు. ప్రమాదం జరిగిన తొలి గంటను గోల్డెన్ అవర్గా పరిగణించి, ఆ సమయంలో సహాయం చేసిన వారికి కేంద్ర ప్రభుత్వం మహావీర్ అవార్డుతో పాటు రూ.25,000 నగదు ప్రోత్సాహకం అందిస్తున్నదని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలంలోని అన్ని గ్రామాల సర్పంచులు, ప్రజా ప్రతినిధులు, మండలంలోని అన్ని శాఖల అధికారులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలకు అద్దంపట్టే 'ప్రజా జ్యోతి'



### కోదాడడీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి,సిఐ శివ శంకర్



**కోదాడ టౌన్, జనవరి 13 (ప్రజా జ్యోతి) :** ప్రజా సమస్యలకు స్వరం ఇచ్చే లక్ష్యంతో ప్రారంభమైన ప్రజా జ్యోతి పత్రికను కోదాడ డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి మంగళవారం ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజా సమస్యలను బాధ్యతాయుతంగా వెలుగులోకి తీసుకురావడంలో మీడియా కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. పోలీస్ వ్యవస్థ ప్రజల రక్షణ కోసమే పనిచేస్తుందని, అయితే ప్రజల సహకారం లేకుండా శాంతి భద్రతల పరిరక్షణ సాధ్యం కాదన్నారు. నేర నిరోధంలో మీడియా అవగాహన కల్పించడం ద్వారా పోలీస్ శాఖకు బలంగా నిలవగలదని పేర్కొన్నారు. ప్రజా సమస్యలపై సమయోచిత స్పందన రావాలంటే పత్రికలు నిజాయితీతో ప్రశ్నించే ధైర్యం ఉండాలన్నారు.యువతను తప్పుదారుల వైపు నడిపించే మత్తు పదార్థాలు, సైబర్ నేరాలు వంటి సమస్యలపై సమాజం అప్రమత్తంగా ఉండాలని డీఎస్పీ సూచించారు. అలాగే మహిళలపై జరుగుతున్న వేధింపులు, అన్యాయాలపై కఠిన చర్యలు తప్పనిసరని, బాధితులకు న్యాయం చేకూర్చడంలో పోలీస్ శాఖ ఎల్లప్పుడూ ముందుంటుందని భరోసా ఇచ్చారు.అదేవిధంగా కోదాడ పట్టణ సీఐ శివ శంకర్ మాట్లాడుతూ, యువతలో చట్టాలపై అవగాహన పెంచాల్సిన అవసరం ఉందన్నారు. మహిళల భద్రత పోలీస్ శాఖకు అత్యంత ప్రాధాన్యత అంశమని, మహిళలు నిర్భయంగా ముందుకు వచ్చి సమస్యలు తెలియజేయాలని పిలుపునిచ్చారు. ప్రజా జ్యోతి పత్రిక యువత, మహిళల సమస్యలను ప్రధానంగా తీసుకుని ప్రజల గొంతుకగా నిలవాలని ఆకాంక్షించారు. వారి వెంట ప్రజజ్యోతి నియోజకవర్గ ఇన్చార్జి నరేష్, రూరల్ రిపోర్టర్ బచ్చు శ్రీనివాస్ సిబ్బంది పాల్గొన్నారు.

# నల్గొండ ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిని తనిఖీ

### - ప్రధాన ఆస్పత్రి ద్వారా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి - జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్





**నల్గొండ జనవరి 13(ప్రజా జ్యోతి ప్రతినిధి):** నల్గొండ ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రి ద్వారా ప్రజలకు ఇంకా మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అన్నారు. ఆస్పత్రి లోపల, బయట ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచాలని, డాక్టర్లు, సిబ్బంది సమయపాలన పాటించాలని చెప్పారు. మంగళవారం అయన నల్గొండ ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిని తనిఖీ చేశారు. మాత, శిశు సంరక్షణ కేంద్రంలో ఓపి, స్కానింగ్, వైద్యులు, సిబ్బంది హాజరు రిజిస్టర్లు తనిఖీ చేశారు. వివిధ చికిత్సల నిమిత్తం ఆస్పత్రికి వచ్చిన రోగులతో ఆయన ప్రత్యక్షంగా మాట్లాడారు. స్కానింగ్ సెంటర్ను తనిఖీ చేసి రోజుకు ఎంత మందికి స్కానింగ్ చేస్తారని....? ఇన్ పేషెంట్లు....? ఔట్ పేషెంట్ల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పక్కనే ఉన్న దివ్యాంగుల ధ్రువపత్రాల జారీ కేంద్రాన్ని, రోగుల సహాయకులు వేచి ఉండే గదిని తనిఖీ చేశారు. వెయిటింగ్ హాల్ ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని, టాయిలెట్స్ ప్రతిరోజు శుభ్రపరచాలని, వెయిటింగ్ హాలు కు బోర్డు ఏర్పాటు చేయాలని శానిటేషన్ ఇంచార్జిని ఆదేశించారు. ధ్రువపత్రానికై యూడిఐడి కేంద్రానికి వచ్చిన నార్కెట్ పల్లికి చెందిన సైదమ్మ, తుమ్మడం గ్రామానికి చెందిన నాగరాజులతో ఆయన మాట్లాడి ఎప్పుడు వచ్చారని....? ఏ రోజు స్లాట్ ఇచ్చారని....? యుడిఐడిలో ధ్రువపత్రాల జారీ ప్రక్రియను అడిగి తెలుసుకున్నారు. 823 మందికి స్కానింగ్ నిర్వహించినప్పటికీ, పరీక్షలు నిర్వహించడం, ధ్రువపత్రాలు జారీ చేయడం ఉందని యుడిఐడి ఇంచార్జి తెలుపగా, కేసులు పెండింగ్‌లో లేకుండా చూడాలని, పని వేగవంతం చేయాలని, పెండెన్సీ తగ్గించాలని ఆదేశించారు. దివ్యాంగుల ధ్రువపత్రాల జారిపై డిఆర్డిఓ శేఖర్ రెడ్డి జిల్లా కలెక్టర్కు వివరించారు. మరుగుదొడ్లను తనిఖీ చేసి ఎప్పుడు వాటిని పేషెంట్లకు అందుబాటులో ఉంచాలని,రోజు రెండుసార్లు టాయిలెట్లు శుభ్రం చేయాలని నిర్వాహకులను ఆదేశించారు. అనంతరం క్రిటికల్ కేర్ విభాగాన్ని కలెక్టర్ సందర్శించి స్కిన్, ఓపి, ఫిజియోథెరపీ విభాగాలను తనిఖీ చేశారు. అలాగే ఫిజియోథెరపీ కోసమై వచ్చిన హుజూర్నగర్ సమీపంలోని కాల్వపల్లికి చెందిన నాగయ్యతో మాట్లాడరు. బిపి ఎక్కువగా ఉందని, పక్షవాతం లక్షణాలు ఉన్నందువల్ల ఆసుపత్రికి వచ్చానని చెప్పగా ఎప్పటికప్పుడు బీపీ తెలుసుకోవాలని, పక్షవాతం వంటివి రాకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని, తాగుడు వంటివి మానేయాలని, మంచి ఆహారాన్ని తీసుకోవాలని సూచించారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఆసుపత్రి క్యాంటీన్ను తనిఖీ చేసి అక్కడ ఉద్యోగులు, సిబ్బంది హాజరు రిజిస్టర్ను, అవుట్సోర్సింగ్ సిబ్బంది హాజరు ను పరిశీలించారు. క్యాంటీన్ ద్వారా రోగులకు, డాక్టర్లకు అందిస్తున్న భోజనంపై వాకబు చేశారు. కొంత మంది అవుట్సోర్సింగ్ ఉద్యోగులు సమయానికి రాకపోవడాన్ని గమనించిన జిల్లా కలెక్టర్ డాక్టర్లు, సిబ్బంది అందరూ సమయం ప్రకారం విధులకు హాజరు కావాలని, ఆలస్యంగా వచ్చిన వారందరికీ మేమోలు జారీ చేయాలని ఆస్పత్రి సూపరింటెండెంట్ నేత నరసింహారావును ఆదేశించారు. కాగా క్యాంటీన్ మరమ్మతులకు నిధులు మంజూరు చేయాలని సూపరింటీండెంట్ జిల్లా కలెక్టర్కు విన్నవించారు. జిల్లా కలెక్టర్ వెంట జిజిహెచ్ సూపరింటీండెంట్ నేత నరసింహారావు డిఆర్డిఓ శేఖర్ రెడ్డి, డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ నాగేష్, డాక్టర్ స్వరూప, డాక్టర్ వందన ఉన్నారు.

# మండలంలో ఖాళీగా ఉన్న రేషన్ డీలర్లను తక్షణమే నియమించాలి



**గుండాల, జనవరి 13 (ప్రజా జ్యోతి) :** గుండాల మండలంలో ఖాళీగా ఉన్న రేషన్ డీలర్ల నియామకాన్ని తక్షణమే చేపట్టాలని బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు.రేషన్ డీలర్లు లేకపోవడం వల్ల ప్రజలకు ప్రభుత్వం అందించే నిత్యావసర సరుకులు సకాలంలో అందడంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని వారు పేర్కొన్నారు.మండల పరిధిలోని గంగాపురం,రామారం, పాచిల్ల,గురుజుబావి తదితర గ్రామాల్లో ఖాళీగా ఉన్న రేషన్ డీలర్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో సంబంధిత అధికారులను కోరారు.ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు పింగళి విజయభాస్కర్ రెడ్డి,ఓబీసీ మాజీ ఉపాధ్యక్షులు జక్కుల రామచంద్ర యాదవ్, మాజీ జిల్లా కార్యవర్గ సభ్యుడు రావుల మల్లేష్, మండల జనరల్ సెక్రటరీ నాగిరెడ్డి,మండల కోశాధికారి పరమేశ్వరి, బీజేవైఎం మండల అధ్యక్షుడు సింగారం సోమరాజు సాయి తదితరులు పాల్గొన్నారు.

## కన్నుల పండుగగా గోదా రంగనాథ కళ్యాణం




**మెండోరా: జనవరి/13 (ప్రజా జ్యోతి)** మెండోరా మండల కేంద్రంలో శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో గోదా రంగనాథ కళ్యాణం కనుల పండుగగా జరిగింది గోదా రంగనాథ కళ్యాణం అంటే గోదా దేవి (ఆండాళ్) మరియు శ్రీ మహా విష్ణువు (రంగనాథ స్వామి) ల దివ్య వివాహ మహోత్సవం, దీనిని ధనుర్మాసంలో, ముఖ్యంగా భోగి రోజున, అంగరంగ వైభవంగా, భక్తిశ్రద్ధలతో, కుటుంబ సుఖ సంతోషాల కోసం నిర్వహిస్తారు. ఇది ప్రపంచవ్యాప్తంగా వైష్ణవ దేవాలయాలలో జరిగే ఒక ముఖ్యమైన వేడుక, దీనిలో పాల్గొనడం ద్వారా భక్తులకు విష్ణువు అనుగ్రహం లభిస్తుందని నమ్ముతారు, ఈ కళ్యాణ మహోత్సవ అనంతరం అన్న ప్రసాదం వితరణ జరిగింది . ఈ కార్యక్రమంలో వేల్పూరు మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తింటి ముత్యం రెడ్డి, సర్పంచ్ బుట్టడి ప్రమోద్ కుమార్,ఉప సర్పంచ్ మిట్టపల్లి రాజేశ్వర్,ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ కమిటీ సభ్యులు, చుట్టుపక్కల గ్రామాలలోని ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చారు.

## సిరికొండలో ఓటరు జాబితా పరిశీలనపై తహసీల్దార్ సూచనలు



**నిజామాబాద్ రూరల్: జనవరి, 13 (ప్రజా జ్యోతి)** సిరికొండ మండల ప్రజలు తమ పేర్లు ఓటరు జాబితాలో ఉన్నాయా లేదా అన్నది తప్పనిసరిగా పరిశీలించాలని మంగళవారం తహసిల్దార్ బి. రవీందర్ రావు సూచించారు. ఓటరు జాబితాలో పేరు లేకపోతే సంబంధిత బూత్ లెవల్ ఆఫీసర్ (బిఎల్ఓ)ను సంప్రదించి వెంటనే నమోదు చేసుకోవాలని తెలిపారు. ఓటర్ ఐడీ కార్డులో ఫోటో స్పష్టంగా లేకపోయిన వారు లేదా ఫోటో కనిపించని సందర్భాల్లో కొత్త ఫోటో అందజేస్తే, దాని స్థానంలో నవీకరించిన ఫోటోను ఓటరు గుర్తింపు కార్డులో నమోదు చేస్తామని పేర్కొన్నారు. అలాగే కుటుంబంలో లేదా బంధువులలో ఎవరైనా మరణించినట్లయితే, ఆ విషయాన్ని బిఎల్ఓలకు తెలియజేస్తే వారి పేర్లను ఓటరు జాబితా నుంచి తొలగిస్తామని తెలిపారు. ప్రస్తుతం ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని అమలు చేస్తున్న నేపథ్యంలో, వీఆర్వోలు, జిపిఓ లు నిర్వహిస్తున్న ఈ ప్రక్రియకు ప్రజలు పూర్తిగా సహకరించాలని తహసిల్దార్ కోరారు. 18 సంవత్సరాలు నిండిన అర్హులైన యువతీ యువకులు తప్పనిసరిగా ఓటరుగా నమోదు చేసుకుని ప్రజాస్వామ్య హక్కును వినియోగించుకోవాలని సూచించారు.


## ఉప్లూర్ గ్రామంలో రోడ్డు భద్రతపై అవగాహన కల్పించిన ఎస్సై అనిల్ రెడ్డి

– హెల్మెట్, సీట్‌బెల్ట్ తప్పనిసరి




**కమ్మర్ పల్లి జనవరి 10, ప్రజా జ్యోతి** కమ్మర్‌పల్లి మండలం ఉప్లూర్ గ్రామంలో గ్రామ పంచాయతీ ఆవరణలో రోడ్డు ప్రమాదాలు తగ్గించేందుకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహిచ్చారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలందరితో రోడ్డు భద్రత ప్రతిజ్ఞ చేయించారు. ఎస్సై అనిల్‌రెడ్డి మాట్లాడుతూ గ్రామస్థాయిలో ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలన్నారు. అలాగే నాలుగు చక్రాల వాహనదారులు సీట్‌బెల్ట్ వినియోగించాల్సిన అవసరాన్ని వివరించారు. వేగ నియంత్రణ పాటించడం, మద్యం సేవించి వాహనం నడపరాదనే అంశాలపై విస్తృత అవగాహన కల్పించారు. అదే ప్రాంతానికి చెందిన రోడ్డు ప్రమాద బాధితులు, వారి కుటుంబ సభ్యులు తమ అనుభవాలను పంచుకొని ప్రమాదాల తీవ్రతను ప్రజలకు వివరించారు. సురక్షిత డ్రైవింగ్ అలవాట్లు పాటిస్తే రోడ్డు ప్రమాదాలు ఎలా తగ్గుతాయో వివరించడంతో పాటు, అత్యవసర పరిస్థితుల్లో ప్రాణాలు కాపాడే బేసిక్ లైఫ్ సపోర్ట్ (బీఎల్ఎస్) పద్ధతులపై అవగాహన కల్పించారు. గ్రామ ప్రజలందరూ రోడ్డు భద్రత బాధ్యతల్లో భాగస్వాములుగా మారాలని, ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలు పాటిస్తూ ఇతరులకు ఆదర్శంగా నిలవాలని ఎస్సై సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శైలేందర్,ఉప సర్పంచ్ ముత్యం, పోలీస్ సిబ్బంది, 108 అంబులెన్స్ సిబ్బంది గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## చౌట్‌పల్లిలో పీహెచ్‌సీ ఆకస్మిక తనిఖీ చేసిన డీఎంహెచ్‌వో రాజశ్రీ




**కమ్మర్‌పల్లి జనవరి 13,ప్రజా జ్యోతి.** కమ్మర్‌పల్లి మండలం చౌట్‌పల్లి గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రాజశ్రీ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పీహెచ్‌సీలోని సిబ్బంది హాజరు పట్టికను పరిశీలించడంతో పాటు,కేంద్రం పరిధిలో అమలవుతున్న ఆరోగ్య కార్యక్రమాల పురోగతిని సమీక్షించారు. అలాగే ఈ రోజు నిర్వహిస్తున్న,అమ్మఒడి' కార్యక్రమాన్ని పరిశీలించి,గర్భిణీ స్త్రీలకు అందుతున్న వైద్య సేవలపై వారిని అడిగి తెలుసుకున్నారు. గర్భిణీ మహిళలకు ప్రభుత్వం అందిస్తున్న కానుకలను పరిశీలించిన డాక్టర్ రాజశ్రీ, ప్రతి గర్భిణీ స్త్రీకు ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే కాన్పులు జరిగేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. మహిళా ఆరోగ్య కార్యక్రమాల అమలుపై ప్రత్యేకంగా దృష్టి సారించిన ఆమె,మహిళలకు అందుతున్న సేవల నాణ్యతను పరిశీలించారు. సిబ్బంది సమయపాలన పాటిస్తూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు. ప్రజారోగ్య పరిరక్షణే లక్ష్యంగా పని చేయాలని,నిర్లక్ష్యం సహించబోమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి స్పందన,ఆరోగ్య విస్తరణ అధికారి సత్యనారాయణ,ఆరోగ్య పర్యవేక్షకులు స్వరూప, పద్మ,వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచుల ఫోరం మండల అధ్యక్ష, కార్యదర్శులకు సన్మానం

**ఇందల్వాయి( ప్రజా జ్యోతి న్యూస్ ) జనవరి. 13** ఇందల్వాయి మండల సర్పంచుల పోరంల మండల అధ్యక్షులు సుదర్శన్ నాయక్, ప్రధాన కార్యదర్శి రోహిత్ గౌడ్ లను మంగళవారం భారతీయ రాష్ట్ర సమితి రాష్ట్ర సీనియర్ నాయకులు పాశం కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఇందల్వాయి మండలాన్ని అన్నివిధాల అభివృద్ధి జరిగేలా సర్పంచులు కృషి చేయాలన్నారు. అలాగే మండలంలోని ప్రతి గ్రామంలో అభివృద్ధి పథంలో దూసుకెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మోతుకూరి నవీన్ గౌడ్,గట్టు కడారి, ఇందల్వాయి తాండ గ్రామ శాఖ అధ్యక్షులు వసంత్రావు,డాక్టర్ శ్రీధర్, నారా గౌడ్,గొల్ల సాయిలు,యు రాజు, బోదరి గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.



## సామాన్య విద్యార్థుల భవిష్యత్తు తరాల

– కొరకు ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ – నిర్మాణానికి అనువైన స్థలాలను పరిశీలించిన కలెక్టర్




**ఆర్మూర్, జనవరి 13(ప్రజా జ్యోతి)** ఆర్మూర్ అన్ని హంగులతో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నెలకొల్పుతున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్, వసతి గృహ సముదాయాల నిర్మాణాల కోసం ఎంపిక చేసిన స్థలాలను కలెక్టర్ ఇలా త్రిపాఠి మంగళవారం పరిశీలించారు. ఆర్మూర్ శివారులోని పిప్రి రోడ్డులో గల స్థలంతో పాటు, అంకాపూర్ శివారులోని స్థలాన్ని స్థానిక రెవెన్యూ అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో సందర్శించారు. ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మాణానికి అనువైన పరిస్థితులు, అనుకూల వాతావరణం, రవాణా సదుపాయం, విద్యార్థులకు ఏ మేరకు భద్రత ఉంటుంది, నేల స్వభావం తదితర అంశాలను నిశితంగా పరిశీలించారు. సమగ్ర సమగ్ర వివరాలతో ప్రతిపాదనలు పంపాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం అధునాతన వసతి, సదుపాయాలతో సమీకృత రెసిడెన్షియల్ పాఠశాలలను ఏర్పాటు చేస్తోందని అన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలకు చెందిన విద్యార్థులందరికీ ఒకే సముదాయంలో అన్ని అధునాతన సౌకర్యాలతో వసతిని కల్పిస్తూ, ఉన్నత ప్రమాణాలతో కూడిన నాణ్యమైన విద్యను అందించాలనే సంకల్పంతో అందరికీ ఆదర్శంగా నిలిచేలా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లను ప్రభుత్వం అందుబాటులోకి తెస్తోందని అన్నారు. ఇప్పటికే మంజూరీలు తెలుపబడిన ఆయా నియోజకవర్గాలలో వీటి నిర్మాణాలు ప్రారంభం అయ్యేలా చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ తెలిపారు. కలెక్టర్ వెంట ఆర్మూర్ సబ్ కలెక్టర్ అభిగ్యాన్ మాల్వియ, ట్రైనీ కలెక్టర్ కరోలిన్ చింగ్తియాన్ మావీ, రెవెన్యూ, ఇంజినీరింగ్ విభాగం సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రాలపై సీడీపీఓ సౌభాగ్య ఆకస్మిక తనిఖీ

– రికార్డుల నిర్వహణలో నిర్లక్ష్యంపై ఆగ్రహం: మెమో జారీ హెచ్చరిక




**బాన్సువాడఆర్ సి/బీర్కూర్ జనవరి 13(ప్రజా జ్యోతి)** బీర్కూరు మండలంలోని కిష్టాపూర్, సాంబాపూర్ గ్రామాల అంగన్వాడీ కేంద్రాలను సిడిపిఓ సౌభాగ్య మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కేంద్రాలలోని రికార్డులను పరిశీలించి, గర్భిణీ మహిళలు మరియు చిన్నారులకు అందుతున్న పోషకాహారంపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. గర్భిణీ మహిళలకు ప్రభుత్వం అందిస్తున్న గుడ్లు, పోషకాహారం సక్రమంగా పంపిణీ అవుతున్నాయా లేదా అని సిడిపిఓ ఆరా తీశారు. అంగన్వాడీ కార్యకర్తల పనితీరును నేరుగా పరిశీలించి, నమోదు పుస్తకాల్లో ఉన్న వివరాలను చదివి వినిపించాలని సూచించారు. సాంబాపూర్ అంగన్వాడీ కేంద్రంలో కార్యకర్త (టీచర్) గంగమణి అటెండెన్స్ రిజిస్టర్‌లో నమోదు చేసిన పేర్లను చదివి వినిపించడంలో విఫలమవడంతో సిడిపిఓ సౌభాగ్య అసంతృప్తి వ్యక్తం చేశారు. అలాగే గోడపై ఉన్న మ్యాప్‌లోని అక్షరాలను పిల్లలకు చదివి వినిపించమని చెప్పగా ఆమె చదవలేకపోయారు. స్థానిక సర్పంచ్ రామచందర్ సమక్షంలో రిజిస్టర్‌లోని వివరాలను వివరించమని అడిగినా సరైన సమాధానం ఇవ్వకపోవడంతో, విధుల నిర్వహణలో నిర్లక్ష్యం వహించినందుకు గంగమణికి మెమో జారీ చేస్తామని సిడిపిఓ హెచ్చరించారు. ఈ సందర్భంగా సిడిపిఓ సౌభాగ్య మాట్లాడుతూ, “అంగన్వాడీ కేంద్రాలు చిన్నారుల భవిష్యత్తుకు పునాది వంటివి. రికార్డుల నిర్వహణ, పిల్లల బోధన, గర్భిణీ మహిళలకు అందే పోషకాహారంలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావు ఉండకూడదు” అని స్పష్టం చేశారు.

## స్వచ్ఛభారత్‌లో సర్పంచ్ అనిల్ కుమార్



**బాన్సువాడ ఆర్ సి జనవరి 13 (ప్రజా జ్యోతి)** బీర్కూర్ మండలంలోని బరంగి ఏడికి గ్రామంలో మూడవరోజు స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా సర్పంచ్ రేంజర్ల అనిల్ కుమార్ ఆధ్వర్యంలో పరిశుభ్రత కార్యక్రమం క్రమం నిర్వహించారు ఈ సందర్భంగా సర్పంచ్ అనిల్ కుమార్ మాట్లాడుతూ పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని నీటి సమస్య గాని డ్రైనేజ్ సమస్య గాని ఏవైనా ఉన్నట్లయితే తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కోటగిరి గంగొండా ,దేవానంద్ దేశాయ్ ,తమ్మయ్య బాబు అన్నం అనిల్ లక్కపల్లి హనుమాన్లు, సాయిలు, బాలేష్ ,వడ్ల యాదవరావు ,లక్కపల్లె శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## బతుకమ్మ క్యాలెండర్ ఆవిష్కరణ

- బతుకమ్మ పత్రికకు శుభాకాంక్షలు
- సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు సుదర్శన్ నాయక్,
- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నవీన్ గౌడ్
- ఎంపీడీవో అనంతరావు




**ఇందల్వాయి (ప్రజా జ్యోతి న్యూస్) జనవరి. 13** ఇందల్వాయి మెడల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మంగళవారం బతుకమ్మ పత్రిక క్యాలెండర్ ను సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు సుదర్శన్ నాయక్, ఎంపీడీవో అనంతరావు,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మోత్కూరి నవీన్ గౌడ్ లు ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ గ్రామాలలో ఉన్న సమస్యలను నిజాలను నిర్భయంగా బతుకమ్మ పేపర్ ద్వారా తమ దృష్టికి తీసుకురావాలన్నారు. వాటిని వెంటనే పరిష్కరించే దిశగా చూస్తామన్నారు. అనంతరం బతుకమ్మ పత్రికకు శుభాకాంక్షలు తెలిపారు. కొద్ది పాటీ కాలంలోనే ఎంతోమంది పాఠకులలో చేరి మన్ననలు పొందుతుందని అన్నారు. బతుకమ్మ పత్రిక అంటేనే ఎలాంటి రాజకీయ పార్టీకి కొమ్ముకాయకుండా నిజాలను నిర్భయంగా రాస్తూ అతీత కాలంలోని అనేకమంది పాఠకులను సొంతం చేసుకున్న ఘనత అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారులు,ఉపాధి హామీ సిబ్బంది, బతుకమ్మ విలేఖరి జెగ్గ రాములు తదితరులు పాల్గొన్నారు.


## కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ చేసిన పోచారం, కాసుల




**బాన్సువాడ ఆర్ సి (బీర్కూర్) జనవరి 13 (ప్రజా జ్యోతి)** బాన్సువాడ పట్టణ కేంద్రంలోని నివాసంలో బాన్సువాడ నియోజక వర్గం బాన్సువాడ మున్సిపాలిటీ, బాన్సువాడ గ్రామీణ, బిర్కూర్ మండలాల 96 మంది కళ్యాణ లక్ష్మి మరియు షాది ముబారక్ లబ్ధిదారులకు రూ 96,11,136/- ల చెక్కులను పంపిణీ చేసిన తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజక వర్గ శాసన సభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి రాష్ట్ర అగ్రోస్ ఛైర్మన్ కాసుల బాలరాజు బాన్సువాడ నియోజక వర్గ బాన్సువాడ మున్సిపాలిటీ , బాన్సువాడ గ్రామీణ, బీర్కూర్ మండలాల ప్రజాప్రతినిధులు, నాయకులు, లబ్ధిదారులు. పాల్గొని మండలాల వారిగా కల్యాణ లక్ష్మి మరియు షాది ముబారక్ చెక్కులు బాన్సువాడ గ్రామీణ మండలం 40 మంది లబ్ధిదారులకు రూ 40,04,640/- ల చెక్కులను పంపిణీ చేశారుబాన్సువాడ మున్సిపాలిటీ 37 మంది లబ్ధిదారులకు రూ 37,04,292/- బీర్కూర్ మండలం 19 మంది లబ్ధిదారులకు రూ 19,02,204/- మొత్తం నియోజక వర్గం లో 96 మంది కళ్యాణ లక్ష్మి మరియు షాది ముబారక్ లబ్ధిదారులకు రూ. 96,11,136 /- అందజేశారు.

## తెలంగాణకు కేసీఆర్ బీఆర్ఎస్ పార్టీ శ్రీరామరక్ష

– కామారెడ్డి మాజీ శాసనసభ్యులు గంప గోవర్ధన్



**కామారెడ్డి ప్రతినిధి జనవరి 13. (ప్రజాజ్యోతి)** మంగళవారం కామారెడ్డి జిల్లా కేంద్రంలో బీజేవైఎం నాయకులు బిజెపి పార్టీకి రాజీనామా చేసి బిఆర్ఎస్ పార్టీ కెసిఆర్ నాయకత్వమే శ్రీరామరక్ష అని చెప్పి నమ్మి బిఆర్ఎస్ పట్టణ యువజన విభాగం అధ్యక్షులు చెలిమెల భాను ప్రసాద్ ఆధ్వర్యంలో గంప గోవర్ధన్ చేతుల మీదుగా బొంబాయి సాయి ప్రమోద్ రెడ్డి వాళ్ళ మిత్ర బృందానికి బిఆర్ఎస్ కండువా వేసి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించడం జరిగింది. ఈ సందర్భంగా కామారెడ్డి మాజీ శాసనసభ్యులు గంప గోవర్ధన్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అధికారులు ఉన్నటువంటి కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిందని ఈ మోసాన్ని చూసి బిజెపి కాంగ్రెస్ పార్టీలో చెందినటువంటి యువకులు బిఆర్ఎస్ పార్టీ చేసిన అభివృద్ధి బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని అన్నారు తెలంగాణ అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్ కేసీఆర్ బిఆర్ఎస్ అని అన్నారు రాబోవు రోజుల్లో కేంద్రంలో ఉన్నటువంటి బిజెపి రాష్ట్రంలో ఉన్నటువంటి కాంగ్రెస్ ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై యువకులందరినీ సమీకరించి ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజాపోరాటం చేస్తామని అన్నారుతెలంగాణ అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్ కేసీఆర్ బిఆర్ఎస్ అని అన్నారు రాబోవు రోజుల్లో కేంద్రంలో ఉన్నటువంటి బిజెపి రాష్ట్రంలో ఉన్నటువంటి కాంగ్రెస్ ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై యువకులందరినీ సమీకరించి ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజాపోరాటం చేస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు జూకంటి ప్రభాకర్ రెడ్డి బిఆర్ఎస్ యువజన విభాగం పట్టణ అధ్యక్షులు చెలిమెల భాను ప్రసాద్ ఉపాధ్యక్షులు గడికింది చంద్రకాంత్ కోశాధికారి సాయి మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి మాజీద్ యూత్ నాయకులు బాబా గౌడ్ సమీర్ సాయి బషీర్ అమాన్ తో పాటు 20 మంది బిజెపి నుండి బిఆర్ఎస్ పార్టీలో చేరడం జరిగింది.

## కళ్యాణ లక్ష్మీ షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ చేసిన యువ కాంగ్రెస్ నాయకుడు శశికాంత్



**బాన్సువాడ ఆర్ సి/బీర్కూర్ జనవరి 13 (ప్రజా జ్యోతి)** బీర్కూరు మండలంలోని కిష్టాపూర్ గ్రామానికి చెందిన లబ్ధిదారులకు కాంగ్రెస్ యువ నాయకులు యూత్ ఐకాన్ శశికాంత్ ఏఎంసీ వైస్ చైర్మన్ యామరాములు కిష్టాపూర్ సర్పంచ్ మనవ గంగన్న షాదీ ముబారక్ కళ్యాణ లక్ష్మి చెక్కులను అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదలకు కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమం వైపు పెద్ద పీట వేస్తుందని తెలిపారు .

# మురికి కాలువల శుభ్రతపై సర్పంచ్ ఫోకస్

– కలన్ శెట్టిపల్లి గ్రామంలో పరిశుభ్రతకు ప్రాధాన్యం



**వెల్దుర్తి ప్రజాజ్యోతి జనవరి 13** వెల్దుర్తి మండలం కలన్ శెట్టిపల్లి గ్రామంలో గ్రామ సర్పంచ్ పడిగి శేఖర్ చొరవతో మురికి కాలువల శుభ్రత పనులు జోరుగా కొనసాగుతున్నాయి. ఇటీవల కురిసిన వర్షాల కారణంగా గ్రామంలోని మురికి కాలువల్లో చెత్త, మట్టి పేరుకుపోయి దోమల వ్యాప్తి పెరిగి గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ పరిస్థితిని గమనించిన సర్పంచ్ శేఖర్ ప్రజల ఆరోగ్యం, పరిశుభ్రతకు ప్రథమ ప్రాధాన్యం ఇస్తూ వెంటనే చర్యలు చేపట్టారు. గ్రామంలోని మురికి కాలువల్లో పేరుకుపోయిన చెత్త, మట్టిని తొలగించేందుకు శుభ్రత కార్యక్రమాలు ప్రారంభించారు. గ్రామాన్ని పరిశుభ్రమైన, ఆరోగ్యవంతమైన వాతావరణంతో ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాలు కొనసాగుతున్నాయని సర్పంచ్ శేఖర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ స్వప్న గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యం

– "అరైవ్ అలైమ నినాదంతో
రోడ్డు భద్రతపై ప్రజల్లో చైతన్యం: సీఐ రంగ కృష్ణ




**తూప్రాన్ ప్రజాజ్యోతి జనవరి 13** రోడ్డు భద్రతా మాసోత్సవాన్ని పురస్కరించుకుని "అరైవ్ -- అలైమ కార్యక్రమంలో భాగంగా భవిష్యత్తులో రోడ్డు ప్రమాద రహిత సమాజం నిర్మాణం, ప్రమాదాల్లో మరణాల నియంత్రణ లక్ష్యంగా తూప్రాన్ పట్టణంలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో విస్తృత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. తూప్రాన్ సీఐ రంగ కృష్ణ , ఎస్ఐలు జ్యోతి, యాదగిరి నేతృత్వంలో "అరైవ్ అలైమ అనే నినాదంతో ప్రజలకు రోడ్డు భద్రతపై చైతన్యం కల్పించారు. ఈ సందర్భంగా సిఐ రంగాకృష్ణ మాట్లాడుతూ రోడ్డు భద్రతా నిబంధనలు పాటించకపోతే క్షణాల్లో ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు. హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలి, సీట్‌బెల్ట్ వినియోగించాలి, మద్యం సేవించి వాహనం నడపకూడదు, అధిక వేగాన్ని పూర్తిగా నివారించాలని స్పష్టం చేశారు. రోడ్డు ప్రమాదాల వల్ల జరిగే ప్రాణ నష్టం, ఆర్థిక నష్టం మాత్రమే కాకుండా కుటుంబాలు ఎదుర్కొనే బాధలు, మానసిక వేదనలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పాల్గొన్న రోడ్డు ప్రమాదాల బాధితులు తమ జీవిత అనుభవాలను ప్రజలతో పంచుకోవడం అందరినీ కలిచివేసింది. ప్రమాదాల వల్ల తాము ఎదుర్కొన్న కష్టాలు ప్రజల్లో లోతైన ఆలోచనను కలిగించాయని పోలీసులు తెలిపారు. ప్రాణాలతో గమ్యం చేరుకోవడమే నిజమైన విజయమని, ప్రతి వాహనదారుడు బాధ్యతతో వాహనం నడిపితేనే ప్రమాదాలు తగ్గుతాయని పోలీసులు సూచించారు. ఈ అవగాహన కార్యక్రమం ప్రజల్లో రోడ్డు భద్రతపై గట్టి సందేశాన్ని ఇచ్చిందని స్థానికులు అభిప్రాయపడ్డారు.

## మహీంద్రా అండ్ మహీంద్రా
## లిమిటెడ్ ఫామ్ డివిజన్, జహీర్‌బాద్ డ్రైవర్ల కోసం వైద్య శిబిరం

– భద్రత వైపు ఒక అడుగు




**జహీరాబాద్, జనవరి 13( ప్రజా జ్యోతి న్యూస్ )** మహీంద్రా అండ్ మహీంద్రా లిమిటెడ్ ఫామ్ డివిజన్, జహీర్‌బాద్, ఇటీవల మా ప్లాంట్‌లో డ్రైవర్ల కోసం ఒక వైద్య శిబిరాన్ని నిర్వహించింది. ఈ శిబిరం కంటి చెవి పరీక్షలు, బిపి తనిఖీలు, డయాబెటిస్ స్క్రీనింగ్‌లను అందించింది - వివిధ రాష్ట్రాల నుండి మా ప్లాంట్‌కు మెటీరియల్‌ను డెలివరీ చేయడానికి ప్రయాణించిన మా కష్టపడి పనిచేసే డ్రైవర్లకు ఇది చాలా అవసరమైన చొరవ. మా విలువైన డ్రైవర్ల శ్రేయస్సును నిర్ధారించడం మరియు రహదారి భద్రతను ప్రోత్సహించడం ఈ ప్రయత్నం లక్ష్యం. ఈ అద్భుతమైన అడుగు వేసినందుకు బృందానికి ధన్యవాదాలు తెలిపారు. ఈ చొరవలో ప్లాంట్ హెడ్ వెట్సా సీతారామయ్య, తయారీ హెడ్ గణేష్ కల్బైత్, అడ్మిన్ హెడ్ శ్రీకాంత్ మొగులల్, అడ్మిన్ డ సిఎస్ఆర్ హెడ్ సునీల్ కుమార్ మరియు జలంధర్ రెడ్డి పాల్గొన్నారు.

# ఘనంగా రేణుకా ఎల్లమ్మ అభిషేకం



**కొల్చారం (ప్రజాజ్యోతి) జనవరి 13:** : ఆదిశక్తి పరాశక్తి రేణుకా ఎల్లమ్మను దర్శించుకుంటే అన్ని శు భాలే కలుగుతాయని కొమ్ముల స్వాతి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. మండల పరిధిలో ని పోతం శెట్టిపల్లి శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయం లో మంగళవారం నాడు కొమ్ముల స్వాతి శ్రీనివాస్ గౌడ్ దంపతులచే శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయంలో అభిషేక, అలంకరణ, అర్చన కార్యక్రమం నిర్వహించగా ఆలయ అర్చకులు మహేష్ మంత్రోచ్ఛహరణల మధ్య ఘనంగా జరిపారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై తీర్థ ప్రసాదాలు స్వీకరించి అన్నదాన వితరణ లో పాల్గొన్నారు. . ఈ కార్యక్రమంలో సర్పంచ్ పాతూరి దయాకర్ గౌడ్, మాజీ సర్పంచ్ కొమ్ముల యాదగౌడ్, శ్రీశైలం గౌడ్, రామకృష్ణ గౌడ్, యాదగిరి గౌడ్, శ్రీనివాస్ గౌడ్, రాజుగౌడ్,వెంకగౌడ్, ధర్మవిర్ గౌడ్, అంజగౌడ్, కృష్ణగౌడ్, ఏగొండ గౌడ్, రాజు గౌడ్ తదితరులు ఉ న్నారు.

## రమేష్ ఫౌండేషన్
# ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు



**సిద్దిపేట అర్బన్, జనవరి 13(ప్రజాజ్యోతి):-** సిద్దిపేట పట్టణంలోని భారత్ నగర్ లో మాజీ మున్సిపల్ చైర్మన్ విగ్రహం వద్ద బి రమేష్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలను ఘనంగా నిర్వహించారు. బి రమేష్ ఫౌండేషన్ చైర్మన్ మాజీ మున్సిపల్ కౌన్సిలర్ బాసంగారి వెంకట్ పిల్లలకు పతంగులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం బి రమేష్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలను ఘనంగా నిర్వహిస్తామని తెలిపారు. గత 15 సంవత్సరాల నుండి తన తండ్రి గారి పేరిట బి రమేష్ ఫౌండేషన్ స్థాపించి ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు.





# ఓవర్ టేక్ చేస్తూ బ్రేక్‌ను ఢీకొట్టబోయిన ఆర్టీసీ బస్సు...!



– ఆర్టీసీ డ్రైవర్ నిర్లక్ష్యం.. త్రుటిలో తప్పిన పెను ప్రమాదం..!
– ప్రాణాపాయం నుండి బయటపడ్డ ద్విచక్ర వాహనదారుడు

**నర్సాపూర్, జనవరి 13 (ప్రజాజ్యోతి)** నర్సాపూర్ – మెదక్ ప్రధాన రహదారిపై ఆర్టీసీ బస్సు డ్రైవర్ అతివేగం, నిర్లక్ష్యం కారణంగా ఓ ద్విచక్ర వాహనదారుడు తృటిలో ప్రాణాపాయం నుండి బయటపడ్డాడు. నర్సాపూర్ పట్టణ పరిధిలోని చిన్నచింతకుంట గేట్ సమీపంలో మంగళవారం ఈ ఘటన చోటుచేసుకుంది. రెడ్డిపల్లి గ్రామం నుండి నర్సాపూర్ వైపు ఒక వ్యక్తి తన ద్విచక్ర వాహనంపై నిబంధనల ప్రకారం రోడ్డుకు ఎడమ వైపున ప్రయాణిస్తున్నాడు. అదే సమయంలో నర్సాపూర్ నుండి మెదక్ వైపు వెళ్తున్న ఒక ప్రైవేట్ బస్సును ఓవర్ టేక్ చేస్తూ, వెనుక నుంచి వస్తున్న ఆర్టీసీ బస్సు ఒక్కసారిగా రాంగ్ రూట్ లోకి దూసుకువచ్చింది. బైక్ ను బస్సు బలంగా ఢీకొట్టబోయిన క్రమంలో, ద్విచక్ర వాహనదారుడు అప్రమత్తమై 5 సెకన్ల పాటు బ్రేక్ వేయడంతో పెను ప్రమాదం తప్పింది. లేదంటే బస్సు కింద పడి తీవ్ర ప్రాణనష్టం జరిగి ఉండేది.

**డ్రైవర్ నిర్లక్ష్యం.. బాధితుడిపైనే నిందలు**

ప్రమాదం తప్పిన తర్వాత సదరు వాహనదారుడు ఆర్టీసీ డ్రైవర్‌ను నిలదీయగా, డ్రైవర్ బాధ్యతారాహిత్యంగా వ్యవహరించాడు. తన తప్పును ఒప్పుకోవాల్సింది పోయి.. "నువ్వే రాంగ్ రూట్ లో వచ్చావు" అంటూ బాధితుడిపైనే నిందలు వేసే ప్రయత్నం చేశాడు. అంతేకాకుండా, "నేను బ్రేక్ వేసి ఉండకపోతే ఎగిరి అవతల పడేవాడివి" అంటూ చిన్నచూపుగా మాట్లాడడం అక్కడున్న వారిని విస్మయానికి గురిచేసింది. మరోవైపు, రోడ్డు భద్రతా మాసోత్సవాలు జరుగుతున్న తరుణంలో బాధ్యతాయుతమైన ఆర్టీసీ డ్రైవర్లు ఇలా నిర్లక్ష్యంగా వాహనాలు నడపడంపై ప్రయాణికులు మండిపడుతున్నారు. ఉన్నతాధికారులు స్పందించి సదరు డ్రైవర్‌పై చర్యలు తీసుకోవాలని ద్విచక్ర వాహనదారుడు, స్థానికులు కోరారు.

# దేశానికి అన్నం పెట్టె రైతన్న పంటకు మద్దతు ధర కలేనా?

- ఉల్లి రైతులకు దిక్కెవరు? ప్రభుత్వం ఆదుకోదా?
- పోరాటాలతోనే రైతుల సమస్యలు పరిష్కారం
- సబ్ కలెక్టర్ ఉమా హారతికి వినతిపత్రం
- గుజ్జపు మచ్చేందర్ టీం రైతు బృందం









**నారాయణఖేడ్ జనవరి 13 (ప్రజా జ్యోతి )** సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ పట్టణంలోని రాజీవ్ చౌరస్తాలో ఉల్లి రైతులతో మహాధర్నాను జిఎంఆర్ ఫౌండేషన్ చైర్మన్ బి ఆర్ ఎస్ నాయకులు గుజ్జపు బచ్చేందర్, టీం సభ్యులు, రైతులతో మహా ధర్నా నిర్వహించారు. అనంతరం సబ్ కలెక్టర్ కార్యాలయానికి రైతులు ర్యాలీగా వెళ్లి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా గుజ్జపు మచ్చేందర్ మాట్లాడుతూ..,...దేశానికి రైతన్న పంటకు మద్దతు ధర కలేనా?అని ఉల్లి రైతులకు దిక్కెవరు? అని ప్రభుత్వం ఆదుకోదా?అని తెలిపారు. పోరాటాలతోనే రైతుల సమస్యలు పరిష్కారం అవుతాయాని, ఉల్లిని పండించిన రైతుల కళ్ళలో కన్నీళ్లు మిగులు తున్నాయని, ఉల్లి రైతులు ప్రస్తుతం తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారనితెలిపారు. ఉల్లి పంట సాగు కోసం విత్తనాలు, ఎరువులు, మందులు, కూలీల ఖర్చులు విపరీతంగా పెరిగిపోయాయని తెలిపారు. అయినప్పటికీ రైతు పండించిన పంటకు సరైన ధర లభించకపోవడంతో రైతులు తీవ్ర నష్టాల పాలవుతున్నారన్నారు. ఈ పరిస్థితి రైతుల జీవనాధారాన్ని పూర్తిగా దెబ్బతీస్తోందని, ఈ సమస్యలపై ప్రభుత్వం వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని, భారత రాష్ట్ర సమితి పార్టీ నారాయణఖేడ్ నియోజకవర్గం తరపున జిఎంఆర్ ఫౌండేషన్ చైర్మన్ బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు మచ్చేందర్ నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ ఉమా హారతికి వినతి పత్రం ఇచ్చి ఉల్లి రైతుల కన్నీటి బాధను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి రైతుల న్యాయమైన కోరికలు తీర్చే విధంగా కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా మచ్చేందర్ మాట్లాడుతూ,....ఇది ఎటువంటి రాజకీయ అంశం కాదని,పూర్తిగా రైతు బతుకు కోసం సాగుతున్న న్యాయమైన పోరాటమని స్పష్టం చేశారు. ఉల్లి విత్తనాల ధరలు గతంలో ఎన్నడూ లేనంతగా పెరిగిపోయాయని, ప్రభుత్వం విత్తనాల ఖర్చులను భరించకపోవడం వల్ల రైతులు అప్పులు చేసి పంట సాగు చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. పంట చేతికి వచ్చే సమయానికి ధరలు పడిపోవడంతో రైతులు తీవ్ర అప్పుల భారంలో కూరుకుపోతున్నారని తెలిపారు. ప్రస్తుతం మార్కెట్లో ఉల్లి ధరలు తీవ్రంగా పడిపోయాయని, రైతుకు కనీసం క్వింటాలుకు ఏడు వందల ఇరవై రూపాయల ధర కూడా రావడం లేదని పేర్కొన్నారు. ఉల్లి రైతులకు కనీస మద్దతు ధరను క్వింటాలుకు ఏడు వందల ఇరవై రూపాయలుగా ప్రకటించకపోతే ఉల్లి సాగు పూర్తిగా నష్టసాధనంగా మారుతుందని హెచ్చరించారు. ఈ పరిస్థితి కొనసాగితే భవిష్యత్తులో రైతులు ఉల్లి సాగును వదిలివేయాల్సిన దుస్థితి ఏర్పడుతుందని అన్నారు. ప్రతి మండలంలో ఉల్లి నిల్వ గిడ్డంగులు లేకపోవడం రైతులకు పెద్ద సమస్యగా మారిందని తెలిపారు. నిల్వ సౌకర్యాలు లేకపోవడంతో రైతులు వెంటనే పంటను అమ్ముకోవాల్సి వస్తోందని, ఈ పరిస్థితిని దళారులు అవకాశంగా మార్చుకుని అతి తక్కువ ధరలకు పంటను కొనుగోలు చేస్తున్నారని ఆరోపించారు. దీని వల్ల రైతులు తీవ్రంగా నష్టపోతుండగా, దళారులు మాత్రమే లాభాలు పొందుతున్నారని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం ఉల్లి ఎగుమతులపై విధించిన ఆంక్షలను వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ఎగుమతులు ప్రారంభిస్తే మార్కెట్లో ధరలు స్థిరపడతాయని, రైతుకు గిట్టుబాటు ధర లభిస్తుందని తెలిపారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం నేరుగా ఉల్లి కొనుగోలు చేపట్టి రైతును ఆదుకోవాలని, దళారుల దోపిడీకి పూర్తిగా అడ్డుకట్ట వేయాలని కోరారు. రైతు లేకపోతే సమాజానికి ఆహారం ఉండదని, రైతే దేశానికి పునాది అని గుజ్జపు మచ్చేందర్ స్పష్టం చేశారు. రైతు శ్రమకు గౌరవం ఇవ్వాల్సిన బాధ్యత ప్రభుత్వాలదేనని తెలిపారు. గౌరవనీయులైన ఉమా హారతి సబ్ కలెక్టర్ ఈ సమస్యలన్నించి ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి తక్షణమే సానుకూల నిర్ణయాలు తీసుకోవాలని వినమ్రంగా కోరారు. రైతుల సమస్యలను ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తే నారాయణఖేడ్ నియోజకవర్గ రైతులతో కలిసి ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. రైతులకు న్యాయం జరిగే వరకు ఈ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు.

**రైతుల ప్రధాన డిమాండ్లు:**

ఉల్లి విత్తనాల ఖర్చును ప్రభుత్వమే పూర్తిగా భరించాలని, ఉల్లి రైతులకు క్వింటాలుకు కనీస మద్దతు ధరగా ఏడు వందల ఇరవై రూపాయలు ప్రకటించాలని, ప్రతి మండలంలో ఉల్లి నిల్వ గిడ్డంగులు ఏర్పాటు చేయాలని, ఉల్లి ఎగుమతులపై ఉన్న ఆంక్షలను వెంటనే ఎత్తివేయాలని, దళారుల దోపిడీని అరికట్టి ప్రభుత్వం నేరుగా ఉల్లి కొనుగోలు చేయాలతెలిపారు. ఈ కార్యక్రమం లో గుజ్రపు మచ్చింద్ర టీం సభ్యులు, బి ఆర్ ఎస్ పారీ నాయకులు, రైతులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

## బస్వాపూర్, మామిడి యాలలో సంక్రాంతి ముగ్గుల పోటీలు

– విజేతలకు బహుమతుల ప్రధానం




**ములుగు జనవరి 13 (ప్రజా జ్యోతి)** సంక్రాంతి పండుగను పురస్కరించుకొని మండలంలోని ఆయా గ్రామాలలో ముగ్గుల పోటీలు నిర్వహించి బహుమతులను ప్రధానం చేస్తున్నారు. ఇందులో భాగంగా బస్వాపూర్ ఆర్ అండ్ ఆర్ కాలనీ మామిడియాల గ్రామాలలో సర్పంచులు అక్బర్,ఎడ్ల పోచయ్య ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించగా గ్రామాలలోని మహిళలు ఉత్సాహంగా పాల్గొని పలు రకాల రంగులతో ముగ్గులు వేసి వారి యొక్క ప్రతిభను ముగ్గుల రూపకంగా ప్రజల ముందు ఉంచారు. అనంతరం న్యాయ నిర్ణేతలైన ఆయా గ్రామాల సర్పంచులు గ్రామ పెద్దలు విజేతలుగా ఎంపిక చేసి ప్రథమ,ద్వితీయ,తృతీయ విభాగాలుగా ఎంపిక చేశారు. మామిడియాల గ్రామంలో ప్రథమ బహుమతిని నన్నెపు రెడ్డి సంధ్యారాణి,ద్వితీయ బహుమతిని పెద్దల మౌనిక,తృతీయ బహుమతిని సాహితీ,రమ్య,అనూష గెలుపొందగా వారికి మండల అభివృద్ధి అధికారిని మేరి స్వర్ణకుమారి,సర్పంచ్ ఎడ్ల పోచయ్యతో కలిసి బహుమతులను అందజేశారు. అలాగే బస్వాపూర్ గ్రామంలో ముగ్గుల పోటీలలో గెలుపొందిన మహిళలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను సర్పంచ్ అక్బర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో బస్వాపూర్ ఉపసర్పంచ్ బాబు, వార్డు సభ్యులు,మాజీ కోఆప్షన్ సభ్యుడు మొహినుద్దిన్, కనకరాజ్, సాయి,తదితరులు పాల్గొనగా,మామిడి యాలలో ఉప సర్పంచ్ దాచారంకృష్ణ,వార్డు సభ్యులు,మాజీ సర్పంచ్ సత్తయ్య చారి,హనుమంత రెడ్డి,స్వామి,రాజ్ కుమార్,గ్రామస్తులు పాల్గొన్నారు.

# యువతకు క్రికెట్ కిట్

– గాలి ప్రోత్సాహంతో దుర్గేష్ అందజేత



**కొల్చారం ( ప్రజాజ్యోతి) జనవరి 13:** పోతం శెట్టిపల్లి యువకులకు క్రికెట్ కిట్‌ను టీపీసీసీ ఉపాధ్యక్షుడు గాలి అనిల్ కుమార్ ప్రోత్సాహంతో యువ కాంగ్రెస్ నాయకుడు పుల బోయిన దుర్గేష్ మంగళవారం యువకులకు అందించారు. సంక్రాంతి సెలవులు రావడంతో గ్రామాల్లో క్రికెట్ ఫీవర్ నెలకొంది. మండలంలోని పోతంశెట్టిపల్లి గ్రామంలో పీపీఎల్ సీజన్-04 క్రికెట్ పోటీలు ప్రారంభమ య్యాయి. ఈ సందర్భంగా గాలి అనిల్ కుమార్ మాట్లాడుతూ యువకులు చదువుతో పాటు క్రీడలలో రాణించాలని యువత జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో ఎదగాలనే ఉద్దేశ్యం తో క్రికెట్ కిట్ ను అందించామని ప్రకటించారు.

# సంక్రాంతి వేళ పతంగులు ఎగురవేస్తూ జాగ్రత్తలు పాటించాలి





- కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్
- చిన్నారులకు పతంగులు పంపిణీ జంపన ప్రతాప్

**బోయిన్ పల్లి, జనవరి 13 (ప్రజా జ్యోతి) :** సంక్రాంతి పండగ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ప్రజలు పండగను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్ సూచించారు. పతంగులు ఎగురవేస్తున్న సమయంలో ప్రతి ఒక్కరూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన కోరారు. బోర్డు మూడవ వార్డు ఈడ్గ అంబేద్కర్ నగర్, ఖర్కానాలోని మహాఖాళి టెంపుల్ బస్తీలో నిర్వహించిన కార్యక్రమంలో మంగళవారం చిన్నారులకు పతంగులను జంపన ప్రతాప్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వం చైనా మంజాను పూర్తిగా నిషేధించిందని, ప్రజలు ఎట్టి పరిస్థితుల్లోనూ చైనా మంజాను ఉపయోగించవద్దని స్పష్టం చేశారు. భవనాలపైకి ఎక్కి పతంగులు ఎగురవేసే చిన్నారులను తల్లిదండ్రులు గమనించాలని, విద్యుత్ తీగలపై చిక్కుకున్న పతంగులను తీసే ప్రయత్నం చేయవద్దని హెచ్చరించారు. భద్రతే ప్రధాన లక్ష్యంగా పండగను ఆనందంగా జరుపుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో దాల్ రాజు, శంకర్, సన్నీ, చంటి, చిన్న రాజు, జమీల్, వివేక్, చింటూ, అశ్రఫ్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు వెంకటేశ్వర స్వామి కల్యాణ మహోత్సవం

**108 గంగాళాలలో క్షీరాన్న నైవేద్యం**





**బోయినపల్లి, జనవరి 13 (ప్రజాజ్యోతి) :** ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా బోయినపల్లి పరిధిలోని ప్రసిద్ధ న్యూ సిటీ కాలనీ శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో కూడారై వేడుకలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ధనుర్మాసంలో గోదాదేవికి అంకితమైన ముఖ్యమైన వైష్ణవ సంప్రదాయ వేడుక అయిన కూడారై ఉత్సవాన్ని ఆలయ కమిటీ ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాలు, బియ్యం, బెల్లం, నెయ్యితో తయారుచేసిన ప్రత్యేక క్షీరాన్నాన్ని 108 గంగాళాలలో సిద్ధం చేసి స్వామివారికి నైవేద్యంగా సమర్పించారు. తిరుప్పావై పాశురాల పఠనంతో పాటు భక్తులు హారతులు సమర్పించి స్వామివారిని దర్శించుకున్నారు. గోదాదేవి రచించిన 27వ పాశురం పూర్తి అయిన సందర్భంగా ఆలయ అర్చకులు పవన్ స్వామి ఆధ్వర్యంలో శ్రీ వెంకటేశ్వర స్వామి, అమ్మవార్లను ప్రత్యేకంగా అలంకరించారు. ఈ వేడుకలతో ఆలయ ప్రాంగణం "జై శ్రీమన్నారాయణౌ జై జై శ్రీమన్నారాయణ" నామస్మరణలతో మారుమ్రోగింది. భక్తులతో ఆలయ పరిసరాలు కిటకిటలాడాయి. బుధవారం సాయంత్రం ఆలయ ప్రాంగణంలో శ్రీదేవి, భూదేవి సమేతంగా శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా స్వామివారికి అభిషేకాలు, మంగళస్నానాలు, మంత్రోచ్చారణలతో ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు నారాయణ, యాదయ్య, లక్ష్మణ్, అర్చకులు దీపక్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి అబద్ధాలతో ప్రజలను మోసం చేస్తున్నారు

**మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ధ్వజమెత్తు**





**సికింద్రాబాద్/బోయిన్ పల్లి, జనవరి13 (ప్రజాజ్యోతి) :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అబద్ధాలు చెబుతూ ప్రజలను మోసం చేస్తున్నారని మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ తీవ్రంగా ధ్వజమెత్తారు. మంగళవారం వెస్ట్ మారేడ్‌పల్లిలోని తన క్యాంప్ కార్యాలయంలో సనత్ నగర్, సికింద్రాబాద్, కంటోన్మెంట్ నియోజకవర్గాలకు చెందిన కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, మాజీ బోర్డు సభ్యులు, ముఖ్య నాయకులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తలసాని మాట్లాడుతూ, "సికింద్రాబాద్ జిహెచ్ఎంసి లోనే ఉందని, మల్కాజిగిరిలో కలపలేదని సీఎం పచ్చి అబద్ధాలు చెబుతున్నారు" అని మండిపడ్డారు. సనత్ నగర్ నియోజకవర్గ పరిధిలో నూతనంగా ఏర్పడిన లిప్రకాశ్ నగర్, మోండా డివిజన్లను మల్కాజిగిరి జోన్ పరిధిలోని బోయిన్‌పల్లి సర్కిల్‌లో కలపడం వాస్తవం కాదా? అని ప్రశ్నించారు. అదేవిధంగా సికింద్రాబాద్ ప్రాంతంలోని బేగంపేట, మహంకాళి, గోపాలపురం, కారా?నా, బోయిన్‌పల్లి తదితర పోలీస్ స్టేషన్లను మల్కాజిగిరి పోలీస్ కమిషనరేట్ పరిధిలోకి తీసుకువెళ్లడం సికింద్రాబాద్‌ను మల్కాజిగిరిలో కలిపినట్టే కాదా? అని నిలదీశారు. ఇప్పటికే అధికారులు ఆ మేరకు కార్యకలాపాలు కూడా ప్రారంభించారని తెలిపారు. ఈ నెల 17వ తేదీన సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ నుంచి నిర్వహించనున్న శాంతి ర్యాలీకి అనుమతి కోరుతూ లష్కర్ జిల్లా సాధన సమితి ప్రతినిధులు ఈ నెల 5న హైదరాబాద్ పోలీస్ కమిషనరేట్‌లో దరఖాస్తు చేయగా, 10 రోజులుగా హైదరాబాద్ కమిషనరేట్ నుంచి మల్కాజిగిరి కమిషనరేట్‌కు, అక్కడి నుంచి తిరిగి హైదరాబాద్ అదనపు కమిషనర్‌కు, మళ్లీ మల్కాజిగిరి కమిషనర్ కార్యాలయానికి పంపుతూ గందరగోళానికి గురిచేస్తున్నారని వివరించారు. పోలీసు అధికారులకే తమ పరిధులు ఏమిటో తెలియని పరిస్థితి నెలకొందని అన్నారు. ప్రభుత్వం తీసుకుంటున్న ఏకపక్ష నిర్ణయాలే ఈ అయోమయానికి కారణమని, ఇవి సికింద్రాబాద్ ప్రజల ఆత్మగౌరవం, అస్తిత్వాన్ని దెబ్బతీసేలా ఉన్నాయని తలసాని ఆగ్రహం వ్యక్తం చేశారు. 220 సంవత్సరాల చరిత్ర కలిగిన సికింద్రాబాద్ పేరును అంతమొందించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కుట్రలు చేస్తోందని ఆరోపించారు. సికింద్రాబాద్ కార్పొరేషన్ ఏర్పాటు కాకపోతే ఈ ప్రాంత ప్రజలకు తీరని నష్టం జరుగుతుందని హెచ్చరించారు. సికింద్రాబాద్ ప్రాంతంలోని అన్ని వర్గాల ప్రజలు, పలు సంఘాలు స్వచ్ఛందంగా ఉద్యమానికి మద్దతు తెలుపుతున్నాయని తెలిపారు. ఈ నెల 17న నిర్వహించనున్న శాంతి ర్యాలీలో పెద్ద సంఖ్యలో పాల్గొని ఉద్యమాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఇప్పటికే పలు సంఘాలు మద్దతు ప్రకటించగా, ఈ సమావేశంలో మేరు సంఘం, ఆటో యూనియన్, విశ్వకర్మ సంఘం తదితర సంఘాల ప్రతినిధులు హాజరై సికింద్రాబాద్ కార్పొరేషన్ ఏర్పాటు ఉద్యమానికి సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ సమావేశంలో లష్కర్ జిల్లా సాధన సమితి అధ్యక్షుడు గుర్రం పవన్ కుమార్ గౌడ్, కార్పొరేటర్లు సామల హేమ, శైలజ, ప్రసన్న, సునీత, మాజీ కార్పొరేషన్ చైర్మన్ గజ్జల నగేష్, మాజీ కార్పొరేటర్ నామన శేషుకుమారి, డివిజన్ అధ్యక్షులు కొలన్ బాల్ రెడ్డి, అత్తిలి శ్రీనివాస్ గౌడ్, ఆకుల హరికృష్ణ, హన్మంతరావు, శ్రీనివాస్ గౌడ్, వెంకటేషన్ రాజు, కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు మహేశ్వర్ రెడ్డి, సభ్యులు పాండు యాదవ్, అనిత ప్రభాకర్, నళిని కిరణ్, లోకనాధం, పలువురు నాయకులు, వివిధ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# సంక్రాంతి ముగ్గుల పోటీల విజేతలకు బహుమతి ప్రదానం

**కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్**





**కంటోన్మెంట్/బోయిన్‌పల్లి, జనవరి 13 (ప్రజాజ్యోతి) :** కంటోన్మెంట్ నియోజకవర్గ పరిధిలోని వార్డు నంబర్-3 కారా?నా మహంకాళీ అమ్మవారి దేవాలయ ప్రాంతంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు వివేక్ చింటు ఆధ్వర్యంలో మంగళవారం సంక్రాంతి ముగ్గుల పోటీలను ఘనంగా నిర్వహించారు. ఈ పోటీలను కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ సందర్శించి, మహిళలు వేసిన రంగురంగుల ముగ్గులను తిలకించారు. అనంతరం పోటీలలో విజయం సాధించిన మహిళలకు ఎమ్మెల్యే స్వయంగా బహుమతులను అందజేశారు. బహుమతి ప్రదానోత్సవం అనంతరం ఎమ్మెల్యే శ్రీగణేష్ మాట్లాడుతూ, సంక్రాంతి వంటి సంప్రదాయ పండుగలు మన సంస్కృతి, ఐక్యతను ప్రతిబింబిస్తాయని పేర్కొన్నారు. మహిళలు సంప్రదాయ కళలను కొనసాగించడం అభినందనీయమని తెలిపారు. ఈ సందర్భంగా పోటీలలో పాల్గొన్న మహిళా సోదరీమణులకు, నియోజకవర్గ ప్రజలకు సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, పార్టీ కార్యకర్తలు, మహిళలు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# విట్టల్ ఎంక్లేవ్ కాలనీవాసులతో సమావేశం

**ఓల్డ్ బోయిన్ పల్లి కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్**







**బోయిన్‌పల్లి, జనవరి 13 (ప్రజా జ్యోతి) :** ఓల్డ్ బోయిన్ పల్లి విట్టల్ ఎంక్లేవ్‌లో కాలనీవాసులతో ఓల్డ్ బోయిన్ పల్లి 119 డివిజన్ హ్యాట్రిక్ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ మంగళవారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కాలనీలో నెలకొన్న పలు సమస్యలను కాలనీవాసులు కార్పొరేటర్ దృష్టికి తీసుకువచ్చారు. ముఖ్యంగా డ్రైనేజ్ సమస్యలు, ఎలక్ట్రికల్ పోల్స్ అవసరం, విద్యుత్ వైర్లు కిందకు వేలాడటం, చెట్ల కట్టింగ్ వంటి అంశాలను ప్రస్తావించారు. వెంటనే స్పందించిన కార్పొరేటర్, శవరేజ్ మేనేజర్ యాదగిరితో మాట్లాడి డ్రైనేజ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. అలాగే కాలనీలో ఎలక్ట్రికల్ పోల్స్ వైర్లు ప్రమాదకరంగా వేలాడుతున్న విషయంపై సంబంధిత డీఈతో మాట్లాడి బంచ్ కేబుల్ ఏర్పాటు చేయాలని కోరారు. అనంతరం విట్టల్ ఎంక్లేవ్‌లో నూతనంగా వేసిన సీసీ రోడ్డును పరిశీలించి పనుల నాణ్యతపై అధికారులతో చర్చించారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు రమేష్ రెడ్డి, శ్రీనివాస్, చంద్రశేఖర్, చుక్కల చారి, అజయ్, వేణు, రవిచంద్రన్, జీహెచ్ఎంసీ సూపర్వైజర్ శ్రీకాంత్, ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్ సూపర్వైజర్ గణేష్, శానిటేషన్ సూపర్వైజర్ రాజు, ఎస్ఎఫ్ఏ శ్రీనివాస్ గౌడ్, ఓం ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# మర్రి చెన్నారెడ్డి సేవలు మరువలేనివి

**- సమాధి వద్ద నివాళులర్పించిన ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి**



**తాండూరు జనవరి 13 (ప్రజా జ్యోతి) :** డాక్టర్ మర్రి చెన్నారెడ్డి ఉమ్మడి ఆంధ్ర రాష్ట్రానికి చేసిన సేవలు మరువలేనివని తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం రోజు హైదరాబాద్ లోని ఇందిరా పార్క్ వద్దగల ఆయన సమాధి వద్ద పూలమాలలు వేసి నివాళులర్పించారు. మంగళవారం జరిగిన మర్రి చెన్నారెడ్డి జయంతి వేడుకలలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్ర రాష్ట్రానికి రెండు పర్యాయాలు ముఖ్యమంత్రిగా డాక్టర్ మర్రి చెన్నారెడ్డి చేసిన సేవలు మరువలేనివని చెప్పారు. 1962 నుండి 1967 వరకు తాండూరు ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహించారని గుర్తు చేశారు. మర్రి చెన్నా రెడ్డి ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహించిన స్థానానికి తాను ఎమ్మెల్యేగా ఉండడం అదృష్టంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజా ప్రతినిధులు అభిమానులు ఉన్నారు.

# దుర్గం చెరువు గ్రామంలో డీసీఎల్ సీజన్-1 క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం





**మోమిన్ పేట జనవరి 13 (ప్రజాజ్యోతి) :** మోమిన్ పేట మండల పరిధిలోని దుర్గంచెరువు గ్రామంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని డీసీఎల్ సీజన్--1 క్రికెట్ టోర్నమెంట్‌ను గ్రామ సర్పంచ్ లావణ్య మోహన్ మంగళవారం ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామ యువతను క్రీడల వైపు ప్రోత్సహించడంతో పాటు ఐక్యతను పెంపొందించాలనే లక్ష్యంతో ఈ టోర్నమెంట్‌ను నిర్వహిస్తున్నట్లు తెలిపారు, గ్రామీణ క్రీడలు యువతలో క్రమశిక్షణ, ఆరోగ్యం, స్నేహభావాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. భవిష్యత్తులో మరిన్ని క్రీడా కార్యక్రమాలు నిర్వహించి గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు, కొండకల్ మల్లయ్య, హరీ శంకర్, వేమారెడ్డి, మాజీ డైరెక్టర్ పల్లె ఆనందం, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, సిహెచ్ కృష్ణ మురళి గౌడ్ శ్రీనివాస్ గౌడ్, వెంకటేష్ గౌడ్, కుమార్, బాలయ్య, గ్రామ పెద్దలు, క్రీడాభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సంక్రాంతి వేళ పతంగులు ఎగురవేస్తూ జాగ్రత్తలు పాటించాలి

- కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్
- చిన్నారులకు పతంగులు పంపిణీ జంపన ప్రతాప్



**బోయిన్ పల్లి, జనవరి 13 (ప్రజా జ్యోతి) :** సంక్రాంతి పండగ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ప్రజలు పండగను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్ సూచించారు. పతంగులు ఎగురవేస్తున్న సమయంలో ప్రతి ఒక్కరూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన కోరారు. బోర్డు మూడవ వార్డు ఈడ్గ అంబేద్కర్ నగర్, ఖర్కానాలోని మహాఖాళి టెంపుల్ బస్తీలో నిర్వహించిన కార్యక్రమంలో మంగళవారం చిన్నారులకు పతంగులను జంపన ప్రతాప్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వం చైనా మంజాను పూర్తిగా నిషేధించిందని, ప్రజలు ఎట్టి పరిస్థితుల్లోనూ చైనా మంజాను ఉపయోగించవద్దని స్పష్టం చేశారు. భవనాలపైకి ఎక్కి పతంగులు ఎగురవేసే చిన్నారులను తల్లిదండ్రులు గమనించాలని, విద్యుత్ తీగలపై చిక్కుకున్న పతంగులను తీసే ప్రయత్నం చేయవద్దని హెచ్చరించారు. భద్రతే ప్రధాన లక్ష్యంగా పండగను ఆనందంగా జరుపుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో దాల్ రాజు, శంకర్, సన్నీ, చంటి, చిన్న రాజు, జమీల్, వివేక్, చింటూ, అశ్రఫ్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ సమస్యల పరిష్కారానికి ప్రాముఖ్యత ఇవ్వాలి

**- సికింద్రాబాద్ ఎమ్మెల్యే తీగుల్ల పద్మారావు గౌడ్ సూచన**



**సికింద్రాబాద్/ బోయిన్‌పల్లి, జనవరి 13 (ప్రజా జ్యోతి) :** సికింద్రాబాద్ నియోజకవర్గ పరిధిలో ప్రజలు ఎదుర్కొంటున్న విద్యుత్ సమస్యలను తక్షణమే పరిష్కరించేందుకు ప్రాధాన్యత ఇవ్వాలని, అవసరమైతే కొత్త ట్రాన్స్‌ఫార్మర్లు మరియు సబ్‌స్టేషన్ల ఏర్పాటు కోసం చర్యలు చేపట్టాలని సికింద్రాబాద్ శాసనసభ్యులు, మాజీ డిప్యూటీ స్పీకర్ తీగుల్ల పద్మారావు గౌడ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం మోండా మార్కెట్‌లోని తన నివాసంలో ట్రాన్స్‌కో ఉత్తర మండలం సర్కిల్ అధికార యంత్రాంగంతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సూపరింటెండింగ్ ఇంజనీర్ గోపయ్య నేతృత్వంలో డివిజనల్ ఇంజనీర్ బ్రహ్మానందం, ఏడీఈలు మహేష్ కుమార్, దుర్గా ప్రసాద్, సెక్షన్ ఇంజనీరింగ్ అధికారులు శ్రీకాంత్, వరలక్ష్మి, కృష్ణ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క పంపిన సందేశం మరియు శుభాకాంక్షలను ఎస్.ఈ. గోపయ్య తదితరులు ఎమ్మెల్యే పద్మారావు గౌడ్‌కు అందజేశారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా విద్యుత్ శాఖ కార్యకలాపాలను మరింత విస్తరించి, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని అధికారులు హామీ ఇచ్చారు.

## సింగారం కవికి "స్వామి వివేకానంద స్ఫూర్తి "పురస్కారం

**ఎల్లారెడ్డిపేట జనవరి 13( ప్రజా జ్యోతి )**
ఎల్లారెడ్డిపేట మండలంలోని సింగారం గ్రామానికి చెందిన ప్రముఖ కవి డాక్టర్ వాసర వేణి పరుశరాములు కు జనవరి 12న స్వామి వివేకానంద జయంతి



సందర్భంగా హైదరాబాదులోని త్యాగరాజ జ్ఞాన సభలో ఆది ఫౌండేషన్ న్యూఢిల్లీ మరియు జాతీయ తెలుగు సార్వత్రిక పరిషత్ ఆధ్వర్యంలో తెలుగు భాష సాహిత్యంలో డాక్టర్ పరుశురాములు విశేషంగా కృషి చేసినందుకు గాను గుర్తింపుగా" స్వామి వివేకానంద స్ఫూర్తి "పురస్కారం ను అందించారు .పరశు రాములు ఇప్పటివరకు తెలుగు సాహిత్యంలో బాల సాహిత్యంలో పిహెచ్డి చేసి ఉస్మానియా యూనివర్సిటీ నుండి ఉత్తమ సాహితీవేత్త పురస్కారాన్ని ,బాలసాహిత్య కీర్తి పురస్కారాన్ని ఎన్నో అవార్డులను అందుకున్నారు. 25 సంవత్సరాలుగా ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎల్లారెడ్డిపేటలో తెలుగు బోధిస్తున్నారు .ఈ కార్యక్రమంలో మాజీ కేంద్రమంత్రి సముద్రాల వేణుగోపాలచారి, రాష్ట్ర మాజీ బీసీ కమిషన్ చైర్మన్ వకుళాభరణం కృష్ణమోహన్ ,డాక్టర్ ఆదినారాయణ ,కేశవరావు ,రాంప్రసాద్ ,విశ్వనాథ్ రాజు ,ఇప్పలపల్లి చంద్రహాసం ,శ్రీమతి లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## సుల్తానాబాద్ పట్టణ కేంద్రంలో ప్రజా జ్యోతి పత్రిక క్యాలెండర్ ఆవిష్కరణ

**సుల్తానాబాద్, జనవరి 13 (ప్రజా జ్యోతి):**
సుల్తానాబాద్ పట్టణ కేంద్రంలో ప్రజా జ్యోతి పత్రిక నూతన సంవత్సర క్యాలెండర్‌ను కార్మిక, మైనింగ్, భూగర్భ గనుల శాఖ మంత్రివర్యులు డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి మంగళవారం ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ, ప్రజా సమస్యలను నిర్భయంగా



ప్రజల ముందుకు తీసుకెళ్తూ, సమాజ హితానికి సేవలందిస్తున్న ప్రజా జ్యోతి పత్రిక మరింతగా ప్రజల ఆదరణ పొందాలని ఆకాంక్షించారు. పత్రికా రంగం ప్రజాస్వామ్యానికి కీలకమని, నిజాయితీ గల వార్తల ద్వారా సమాజాన్ని చైతన్యవంతం చేయడంలో మీడియా పాత్ర ఎనలేనిదని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ గాజుల లక్ష్మీరాజమలు, నాయకులు సజ్జత్, నేరటి శంకర్, న్యాతరి శ్రీనివాస్, అసంపల్లి కనకయ్య, శ్యాము తదితరులు పాల్గొన్నారు.

## వేములవాడ లో సెంట్రల్ లైటింగ్ శంకుస్థాపన..

**వేములవాడ, జనవరి, 13: ప్రజాజ్యోతి.**
వేములవాడ లోని సాయిరక్ష దాబా జంక్షన్ నుండి మల్లారం రోడ్ జంక్షన్ వరకు సెంట్రల్ లైటింగ్ పనులుకు రెండు కోట్ల అరవై ఐదు లక్షలు పనులుకు వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వవిప్ ఆది శ్రీనివాస్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భం గా ఎమ్మెల్యే మాట్లాడుచూ వేము లవాడ పట్టణ అభివృద్ధికి అధిక మొత్తంలోనిధులుకేటాయిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ అన్వేష్, కాంగ్రెస్ నాయ కులు,కూరగాయల. కొమురయ్య, చిలుక. రమేష్,



కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు, చంద్రగిరి. శ్రీనివాస్ గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్, కనికరం. రాకేష్, తదితరులు పాలుగోన్నారు.

## ప్రజలకు,ప్రభుత్వానికి వారధిగా ప్రజాజ్యోతి పత్రిక
### ఎస్సై సందీప్

**కొడిమ్యాల,జనవరి 13,(ప్రజాజ్యోతి):**
ప్రజలకు,ప్రభుత్వానికి మధ్య వారధిగా నిలుస్తూ విశ్వసనీయ సమాచారాన్ని అందిస్తున్న ప్రముఖ తెలుగు దినపత్రిక "ప్రజాజ్యోతి" రూపొందించిన 2026 నూతన సంవత్సర క్యాలెండర్ ను కొడిమ్యాల ఎస్సై సందీప్,సర్పంచ్ గడ్డం జీవన్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ




సందర్భంగా మాట్లాడుతూ ప్రజల సమస్యలను వెలుగులోకి తెస్తూ ప్రభుత్వానికి,ప్రజలకు మధ్య వారధిగా నిలుస్తూ ప్రజల మన్ననను పొందుతున్న "ప్రజాజ్యోతి దినపత్రిక" చేస్తున్న సేవలు అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డబ్ల్యూజెఐ ప్రెస్ క్లబ్ మండల అధ్యక్షుడు బూర్ల రమేష్,రిపోర్టర్ గవాస్కర్,ప్రజాజ్యోతి మండల రిపోర్టర్ బర్ల నరేష్ పాల్గొన్నారు.

# "వీబీ–జీ రామ్ జీ" పథకం అద్భుతం

### ప్రజలకు మంచి జరుగుతుంటే కాంగ్రెస్ కు ఎందుకింత అక్కసు?
### నూతన ఉపాధి పథకం కావాలా? వద్దా?
### కాంగ్రెస్ నేతలపై కేంద్ర మంత్రి బండి సంజయ్ ఫైర్

**కరీంనగర్ బ్యూరో, జనవరి 13( ప్రజాజ్యోతి):**
కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన "వీబీ–జీ రామ్ జీ" పథకం అద్భుతమని కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ కొనియాడారు. మంగళవారం సాయంత్రం కరీంనగర్ లోని త్రిధా హెూటల్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు గంగాడి క్రిష్ణారెడ్డి, మాజీ అధ్యక్షులు బాస సత్యనారాయణ, మాజీ మేయర్ బాస సత్యనారాయణ, మాజీ డిప్యూటీ మేయర్ గుగ్గిళ్ల రమేశ్, వాసాల రమేశ్, రాజేంద్రప్రసాద్ లతో కలిసి కేంద్ర మంత్రి బండి సంజయ్ మీడియా సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడారు. గ్రామానికి స్థిర ఆస్తులను సృష్టించడంతోపాటు ప్రతి ఒక్కరికి కచ్చితంగా 125 రోజుల పని దొరుకుతుందన్నారు.



వ్యవసాయ సీజన్ లో కూలీలు దొరకక ఇబ్బంది పడుతున్న రైతులకు ఈ పథకం ద్వారా ఉపశమనం కల్పించబోతోందన్నారు. గతంతో పోలిస్తే ఈ పథకం ద్వారా దేశవ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వం అదనంగా మరో రూ.17 వేల కోట్లు కేటాయించబోతోందన్నారు. తెలంగాణకు సైతం రూ.340 కోట్లు అదనంగా రాబోతున్నాయని తెలిపారు.
ఇంత గొప్ప పథకాన్ని అడ్డుకోవాలని చూడటం కాంగ్రెస్ నీచ రాజకీయాలకు నిదర్శనమని మండిపడ్డారు. ఉపాధి హామీ పథకానికి గాంధీ పేరును తీసేయడంపై కాంగ్రెస్ అనవసరం రాద్ధాంతం చేస్తోందన్నారు. తొలుత ఈ పథకానికి మహాత్ముడి పేరే కాంగ్రెస్ పెట్టలేదని చెప్పారు. పాలకులు మారినప్పుడు పథకాల పేర్లు మారడం సహజమేనని, గతంలో వాల్మీకీ, అంబేద్కర్ పేర్లతో వాజ్ పేయి ప్రభుత్వం వాంబే స్కీం పేరుతో ఇండ్ల నిర్మాణ పథకాన్ని ప్రవేశపెడితేకాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక వారి పేర్లను తొలగించి ఇందిరాగాంధీ ఆవాస్ యోజన పథకంగా మార్చారని గుర్తు చేశారు. హైదరాబాద్ ఎయిర్ పోర్టుకు ఎన్టీఆర్ పేరుండగా, కాంగ్రెస్ ప్రభుత్వం రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టుగా నామకరణం చేసిన విషయాన్ని గుర్తు చేశారు. జిల్లాల పునర్ వ్యవస్థీకరణ విషయంలో కేసీఆర్ ఇష్టానుసారంగా వ్యవహరించారని తెలిపారు. కుటుంబ ఆస్తులను పంచినట్లుగా కొడుకు, కూతురు, అల్లుడి కోసం జిల్లాలను ఏర్పాటు చేశారని మండిపడ్డారు. బీసీ రిజర్వేషన్లపై బీజేపీ స్టాండ్ క్లీయర్ గా ఉందన్నారు. బిజెపి అధికారంలోకి వస్తే మతపరమైన రిజర్వేషన్లను తొలగించి బీసీలకు రిజర్వేషన్లను అమలు చేసి తీరుతామని పేర్కొన్నారు.

# కరీంనగర్ మేయర్ పీఠం బి ఆర్ ఎస్ దే

**కరీంనగర్ బ్యూరో, జనవరి 13( ప్రజాజ్యోతి)**
రాబోవు మున్సిపల్ ఎన్నికల్లో కరీంనగర్ మేయర్ పీఠం బిఆర్ఎస్ పార్టీదేనని మాజీ మంత్రి కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల అన్నారు. నగరంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం మాజీ మంత్రి కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ అధ్యక్షతన నగరానికి సంబంధించిన ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గంగుల కమలాకర్ మాట్లాడుతూ బీఆర్ఎస్ పాలనలో ప్రజలకు ఉపయోగపడే అనేక అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. ఎప్పుడెప్పుడా ఎన్నికలు వస్తాయా బిఆర్ఎస్ పార్టీ నీ గెలిపించేందుకు ప్రజలు ఎదురుచూస్తున్నారని



తెలిపారు. తెలంగాణలో మళ్లీ అధికారంలోకి రాబోయేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని ధీమా వ్యక్తం చేశారు. అప్పటి వరకూ పార్టీ కార్యకర్తలు ప్రజలతో మమేకమై, వారి సమస్యలపై పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. కేంద్రంలో బీజేపీ, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాలు ఉన్నప్పటికీ రెండేళ్ల కాలంలో చేసిన అభివృద్ధి శూన్యం అన్నారు. ప్రజల్లో ఈ రెండు పార్టీలపై తీవ్ర వ్యతిరేకత పెరిగిందన్నారు. బీఆర్ఎస్ పార్టీ నాయకులను తయారు చేస్తుందన్నారు. కరీంనగర్ మున్సిపల్ ఎన్నికలకు ఇంచార్జిలుగా మాజీ మంత్రి హరీష్ హరీశ్‌రావు, ఆర్ఎస్ ప్రవీణ్‌లు కుమార్ లు ఉంటారని తెలిపారు. ఎప్పుడూ ఎన్నికలు వచ్చిన సిద్ధంగా ఉన్నామని సరైన ప్రణాళిక సిద్ధం చేస్తున్నామని చెప్పారు. ఒక్కో డివిజన్‌కు ఒక్కొక్కరు బాధ్యతలు తీసుకుని ముందుకు సాగుతామని వెల్లడించారు. కొంతమంది పార్టీని వదిలి వెళ్లినా తమకు ఎలాంటి నష్టం లేదని స్పష్టం చేశారు. ఎన్ని సర్వేలు చేసినా విజయం బీఆర్ఎస్ పార్టీదేనని, నూటికి 90 శాతం ఫలితాలు మనకే అనుకూలంగా ఉన్నాయని ధీమా వ్యక్తం చేశారు. రాబోవు కాలంలో కేసీఆర్ నాయకత్వంలో రానున్న15 ఏళ్లు బీఆర్ఎస్‌పార్టీ అధికారంలో ఉంటుందన్నారు. ప్రజాక్షేత్రంలోకి వెళ్లి ప్రజా సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని నాయకులకు సూచించారు. ఈ నెల 19న కేటీఆర్ కరీంనగర్ పర్యటనను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో నగర అధ్యక్షులు చల్ల హరిశంకర్, తో పాటు మాజీ కార్పొరేటర్లు, పార్టీ ముఖ్య నాయకులు ఆయా డివిజన్ల అధ్యక్షులు..తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు సంస్కృతి సాంప్రదాయాలను ప్రతిబింబించేలా రంగ వల్లులు

**ఎండపల్లి, జనవరి 13, (ప్రజా జ్యోతి):**
తెలుగు సంస్కృతి సాంప్రదాయాలను ప్రతిబింబించేలా రంగ వల్లులు ఉన్నాయని



గ్రామ సర్పంచ్ జిరెడ్డి మహేందర్ రెడ్డి అన్నారు,సంక్రాంతి పండగను పురస్కరించుకొని మండలంలోని కొత్తపేట గ్రామపంచాయతీ ఆవరణలో గ్రామ సర్పంచ్ జిరెడ్డి మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన సంక్రాంతి ముగ్గుల పోటీలు ఘనంగా సాగాయి. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరీ లక్ష్మణ్ కుమార్ సతీమణి కాంతా కుమారి ముఖ్య అతిథులుగా హాజరై. ముగ్గుల పోటీలతో గ్రామపంచాయతీ ఆవరణం రంగుల మయంగా మారింది. మహిళలు పెద్ద సంఖ్యలో హాజరై ముగ్గుల పోటీలలో తమ ప్రతిభను కనబరిచారు, తెలుగు సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించేలా వేసిన రంగవల్లుల ముగ్గులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి..పోటీల్లో నాయిని పద్మ ప్రథమ బహుమతి 9 గ్రాముల వెండి, గంగాధరి జయశ్రీ ద్వితీయ బహుమతి,6 గ్రాముల వెండి , కొత్తపెల్లి స్వప్న తృతీయ బహుమతి 4 గ్రాముల వెండి సాధించారు. విజేతలకు ముఖ్య అతిథి సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరీ లక్ష్మణ్ కుమార్ సతీమణి కాంతా కుమారి చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, సంక్రాంతి తెలుగు ప్రజలకు అత్యంత ప్రాముఖ్యమైన పండుగ అని



పేర్కొన్నారు. తెలుగు సంస్కృతి, సంప్రదాయాలను కాపాడడంతో పాటు మహిళల్లో పోటీ తత్వాన్ని పెంపొందించాలనే లక్ష్యంతో ఈ ముగ్గుల పోటీలను నిర్వహించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు, గ్రామపంచాయతీ కార్యదర్శి ,తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, అంగన్వాడి టీచర్లు ఆశా వర్కర్లు, ఉపాధిహామీ సహాయకులు, మహిళలు,గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు

## నేడే భోగి

**జగిత్యాల టౌన్, జనవరి 13,ప్రజాజ్యోతి**
తెలుగు రాష్ట్రాల ప్రజలు జరుపుకొనే ముఖ్యమైన పండుగ సంక్రాంతి పండగ ఒకటి ఈ పండుగను మూడు రోజుల పాటు తెలుగు రాష్ట్రాల ప్రజలు ఘనంగా జరుపుకొంటారు. ఈ మూడు రోజుల్లో తొలి రోజును భోగి పండుగగా రెండో రోజును మకర సంక్రాంతి పండుగగా మూడో రోజును కనుమ పండుగగా పిలుస్తారు. శాస్త్రోక్తంగా భోగి పళ్లు ఎందుకు పోయాలోతెలుసుకుందాం
సంక్రాంతి వేడుకలలో భాగంగా ఒక ముఖ్యమైన వేడుక భోగి పళ్ళ సంబరం.సంక్రాతి సంబరాలలో మొదటి రోజు వచ్చే పండుగ భోగి తెలుగు రాష్ట్రాల లోని ప్రజలు భోగి పండుగ రోజు ఆచరించే ప్రధానమైన ఆచారాల్లో భోగి మంటలు వేయడమే కాకుండా భోగి పళ్లు పోయడం కూడా ముఖ్యమైనది అయితే ఈ భోగి పళ్లు ఎలా అంటే అలా కాకుండా శాస్త్రోక్తంగా ఎలా పోయాలో ఇప్పుడు తెలుసుకుందాం భోగి పళ్ళ సంబరం పురాణాల ప్రకారం భోగి రోజున రేగు పండ్లను శ్రీమన్నారాయణుడి స్వరూపంగా భావిస్తారు. భోగి పండ్లను చిన్న పిల్లల మీద పొస్తే శ్రీమహావిష్ణువు ఆశీర్వాదంలో బాలారిష్టాలతో పాటు, ఇతర అన్నిదోషాలు పోతాయని పండితులు చెబుతున్నారు.సంక్రాంతి అంటే సూర్యుడికి సంబంధించిన పండుగ రేగుపండ్లు ఎరుపురంగులో, గుండ్రంగా ఉంటాయి. అందువల్ల విష్ణుమూర్తి, సూర్యుడి ఆశీస్సులు పిల్లలకు లభిస్తాయని నమ్ముతారు. అందుకే పిల్లల నెత్తి మీద భోగి పండ్లను పోసే ఆచారాన్ని సంప్రదాయాన్ని ఇప్పటికీ పాటిస్తూనే ఉన్నారు.ఈ భోగి పండుగ రోజు ఉదయం కానీ సాయంత్రం కానీ పెద్దలు తమ ఇంట్లోని ఐదు నుండి పన్నెండు సంవత్సరాల లోపు చిన్నారుల తలపై రేగుపళ్లు పోస్తారు. వీటినే భోగి పళ్లు అంటారు. ఈ భోగి పండ్ల కోసం రేగు పండ్లు, చెరుకు గడలు, బంతిపూల రెక్కలు, చిల్లర నాణేలు,బియ్యం పిండి తో చేసి నూనెలో వేయించిన రేగు పండ్ల ఆకారంలలో చేసినవి వేయించి చేసినవి తీసుకుంటారు. కొన్ని ప్రాంతాల్లో శనగలు, చిటికెడు పసుపు, కొన్ని బియ్యం కూడా కలుపుతారు. ఈ భోగి పండుగ రోజున ఉదయం కానీ సాయంత్రం పూట గాని చుట్టుపక్కల ఉండే పెద్దవాళ్లను పిలిచి వారితో పిల్లలకు దిష్టి తీయిస్తారు గుప్పిట నిండా భోగి పళ్లు తీసుకుని మూడుసార్లు పిల్లల చుట్టూ తిప్పి భోగిని జరుపుకుంటారు అలాగే చుట్టూ ప్రక్కల వచ్చిన వారితో పిల్లల తలపై పోసి వారితో పిల్లలకు హారతి ఇచ్చి, దిష్టి తీయిస్తారు. పిల్లలకు భోగిపండ్లు ఎందుకు పోస్తారు.రేగు పళ్లను పిల్లల తల మీద పోయడం వల్ల శ్రీమన్నారాయణుడి దివ్య ఆశీస్సులు లభిస్తాయని భావిస్తారు. భోగి పండ్లు పోయడం వలన పిల్లల మీద ఉన్న చెడు దృష్టి తొలగిపోతుంది. తలపై భాగంలో బ్రహ్మరంధ్రం ఉంటుంది. భోగి పండ్లను పోసి దాని ప్రేరేపితం చేస్తే పిల్లల్లో జ్ఞానం పెరుగుతుంది. రేగు పండ్లను బదరీఫలం అని కూడా పిలుస్తారు. సూర్యభగవానుడి ఆశీస్సులు పిల్లలకు లభించాలనే సూచనగా ఈ భోగిపండ్లను పోస్తారు. కౌమర్యంలోకి అడుగు పెట్టడానికి ముందే అంటే 12 ఏళ్లలోపు చిన్నారుల తలపై భోగి పండ్లను పోయవచ్చును. భోగి పండ్లును రేగు పళ్లను అర్కఫలాలు అంటారు. ఈ భోగి రోజు భోగి మంటల ద్వారా మనలో ఉన్న చెడును, బద్ధకాన్ని భోగిమంటల్లో వేసి ఇవాల్టి నుంచి కొత్త జీవితాన్ని ప్రారంభిస్తామని కోరుకుంటారు. గుప్పిట నిండా భోగి పళ్ళుని తీసుకుని, మూడుసార్లు పిల్లల చుట్టూ తిప్పి వారి తల మీదుగా పోస్తారు.

## ముమ్మరంగా పారిశుద్ధ్య పనులు

**కథలాపూర్, జనవరి 13(ప్రజాజ్యోతి):**
నూతన సర్పంచ్‌లు తమ గ్రామాలను ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు చర్యలు ప్రారంభించారు. మొదటి విడతలో భాగంగా గ్రామాల్లో పేరుకుపోయిన చెత్తా, చెదారాన్ని తొలగిస్తూ మురుగుకాల్వలను శుభ్రం చేస్తూ పారిశుద్ధ్య పనుల్లో నిమగ్నమయ్యారు. కథలాపూర్ మండలం ఇప్పపెల్లి గ్రామంలో పారిశుద్ధ్య నిర్వహణకు సర్పంచ్ సంభ నవీన్ ప్రత్యేక చర్యలు చేపడుతూ ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. మంగళవారం గ్రామంలోని వీధులను సందర్శిస్తూ చెత్తను ఎక్కడికక్కడ వేయకుండా నిర్ణీత



స్థలాల్లోనే వేయాలని, తడి--పొడి చెత్తను వేరు చేయాలని గ్రామస్తులకు సూచించారు. పంచాయతీ సిబ్బందితో డ్రెయినేజీ కాలువలను శుభ్రపరచి, రోడ్ల పక్కన పేరుకుపోయిన చెత్తను తీసివేయించారు. ప్రతి ఇంటి ముందు పరిశుభ్రత పాటించాలని, పరిసరాలు శుభ్రంగా ఉంచుకుంటే ఆరోగ్య సమస్యలు దూరమవుతాయని ఆయన అన్నారు. గత సర్పంచ్ల పదవీకాలం ముగిసిన తర్వాత రెండేళ్లుగా గ్రామాల ప్రత్యేక అధికారుల చేతిలో ఉండడం వల్ల ఎక్కడి పనులు అక్కడే నిలిచిపోయి పలు సమస్యలు నెలకొన్నాయి. సర్పంచ్ సంభ నవీన్ తీసుకుంటున్న చర్యలకు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు.

## ఘనంగా సాగిన 'సీఎం కప్ప టార్చ్ ర్యాలీ

**బీర్ పూర్, జనవరి 13 (ప్రజా జ్యోతి):**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 'సీఎం కప్ప క్రీడా పోటీల నేపథ్యంలో మంగళవారం నిర్వహించిన టార్చ్ ర్యాలీకి బీర్ పూర్ మండల కేంద్రంలో ఘనస్వాగతం లభించింది. ఈ ర్యాలీనిహెూహెూమండల అధికారులు, ప్రజాప్రతినిధులు మరియు క్రీడాకారులు ఉత్సాహంగా ముందుకు నడిపించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి నాగభూషణం, ఎస్ఐ రాజు, సర్పంచ్ హరీష్, మరియు పంచాయతీ కార్యదర్శి నరేష్ పాల్గొని క్రీడా జ్యోతికి సాదర స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడాకారుల ప్రతిభను వెలికితీయడానికి సీఎం కప్ ఒక గొప్ప వేదిక అని, యువత క్రీడల్లో రాణించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ పీడీ లక్ష్మణ్, పీడీలు మంజులధరణి, అంజయ్య, పీఈటీ ప్రత్యూష, కరాటే మాస్టర్ ప్రవీణ్, మరియు కబడ్డీ అసోసియేషన్ ప్రెసిడెంట్ మహిందర్ పాల్గొన్నారు. వీరితో పాటు పెద్దహెూక్రీడాకారిణులు, క్రీడాకారులు మరియు క్రీడాభిమానులు పాల్గొని ర్యాలీని విజయవంతం చేశారు.

## కాంపెల్లి సోలార్ ఎనర్జీ నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించిన వద్దిరాజు బి రేగా బి వనమా





**పాల్వంచ: కొత్తగూడెం కలెక్టరేట్: జనవరి 13, ప్రజా జ్యోతి** పాల్వంచకు చెందిన బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు, మాజీ కో-ఆపరేటివ్ సొసైటీ ఉపాధ్యక్షులు కాంపెల్లి కనకేష్ పటేల్ కు చెందిన కాంపెల్లి సోలార్ ఎనర్జీ నూతన సంవత్సర క్యాలెండర్ ను బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు, కొత్తగూడెం నియోజకవర్గ ఇన్చార్జ్ వనమా వెంకటేశ్వరరావు లు మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ థర్మల్ విద్యుత్ వల్ల కాలుష్యం పెరుగుతుందని , విద్యుత్ తయారీకి ప్రభుత్వంపై భారం పడుతుందని ప్రతి ఇంటిపై సోలార్ అమర్చుకుంటే ఎవరింటికి సరిపడా వారు విద్యుత్ ఉత్పత్తి చేసుకొని ఉచితంగా విద్యుత్ పొందవచ్చని, అంతేగాక కాలుష్యం తగ్గుతుందని, గృహ అవసరాలకు సోలార్ ఏర్పాటు చేసుకునే వారికి ప్రభుత్వం 78 వేల రూపాయల వరకు సబ్సిడీ ఇస్తుందన్నారు, అదేవిధంగా బ్యాంకు వారు రుణ సదుపాయం కల్పిస్తున్నారని కాంపెల్లి కనకేష్ పటేల్ కు చెందిన కాంపెల్లి సోలార్ ఎనర్జీ ద్వారా తెలంగాణ రాష్ట్ర ప్రజలు సోలార్ ఏర్పాటు చేసుకోవాలని తెలంగాణ రాష్ట్రంలో సోలార్ ఏర్పాటు చేయుటకు లైసెన్సు తీసుకున్నటువంటి కాంపెల్లి కనకేష్ పటేల్ కు అభినందనలు తెలియజేస్తున్నామని, తెలంగాణ రాష్ట్ర ప్రజలకు నాణ్యమైన కంపెనీలకు చెందిన సోలార్ ను మాత్రమే అమర్చి వినియోగదారులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారికి సర్వీసును అందించాలని అన్నారు. ఈ క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో దిండిగల రాజేందర్, కాపు సీతాలక్ష్మి, మల్లెల రవిచంద్ర, కొట్టి వెంకటేశ్వర్లు, వేల్పుల దామోదర్, లకావత్ గిరిబాబు, మంతపురి రాజు గౌడ్, కోడి అమరేందర్, గోపిరెడ్డి, కాపు కృష్ణ, కాలేరు సింధు తపస్వి, బాదావత్ శాంతి, లావుడ్య సత్యనారాయణ, గోవాడ గుణ చరిత్, తోటలోహిత్ సాయి, నవతన్, బట్టు జవహర్, ఇర్ఫాన్, కాలేరు అఖిల్ మహర్షి తదితరులు పాల్గొన్నారు.

## గృహజ్యోతి విద్యుత్ సిబ్బందికి వ్యవసాయ సర్వీస్ వినియోగదారులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క





**పాల్వంచ: కొత్తగూడెం కలెక్టరేట్, జనవరి 13, ప్రజా జ్యోతి** విద్యుత్ సిబ్బంది , విద్యుత్ వినియోదారుల మధ్య సత్సంబంధాలు కొనసాగాలనే లక్ష్యంతో రాష్ట్ర వ్యాప్తంగా గృహ జ్యోతి , వ్యవసాయ సర్వీసుల వినియోదారులకు సంక్రాంతి పండుగ సందర్భంగా శుభాకాంక్షలు తెలుపుతూ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క మల్లు చే సంతకం చేసిన శుభాకాంక్షల లేఖలను పాల్వంచ డివిజన్లోని పాల్వంచ మున్సిపాలిటీ ఇతర గ్రామాలలోని గృహజ్యోతి, వ్యవసాయ విద్యుత్ వినియోగదారులకు మంగళవారం పాల్వంచ డి ఈ, ఏ డి ఈ లతోపాటు పలువురు సిబ్బంది అందజేశారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ వినియోగదారులకు అందిస్తున్న గృహ జ్యోతి ,ఇతర పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు, ఈ కార్యక్రమంలో పాల్వంచ డివిజన్ నందయ్య, ఏడిఈ హుస్సేన్ , ఏఈ ప్రతాప్ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## సింగరేణి ప్రధాన ఆసుపత్రిలో జాతీయ రహదారి భద్రతా వారోత్సవాలు






**కొత్తగూడెం సింగరేణి, జనవరి 13 - ప్రజాజ్యోతి:** ఈనెల 11 నుండి 17 వ తేదీ వరకు భారతదేశ వ్యాప్తముగా నిర్వహించే జాతీయ రహదారి భద్రతా వారోత్సవాల కార్యక్రమంలో భాగముగా మంగళవారము నాడు సింగరేణి ప్రధాన ఆసుపత్రి నందు జాతీయ రహదారి భద్రతా వారోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఏఅబశ్రీశ్రీసిఅబశ్రీశ్రీఎంఅబశ్రీశ్రీఓ ఎం.ఉష హాజరై సింగరేణి ప్రధాన ఆసుపత్రిలోని ఉద్యోగులకు రహదారి భద్రతపై అవగాహన కల్పించారు. ఈ సంధర్భముగా ఎం.ఉష మాట్లాడుతూ... ఉద్యోగులందరూ రహదారి భద్రతా నియమాలపై అవగాహన కలిగిఉండాలనే ఉద్దేశంతో చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఆర్.కిరణ్ రాజ్ కుమార్ ఆదేశాల మేరకు జాతీయ రహదారి భద్రతా వారోత్సవాల సంధర్భముగా రహదారులపై ప్రయాణించే, డ్రైవింగ్ చేసే సమయం లో తీసుకొనవలసిన చర్యలపై అవగాహన కార్యక్రమం నిర్వహించుకుంటున్నామని, ద్విచక్ర వాహనం నడిపేటప్పుడు హెల్మెట్, కారులో ప్రయాణించేటప్పుడు సీట్ బెల్ట్ తప్పనిసరిగా ధరించాలి అని, మద్యం సేవించి అస్సలు వాహనం నడపకూడదు అని, డ్రైవింగ్ చేసే సమయంలో మొబైల్ ఫోన్‌లను ఉపయోగించకూడదు అని, ట్రాఫిక్ నియమాలను పాటించడం ద్వారా ప్రమాదాలను నివారించి ప్రాణాలను కాపాడుకోవచ్చని మీ భద్రతే మీ కుటుంబ భద్రత అని తెలిపారు. ఈ కార్యక్రమం లో హెల్త్ ఆఫీసర్ డాక్టర్ డి. లలిత, వెల్ఫేర్ ఆఫీసర్ ఎంఅబశ్రీశ్రీడి.ఖలీల్ అహ్మద్, సూపరింటెండెంట్ లు, డాక్టర్లు, మెయిన్ ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## వైరా పోలింగ్ స్టేషన్‌లపై అఖిలపక్ష సలహాలు



**ఖమ్మం - వైరా జనవరి 13 ప్రజా జ్యోతి** వైరా మున్సిపాలిటీ పరిధిలోని పోలింగ్ స్టేషన్ లపై అభ్యంతరాలు సలహాల కోసం మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో అఖిలపక్ష సమావేశం జరిగింది ఈ సమావేశానికి మున్సిపల్ కమిషనర్ గురులింగం అధ్యక్షత వహించి అఖిలపక్ష పార్టీల నుండి వచ్చిన అభ్యంతరాలను సలహాలను స్వీకరించారు. అనంతరం కమిషనర్ విలేకరులతో మాట్లాడుతూ ఈనెల 16న మున్సిపల్ ఎన్నికల నోటిఫికేషన్ జారీ కానుందని తెలిపారు. నోటిఫికేషన్ ప్రక్రియ అనంతరం రిజర్వేషన్ విధానం విడుదలవుతుందని అన్నారు. అయితే సంక్రాంతి పండగ తర్వాత ఎన్నికల వేడి మొదలుకానుందనేది తేటతెల్లం అయింది. జనవరి మాసం చివరి తేదీలో ఎన్నికలను పూర్తిచేసి ఫిబ్రవరి మొదటి వారంలోనే పురపాలక సంఘ నూతన పాలకవర్గాన్ని ఏర్పాటు చేయాలనే ఆలోచన ప్రభుత్వానికి ఉందని తెలిసింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్, బిఆర్ఎస్, సిపిఐ, సిపిఎం, ఎం.ఎల్ మాస్ లైన్, టిడిపి, బిజెపి పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు. పొదిలి హరినాథ్, కట్ల సంతోష్, భూక్య వీరభద్రం, మిట్టపల్లి రాఘవరావు, పమ్మి అశోక్, మద్దెల రవి, వెంకటకృష్ణ, కన్నెగంటి హుస్సేన్ యలదండి బాబు, సురేందర్, సుధాకర్, శ్రీనివాసరావు, గారపాటి అశోక్, కార్యాలయ సిబ్బందితోపాటు తదితరులు పాల్గొన్నారు.

# అరైవ్ అలైవ్ ప్రోగ్రామ్ రోడ్డు భద్రతపై అవగాహన

– సిఐ సత్యనారాయణ






**టేకులపల్లి,జనవరి13,ప్రజాజ్యోతి :** టేకులపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ బత్తుల సత్యనారాయణ,టేకులపల్లి పోలీసుల ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ముత్యాలంపాడు క్రాస్ రోడ్ సర్పంచ్ బి.పూల్ బంతి అధ్యక్షతన మంగళవారం అరైవ్ అలైవ్' రోడ్డు ప్రమాదాల నివారణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ఈ నెల 13వ నుండి 24 వరకు ఆరైవ్ అలైవ్ రోడ్డు భద్రతపై అవగాహన కలిగి ఉండాలి. రోడ్ ప్రమాదాలు జరుగకుండా వుండాలంటే ద్విచక్ర వాహనం నడిపే వారందరికీ తప్పనిసరిగా హెల్మెట్ ధరించడం వలన ప్రాణాలను కోల్పోకుండా ఉంటారని వారు తెలిపారు. కార్ డ్రైవింగ్ చేస్తున్నప్పుడు తప్పనిసరిగా సీట్ బెల్ట్ ను వినియోగించాలి. రాష్ డ్రైవింగ్,ఓవర్ స్పీడ్, మూల మలుపులవద క్రాస్ చేయవద్దు,మద్యం సేవించి నడపరాదు ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు పాటించడం వలన రోడ్ ప్రమాదాలను నివారించవచ్చు అని ఆయన తెలిపారు. సెల్ ఫోన్లు మాట్లాడుకుంట డ్రైవింగ్ చేస్తే మీ ప్రాణాలతోపాటు, ఎదుటివారి ప్రాణాలు కూడా కోల్పోతారని తెలిపారు.ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా లైసెన్స్, అలాగే మీ వాహనాల ఆర్ సి , ఇన్సూరెన్స్ కలిగి ఉండాలి లేనిచో ప్రమాదం జరిగినప్పుడు ఇబ్బంది పడతారని తెలిపారు. ప్రతీ నిమిషానికి ఎక్కడో ఎక్కడ రోడ్డు ప్రమాదాలు జరుగున్నాయి అని అన్నారు. విద్యార్థి దశలోనే రోడ్డు ప్రమాదాలపై అవగాహన కలిగి ఉండడం వల్ల మీ చుట్టుపక్కల వారికి, బంధువులకి అర్థమయ్యే విధంగా తెలుపుతారని ఈ అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. యువత ఎక్కువగా రోడ్డు ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోతున్నారు అని తెలిపారు. రోడ్డు ప్రమాదాల్లో ప్రముఖులు కూడా బిడ్డలను కోల్పోయి పూట్టేడు దుఃఖంలో మునిగిపోతున్నారు అని అన్నారు.ఈ కార్యక్రమంలో బానోత్ రవి,సులానగర్ ఉప సర్పంచ్, సులానగర్ మాజీ సర్పంచ్ వార్డు మెంబర్ లు పోలీసు స్టేషన్ సిబంది తదితరులు పాల్గొన్నారు.

# అన్నపురెడ్డిపల్లి మండలంలో ప్రజాజ్యోతి క్యాలెండర్ ఆవిష్కరణ

– ప్రజల సమస్యలకు స్వస్తి పలికే దిశగా ప్రజా జ్యోతి పాత్ర ప్రశంసనీయం – ఎస్సై విజయసింహారెడ్డి

– ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా ప్రజా జ్యోతి పత్రిక – ప్రజాప్రతినిధులు, అధికారులు







**అన్నపురెడ్డిపల్లి, జనవరి 13 (ప్రజా జ్యోతి):** అన్నపురెడ్డిపల్లి మండలంలో ప్రజా జ్యోతి పత్రిక క్యాలెండర్‌ను స్థానిక పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ విజయసింహారెడ్డి సమక్షంలో మండలంలోని పాత్రికేయుల ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్సై విజయసింహారెడ్డి మాట్లాడుతూ, మండలంలోని ప్రజా సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లడంలో ప్రజా జ్యోతి పత్రిక కీలక పాత్ర పోషిస్తోందని తెలిపారు. సమాజంలో నాలుగో స్తంభంగా పాత్రికేయ రంగం ప్రజల నమ్మకాన్ని మరింత బలపర్చాలని, సమస్యల పరిష్కారంలో బాధ్యతాయుత పాత్ర వహించాలని సూచించారు. అన్నపురెడ్డిపల్లి సర్పంచ్ లకావత్ లక్ష్మి మాట్లాడుతూ, ప్రజల తరపున నిలబడి నిరంతరం సమస్యలను వెలుగులోకి తీసుకువస్తున్న ప్రజా జ్యోతి పత్రిక సేవలు అభినందనీయమన్నారు. పత్రిక మరింత ముందుకు సాగాలని ఆకాంక్షించారు. హరహర ఫౌండేషన్ వ్యవస్థాపకులు మారగాని శ్రీనివాసరావు మాట్లాడుతూ, ప్రజా జ్యోతి ప్రతినిధి బుజ్జి కృష్ణకు అన్నివేళలా సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా అంకమ్మ తల్లి ఆలయం సమీపంలో నిర్వహించిన కార్యక్రమంలో అతిథులను సాలువతో సత్కరించి, స్వీట్లు పంచుకుని శుభారంభానికి నాంది పలికారు. క్యాలెండర్ ఆవిష్కరణ సందర్భంగా తాసిల్దార్ గంట ప్రతాప్ మాట్లాడుతూ, రెవెన్యూ సమస్యలపై ప్రత్యేకంగా వ్యవహరించి వాటిని బహిర్గతం చేస్తే తక్షణ పరిష్కార దిశగా చర్యలు తీసుకుంటామని అన్నారు. ప్రజా జ్యోతి పత్రిక ప్రజలకు ఉపయోగపడే విధంగా వార్తలు ప్రచురిస్తోందని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో జనం సాక్షి పత్రిక ప్రతినిధి వీర రాఘవ, నవభూమి పత్రిక వీరబోయిన సీతారాములు, ఎన్--3 టీవీ, 95 న్యూస్ ప్రతినిధి నాగేంద్రబాబు, కోమరంభీం పత్రిక కుంజ వెంకట్, దిశ పత్రిక చిట్టిబొమ్మల కోటేశ్వరరావు, ఫాస్ట్ న్యూస్ పత్రిక రాకేష్, పోలీస్ అధికారులు, గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు. ప్రభుత్వానికి--ప్రజలకు మధ్య వారధిగా నిలుస్తూ ప్రజల సమస్యలపై నిరంతరం పోరాడుతామని అన్నపురెడ్డిపల్లి మండల ప్రజా జ్యోతి రిపోర్టర్ బుజ్జి కృష్ణ ఈ సందర్భంగా తెలిపారు.

# సులానగర్‌లో ఘనంగా ముగ్గుల పోటీలు





**టేకులపల్లి,జనవరి13,ప్రజాజ్యోతి:** టేకులపల్లి మండలం సులానగర్ గ్రామ పంచాయతీ లో సర్పంచ్ లక్ష్మనాయక్ ఆధ్వర్యంలో మకర సంక్రాంతి ముగ్గుల పోటీలు నిర్వహించా రు.సర్పంచ్ బజార్లో నిర్వహించిన పోటీల్లో గ్రామం మహిళలు యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. రంగు రంగుల ముగ్గులు గొబ్బెమ్మల తో సంక్రాంతి పండుగకు ఒక రోజు ముందే సులానగర్లో పండుగ వాతావరణం లో కోలాహలంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా టేకులపల్లి సర్పంచ్ దంపతులు బోడ బాలు నాయక్,జ్యోతి ఉపసర్పంచ్ అనంతుల వసంత,బిఆర్ఎస్ మండల మహిళా అధ్యక్షురాలు రేణుక, న్యాయ నిర్ణయితలుగా వ్యవసాయ శాఖ మండల అధికారి ఎన్. అన్నపూర్ణ,గ్రామపంచాయతీ కార్యదర్శి పవిత్ర,అంగన్వాడి టీచర్ పద్మ న్యాయ నిర్ణయితలుగా వాళ్ల బాధ్యత నిర్వహించి సంక్రాంతి పండగ సంబంధించిన ముగ్గులకు బహుమతి స్థానాలను నిర్ణయించారు. మొదటి బహుమతిగా 1000/ రూపాయలు రెండో బహుమతి 500/ మూడో బహుమతి 250/ రూపాయలుగా నిర్ణయించి విజేతలకు ముఖ్య అతిథుల చేతుల మీదుగా నగదు అందజేశారు. సులానగర్ కార్పెంటర్ దాసోజు భాస్కరాచారి ముగ్గుల పోటీలో పాల్గొన్న అందరికీ గిఫ్ట్ ప్రధానం చేశారు.ఈ సందర్భంగా సులనగర్ సర్పంచ్ లక్ష్మనాయక్ మాట్లాడుతూ ముగ్గుల పోటీలతో సులానగర్ కూ సంక్రాంతి పండగా ముందుగానే వచ్చింది గ్రామంలో అన్ని వర్గాల ప్రజలను మమేకం చేస్తూ పండుగ సంబరాన్ని ఉత్సాహంగా జరుపుకుం టామని గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని గ్రామ ప్రజలందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సులనగర్ సర్పంచ్ లక్ష్మనాయక్ ,ఉప సర్పంచ్ ఉండేటి చెన్నయ్య, టేకులపల్లి సర్పంచ్ బోడా బాలు నాయక్,ఉపసర్పంచ్ అనంతుల వసంత ,ఏ ఓ ఎన్.అన్నపూర్ణ, బిఆర్ఎస్ మండల అధ్యక్షురాలు ఆమెడ రేణుక,వార్డు మెంబర్ సరిలాల్,అంగన్వాడి టీచర్ పద్మ ,గుండా రవీందర్ రెడ్డి , అరవ అప్పయ్య ,అరవ గోపాల్ రావు, లక్పతి,వీర స్వామి గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## బీపీ (రక్తపోటు), షుగర్ (మధుమేహం) వ్యాధులతో బాధపడుతున్న రోగులు తీసుకోవలసిన జాగ్రత్తలు

– బిపి, షుగర్ ఎలా నియంత్రించుకోవచ్చు – డాక్టర్ నారగాని రాంప్రసాద్(ఎండి) జనరల్ మెడిసిన్



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** నేటి ఉరుకుల పరుగుల జీవితంలో బిపి, షుగర్ సర్వసాధారణ వ్యాధులుగా మారాయి.ఈ రెండింటినీ నియంత్రించకపోతే గుండె, కిడ్నీలు, కళ్లు దెబ్బతినే ప్రమాదం ఉంది.సరైన ఆహార నియమాలు పాటిస్తే వీటిని అదుపులో ఉంచుకోవచ్చు. షుగర్ వ్యాధిగ్రస్తులు తక్కువ గ్లైసెమిక్ ఇండెక్స్ ఉన్న ఆహారాన్ని తీసుకోవాలి.పాలిష్ చేయని బియ్యం, జొన్నలు,రాగులు వంటి చిరుధాన్యాలకు ప్రాధాన్యత ఇవ్వాలి.తీపి పదార్థాలు, కూల్ డ్రింక్స్, ప్రాసెస్ చేసిన ఆహారానికి దూరంగా ఉండాలి.రక్తపోటు (బీపీ) ఉంటే ఉప్పు వాడకాన్ని బాగా తగ్గించాలి.రోజుకు 5 గ్రాముల కంటే తక్కువ ఉప్పు తీసుకోవడం శ్రేయస్కరం.ఊరగాయలు,అప్పడాలు, నిల్వ పచ్చళ్లను పూర్తిగా మానేయాలి.ప్రతిరోజూ కనీసం 30 నుండి 45 నిమిషాల పాటు నడక తప్పనిసరి.యోగా, ధ్యానం చేయడం వల్ల ఒత్తిడి తగ్గి బిపి అదుపులో ఉంటుంది. పీచు పదార్థం ఎక్కువగా ఉండే ఆకుకూరలు, కూరగాయలు భోజనంలో ఉండాలి.పండ్లలో జామ, ఆపిల్ వంటివి తీసుకోవచ్చు, కానీ మామిడి,సపోటా తగ్గించాలి.నూనె వస్తువులు, వేపుళ్లు (ఫ్రైస్) గుండె ఆరోగ్యానికి చేటు చేస్తాయి.శరీర బరువును ఎప్పటికప్పుడు నియంత్రించుకోవడం చాలా ముఖ్యం. ధూమపానం, మద్యపానం వంటి అలవాట్లు ప్రాణాంతకంగా మారుతాయి.సరిపడా నిద్ర (7-8 గంటలు) మానసిక ప్రశాంతతకు అవసరం.డాక్టర్ సూచించిన మందులను సమయానికి వాడాలి, సొంత నిర్ణయాలు వద్దు.షుగర్ రీడింగ్స్,బిపి లెవల్స్‌ను క్రమం తప్పకుండా చెక్ చేసుకోవాలి.సంవత్సరానికి ఒకసారి పూర్తి స్థాయి ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలి.నీరు ఎక్కువగా తాగడం వల్ల శరీరంలోని మలినాలు బయటకు పోతాయి.బేకరీ ఫుడ్స్, మైదా పిండితో చేసిన పదార్థాలు రక్తంలో చక్కెరను పెంచుతాయి.గింజధాన్యాలు, మొలకెత్తిన విత్తనాలు ప్రోటీన్ అందించడానికి ఉత్తమం.బయటి ఫాస్ట్ ఫుడ్ కంటే ఇంట్లో వండిన తాజా ఆహారమే మిన్న.ఒత్తిడిని తగ్గించుకోవడానికి ఇష్టమైన వ్యాపకాలు లేదా సంగీతం వినాలి.రక్తపోటును అదుపులో ఉంచడానికి పొటాషియం ఉన్న అరటిపండ్లు (పరిమితంగా) మేలు చేస్తాయి.మధుమేహులు రాత్రిపూట తేలికపాటి ఆహారం తీసుకోవడం మంచిది.భోజనానికి,భోజనానికి మధ్య ఎక్కువ గ్యాప్ ఉండకూడదు.డ్రై ఫ్రూట్స్ (బాదం, వాల్‌నట్స్) గుండెకు మంచి చేస్తాయి.టీ,కాఫీల్లో చక్కెరను పూర్తిగా నియంత్రించాలి.కుటుంబ సభ్యులు రోగులకు మానసిక ధైర్యాన్ని అందించాలి.చిన్నపాటి జాగ్రత్తలతోనే పెద్ద అనారోగ్య సమస్యలను అడ్డుకోవచ్చు.వ్యాధి గురించి ఆందోళన చెందకుండా అవగాహన పెంచుకోవాలి.క్రమశిక్షణ కలిగిన జీవనశైలే అసలైన మందు అని గుర్తుంచుకోవాలి.ఆరోగ్యమే మహాభాగ్యం, దానిని కాపాడుకోవడం మన చేతుల్లోనే ఉందని అన్నారు.

## సీఎం ఫొటోల మార్ఫింగ్ వ్యవహారం

మొదటిపేజీ తరువాయి..

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫొటోలను అసభ్యకరంగా పోస్ట్ చేసిన వ్యవహారంలో తెలంగాణా పబ్లిక్ టీవీ వాట్సాప్ గ్రూప్‌నకు చెందిన కావలి వెంకటేశ్‌పై కేసు నమోదైంది. కాంగ్రెస్ నేత గూళ్ల నరసింహ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఈ నెల 11న మద్దూర్ పోలీసులు కేసు నమోదు చేశారు. తాజాగా ఓ మహిళా ఐఏఎస్ అధికారిని కించపరిచే విధంగా వార్తలు టెలికాస్ట్ చేసిన వ్యవహారంలో హైదరాబాద్ సీసీఎస్‌లో మరో కేసు నమోదైంది. ఈ కేసులో రెండు తెలుగు న్యూస్ ఛానల్స్, ఏడు యూట్యూబ్ ఛానళ్లపై కేసులు నమోదు చేశారు. ఈ వ్యవహారంపై ఐఏఎస్ అధికారుల సంఘం కార్యదర్శి జయేశ్ రంజన్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు చర్యలు చేపట్టారు. ఈ రెండు కీలక కేసుల్లో దర్యాప్తు బాధ్యతను సిట్‌కు అప్పగించారు. నారాయణపేట జిల్లా మద్దూర్, హైదరాబాద్ సీసీఎస్‌లో నమోదైన కేసులపై విచారణకు తెలంగాణ ప్రభుత్వం సిట్ ఏర్పాటుచేసింది. హైదరాబాద్ సీపీ సజ్జనార్ నేతృత్వంలో 8 మందితో సిట్ ఏర్పాటు చేస్తూ డీజీపీ శివధర్‌రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. కావలి వెంకటేశ్ అనే వ్యక్తి సీఎం ఫొటోలను అసభ్యకరంగా రూపొందించి వాట్సప్ గ్రూపులో పోస్ట్ చేశాడు. మహిళా ఐఏఎస్‌ను కించపరుస్తూ వార్తలను ప్రచారం చేయడంపై సీసీఎస్‌లో కేసు నమోదు చేశారు. ఐఏఎస్ అధికారుల సంఘం ఫిర్యాదు మేరకు రెండు తెలుగు న్యూస్ ఛానళ్లతో పాటు ఏడు యూట్యూబ్ ఛానళ్లపై కేసులు పెట్టారు. ఈ రెండు కేసుల వ్యవహారంపై సిట్ దర్యాప్తు చేయనుంది. సిట్‌లో సభ్యులుగా నార్త్ రేంజ్ జాయింట్ సీపీ శ్వేత, చేవెళ్ల డీసీపీ యోగేశ్ గౌతమ్, హైదరాబాద్ అడ్మిన్ డీసీపీ వెంకటలక్ష్మి, సైబర్ క్రైమ్ డీసీపీ అరవింద్ బాబు, విజిలెన్స్ అదనపు ఎస్పీ ప్రతాప్, సీసీఎస్ ఏసీపీ గురు రాఘవేంద్ర, సైబర్‌సెల్ ఇన్‌స్పెక్టర్ శంకర్‌రెడ్డి, సైబర్‌సెల్ ఎస్సై హరీశ్ ఉన్నారు.

## ఉగ్రవాదానికి తెగిస్తే గట్టిగా బుద్ధిచెబుతాం

మొదటిపేజీ తరువాయి..

మన సైనిక దళాలు అత్యంత సమర్థంగా పనిచేశాయి. ఉగ్ర శిబిరాలను నేలమట్టం చేయగలిగాం. దాదాపు 100 మంది ఉగ్రవాదులను హతమార్చాం. ఆ సమయంలో పెద్దఎత్తున బలగాలను సరిహద్దులకు తరలించాం. పాకిస్థాన్ చిన్న తప్పు చేసినా.. భూతల దాడులను ప్రారంభించేందుకు కూడా నాడు మేం పూర్తి సన్నద్ధంగా ఉన్నాం అని ఆర్మీ చీఫ్ నాటి పరిస్థితులను వివరించారు. అలాగే ఈశాన్య సరిహద్దులో పరిస్థితులు స్థిరంగానే ఉన్నాయని, అయితే అప్రమత్తంగా ఉండటం కీలకమని వెల్లడించారు. చైనా సరిహద్దులోని భద్రత గురించి మాట్లాడుతూ.. భారత మోహరింపులు బలంగా ఉన్నాయని చెప్పారు. భవిష్యత్‌లో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు ఎదురైనా వాటిని సమర్థవంతంగా ఎదుర్కొంటామని పాకిస్థాన్‌కు పరోక్షంగా గట్టి హెచ్చరికలు చేశారు. జమ్మూకశ్మీర్‌లో పరిస్థితులు సున్నితంగానే ఉన్నా.. ప్రస్తుతం అవి నియంత్రణలోనే ఉన్నాయన్నారు. ఇక వివాదాస్పద షక్సాగామ్ వ్యాలీలోని ప్రాంతం తమ దేశంలో భాగమేనని చైనా చేసిన వాదనను భారత్ మరోసారి తిప్పికొట్టింది. ఆ వ్యాలీ అప్పగింతకు సంబంధించి 1963లో పాకిస్థాన్, చైనా మధ్య జరిగిన ఒప్పందం చట్టవిరుద్ధమని జనరల్ ఉపేంద్ర ద్వివేది వెల్లడించారు. ఈ వివాదం పై స్పందించారు. 'షక్సాగామ్ వ్యాలీని చైనాకు అప్పగిస్తూ బీజింగ్‌తో పాకిస్థాన్ చేసుకున్న ఒప్పందం చెల్లదు. ఆ ప్రాంతంలో జరిగే ఏ కార్యకలాపాలను మేం గుర్తించబోం. చైనా–పాక్ ఆర్థిక కారిడార్ విషయానికొస్తే.. అది ఆ రెండు దేశాలు సంయుక్తంగా చేస్తోన్న చట్టవిరుద్ధమైన చర్యగానే మేం పరిగణిస్తాం' అని జనరల్ ఉపేంద్ర ద్వివేది స్పష్టం చేశారు. షక్సాగామ్ వ్యాలీ ప్రాంతంలో చైనా చేపట్టిన అభివృద్ధి పనులపై ఈ నెల 9న భారత్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే.

## వైద్యారోగ్య శాఖలో త్వరలో ఖాళీల భర్తీ

మొదటిపేజీ తరువాయి..

భర్తీ చేశామని.. ఇంకో 7 వేలకుపైగా ఉద్యోగాలు భర్తీ అవుతున్నాయని చెప్పారు. మంగళవారం సనత్‌నగర్ టిమ్స్ హాస్పిటల్ నిర్మాణ పనులను మంత్రి దామోదర్ రాజనర్సింహ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉగాది నాటికి సనత్‌నగర్ టిమ్స్‌ను ప్రారంభిస్తామని చెప్పారు. హాస్పిటల్ బిల్డింగ్ నిర్మాణ పనులు దాదాపు పూర్తయ్యాయని.. ఎలక్ట్రికల్ వర్క్స్ కొన్ని పూర్తి కావాల్సి ఉందని తెలిపారు. ఆపరేషన్ థియేటర్లు, డయాగ్నస్టిక్స్, ఇతర ఎక్విప్‌మెంట్ ఏర్పాటు కూడా చివరి దశలో ఉందన్నారు. ఇప్పటికే అత్యాధునిక టెక్నాలజీతో కూడిన ఎంఆర్ఐ వంటి భారీ యంత్రాల ఫిట్టింగ్ పూర్తయిందని తెలిపారు.

# నిజామాబాద్‌లో 'అరైవ్ అలైవ్' అవగాహన కార్యక్రమం ప్రారంభం

## నిబంధనలు పాటిద్దాం.. ప్రాణాలను కాపాడుకుందాం
## జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో పోలీస్ కమిషనర్ పిలుపు

నిజామాబాద్ రూరల్: జనవరి, 13 (ప్రజా జ్యోతి)
నిజామాబాద్ జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణ లక్ష్యంగా రాష్ట్ర పోలీస్ శాఖ ప్రారంభించిన 'అరైవ్ అలైవ్' ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య, ఐపీఎస్ ప్రారంభించారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని రాజీవ్ గాంధీ ఆడిటోరియంలో నిర్వహించిన జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. రోడ్డు నిబంధనలు పాటించి ప్రాణాలను కాపాడుకుందామని ప్రజలకు పిలుపునిచ్చారు. 2020--21 సంవత్సరాల్లో కోవిడ్ వల్ల మరణించిన వారి కంటే ఎక్కువ మంది రోడ్డు ప్రమాదాల్లో మృత్యువాత పడటం ఆందోళనకరమని పేర్కొన్నారు. కోవిడ్ సమయంలో మాస్కులు ధరించి జాగ్రత్తలు పాటించిన ప్రజలు, వాహనాలు నడిపే సమయంలో మాత్రం సీటు బెల్టు, హెల్మెట్ వంటి ప్రాథమిక భద్రతా నిబంధనలను విస్మరించి ప్రాణాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రెండేళ్ల కరోనా కాలంలో సుమారు 200 మంది మృతి చెందితే, 2025 సంవత్సరంలోనే 250 మంది రోడ్డు



ప్రమాదాల్లో మరణించారని తెలిపారు. కుటుంబ భద్రతను దృష్టిలో ఉంచుకుని ప్రతి ఒక్కరూ సురక్షిత డ్రైవింగ్ అలవాట్లు అలవరచుకోవాలని సూచించారు. గత సంవత్సరం ఫిన్లాండ్ దేశంలో ఒక్క రోడ్డు ప్రమాదం కూడా జరగలేదని గుర్తు చేస్తూ, ప్రమాదాల నివారణ సాధ్యమేనని అన్నారు. రోడ్డు ప్రమాదాల నియంత్రణకు డీజీపీ ప్రారంభించిన 'అరైవ్ అలైవ్' కార్యక్రమాన్ని ఒక తపస్సులా ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. డ్రైవింగ్‌లో మూడు సూత్రాలు తప్పనిసరిగా పాటించాలని, ముఖ్యంగా యువత అతివేగానికి దూరంగా ఉండాలని, మొబైల్ ఫోన్ మాట్లాడుతూ వాహనం నడపరాదని, హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా అంతర్జాతీయ బాక్సింగ్ క్రీడాకారుడు, అర్జున అవార్డు గ్రహీత హుసాముద్దీన్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదంలో తమ కుటుంబ సభ్యుడిని కోల్పోయిన అనుభవాన్ని పంచుకున్నారు. అలాగే విష్ణు సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి న్యూరో సర్జన్ డాక్టర్ రమనేశ్వర్ మాట్లాడుతూ హెల్మెట్ ధరించడం,




సెల్‌ఫోన్ వినియోగం మానేయడం ద్వారా ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని వివరించారు. తదుపరి రోడ్డు భద్రత ప్రతిజ్ఞ చేయించి, ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కలిగించే టీషర్టులు, స్లోగన్లతో కూడిన ప్లే కార్డులను ప్రారంభించారు. విష్ణు సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్స్ సౌజన్యంతో వాహనదారులకు 100 హెల్మెట్లను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ అదనపు డీసీపీ (అడ్మిన్) బి. బస్వారెడ్డి, జిల్లా రవాణా అధికారి ఉమామహేశ్వర్, ఆర్టీసీ డిపో మేనేజర్ బి.ఎస్. ఆనంద్, ఐఎంఏ అధ్యక్షుడు డాక్టర్ ఏ. విశాల్, నిజామాబాద్ ఏసీపీ రాజా వెంకటరెడ్డి, ట్రాఫిక్ ఏసీపీ మస్తాన్ అలీ, డిగ్గీ వర్కర్లు, అంబులెన్స్, ఆటో, క్యాబ్ డ్రైవర్ల సంఘాలు, వ్యాపార సముదాయాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి, సంక్షేమాన్ని రెండు కళ్లలా అమలు చేస్తున్నాం

- **మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**
- **ప్రజా సంక్షేమమే ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యం**
- **మేడారంలో మరో 200 సంవత్సరాలు నిలిచేలా రాతి నిర్మాణాలతో అభివృద్ధి పనులు**
- **అశ్వారావుపేటలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**

పాల్వంచ, జనవరి 13, ప్రజా జ్యోతి: ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడమే లక్ష్యంగా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను రెండు కళ్లలా భావిస్తూ ప్రజా ప్రభుత్వం సమన్వయంతో అమలు చేస్తోందని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార--పౌర సంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ప్రజా సంక్షేమమే ప్రజా ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని ఆయన అన్నారు, మంగళవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండలంలో మంత్రి పొంగులేటి , ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురామిరెడ్డి, అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారే ఆదినారాయణ,



జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్‌లతో కలిసి పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా అశ్వారావుపేట మున్సిపాలిటీ పరిధిలో నగరాభివృద్ధి నిధుల ద్వారా రూ.1 కోటి 50 లక్షల వ్యయంతో నిర్మించనున్న మున్సిపల్ మార్కెట్ భవనం, పబ్లిక్ టాయిలెట్ల నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. అదేవిధంగా నగరాభివృద్ధి నిధుల ద్వారా రూ.7 కోట్ల వ్యయంతో మంజూరైన అశ్వారావుపేట



మున్సిపాలిటీ కార్యాలయ భవన నిర్మాణానికి ఆయన శంకుస్థాపన చేశారు.
అనంతరం దమ్మపేట గ్రామంలో సెంట్రల్ లైటింగ్ వ్యవస్థను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ, ప్రజా ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తయిన సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం ప్రతి పేదవాడికి అండగా నిలుస్తూ, ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని నిబద్ధతతో అమలు చేస్తోందన్నారు. అభివృద్ధి, సంక్షేమ పథకాలను సమాన ప్రాధాన్యతతో అమలు చేస్తూ ప్రజలకు ప్రత్యక్ష లబ్ధి చేకూరుస్తున్నట్లు తెలిపారు. సమ్మక్క--సారలమ్మ మహాజాతర ఈ నెల 28, 29, 30, 31 తేదీలలో నాలుగు రోజుల పాటు నిర్వహించనున్నట్లు మంత్రి తెలిపారు. ఇది ఆదివాసీల అతిపెద్ద ఆధ్యాత్మిక జాతరగా మాత్రమే కాకుండా, దేశవ్యాప్తంగా కోట్లాది మంది భక్తులు అమ్మవార్లను దర్శించుకునేందుకు మేడారానికి తరలివచ్చే మహోత్సవమని అన్నారు, ముఖ్యమంత్రి ఆలోచనలకు అనుగుణంగా, కాకతీయుల కాలం నాటి నిర్మాణ శైలిని తలపించేలా రాతి నిర్మాణ పద్ధతిలో మరో 200 సంవత్సరాలు నిలిచే విధంగా మేడారం సమ్మక్క--సారలమ్మ ఆలయ అభివృద్ధి పనులు చేపట్టినట్లు వివరించారు. ఈ నెల 18న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మేడారం పర్యటనకు రానున్నారని, 19న మేడారం పునరుద్ధరణ, అభివృద్ధి పనులను అధికారికంగా ప్రారంభించనున్నట్లు మంత్రి వెల్లడించారు. గత రెండు సంవత్సరాల కాలంలో ప్రజా ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ప్రతి మాటను నెరవేర్చుతూ ప్రజల విశ్వాసాన్ని సంపాదించుకుందని మంత్రి తెలిపారు. దాని ఫలితంగానే ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికలలో రాష్ట్రవ్యాప్తంగా సుమారు 70 శాతం స్థానాల్లో ప్రజలు ప్రజా ప్రభుత్వానికి మద్దతుగా నిలిచారని పేర్కొన్నారు. ఇదే విశ్వాసంతో రానున్న ఎన్నికలలో కూడా ప్రజలు ప్రజా ప్రభుత్వానికే మద్దతు ఇస్తారని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మార్కెట్ కమిటీ చైర్మన్ మువ్వ విజయ్ బాబు, జిల్లా గ్రంథలయ సంస్థ చైర్మన్ పసుపులేటి వీరబాబు, ఇతర ప్రజాప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఓటర్ల తుదిజాబితా ప్రకటన

మొదటిపేజీ తరువాయి..

తుది ఓటర్ల జాబితాను ప్రకటించింది. ఎన్నికలు జరగనున్న మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో 52,43,023 మంది ఓటర్లు ఉన్నట్లు వెల్లడించింది. వీరిలో 25,62,369 మంది పురుష ఓటర్లు కాగా.. 26,80,014 మంది మహిళా ఓటర్లు, 640 మంది ట్రాన్స్‌జెండర్ ఓటర్లు ఉన్నారు. పట్టణ స్థానిక సంస్థల్లో పురుషుల కంటే మహిళా ఓటర్లే అధికంగా ఉండటం గమనార్హం. నిజామాబాద్ కార్పొరేషన్‌లో అత్యధికంగా 3,48,051 మంది ఓటర్లు ఉండగా.. కొత్తగూడెం కార్పొరేషన్‌లో అత్యల్పంగా 1,34,775 మంది ఓటర్లు ఉన్నారు.

## వీధి కుక్కల బాధ్యత రాష్ట్రాలదే

మొదటిపేజీ తరువాయి..

భారీ జరిమానాలు వేస్తామని హెచ్చరించింది. ప్రతి కుక్క కాటు కు పరిహారం చెల్లించాల్సిందేనని స్పష్టంచేసింది. వీధి కుక్కల బెడదను నివారించేందుకు రాష్ట్రాలు తగిన చర్యలు చేపట్టాలి. లేదంటే ప్రతి కుక్క కాటుకు, కుక్కల దాడిలో జరిగిన ప్రతి మరణానికి గానూ ఆయా రాష్ట్రాలపై మేం నిర్దేశించిన భారీ పరిహారాలను చెల్లించాలని న్యాయస్థానం స్పష్టం చేసింది.కుక్క కరిచిన ప్రభావం బాధిత వ్యక్తిపై జీవితకాలం ఉంటుందని న్యాయస్థానం పేర్కొంది. ఈ సందర్భంగా వీధి కుక్కలకు ఆహారం పెడుతున్న వారిపైనా కోర్టు అసహనం వ్యక్తం చేసింది. ఏదైనా సంస్థ ఆహారం పెడుతున్న కుక్కల దాడిలో ఓ చిన్నారి మరణిస్తే.. అప్పుడు ఎవరిని బాధ్యుల్ని చేయాలి? ఆ ప్రాణనష్టానికి సదరు సంస్థ బాధ్యత వహించదా అని ప్రశ్నించింది.




## గాదె ఇన్నయ్య ఆశ్రమం, ఇంట్లో సోదాలు

మొదటిపేజీ తరువాయి..

నిర్వహించారు. ఎన్ఐఏ సిబ్బందితో క్షుణ్ణంగా తనిఖీలు చేపట్టారు. అనాథాశ్రమంలో మంగళవారం ఉదయం నుంచే ఎన్ఐఏ అధికారులు బృందాలుగా విడిపోయి.. ఆశ్రమంలోని రికార్డులు, కంప్యూటర్లు, ఇతర పత్రాలను నిశితంగా పరిశీలించారు. ఎన్ఐఏ సోదాలు చేస్తుండటంతో మీడియా ఆ ప్రాంతానికి చేరుకుంది




Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967